24-10Pg1exHMNWJQET.qxd:24-10Pg1exHMNWJQET.qxd 1/1/02 7:44 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 266 పేజీలు: 14 వెల: 6.50


అసలు చట్టాలు అమలవుతున్నాయా? సుప్రీం 5లో

ఛోటా రాజన్‌కు బెయిలు మంజూరు

# దీపావళి నుంచి ఉచిత గ్యాస్



బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

## 3 సిలిండర్లు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం

## ఇక ఇసుక పూర్తిగా ఉచితం

## శారదా పీఠం భూకేటాయింపులు రద్దు

## ఆలయ కమీటీల సభ్యుల సంఖ్య పెంపు

## రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఎపి మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్ వాగ్దానాలన్నింటిని అమలు చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. అందులో భాగంగానే దీపం పథకం కింద ఈ నెల 31 నుంచి మూడు వంట గ్యాస్ సిలెండర్లును ఇస్తున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న దీపావళి కానుకని స్పష్టం చేసారు.

రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికి ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించడం జరుగుతుందన్నారు. ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ కలిగి, అర్హతలు ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. ఏడాదికి నాలుగు నెలల వ్యవధి ఒక్కో ఉచిత గ్యాస్ సిలెండరు ఇస్తామన్నారు. గ్యాస్ సిలెండరు కోసం ఈ నెల 24 నుండి బుకింగ్ ఏర్పాట్లు చేసామన్నారు. ఈ నెల 31న సిలెండరు ఇస్తామన్నారు. గ్యాస్ సిలెండరు తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో సబ్సీడీ మొత్తం వేస్తామన్నారు, ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఇబ్బందన్నారు. అయినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత సిలెండరు ఇస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనావేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సిఎం చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సిఎం ఆదేశాలు జారీ చేశారు.

ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఉచిత ఇసుక విధానాన్ని పక్కగా అమలు చేయాలన్నారు. ఇసుక లభ్యతను పెంచేందుకు సీనరేజీని రద్దు చేసినట్లు వివరించారు. చెన్నయి, హైదారాబాద్, బెంగుళూరు మార్గాలో తరలింపు అధికంగా జరుగుతోందని నివేదికలు ఉన్నాయన్నారు. ఆయా మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి పటిష్ట పర్యవేక్షణ ఉండాలని చంద్రబాబు స్పష్టం చేసారు. ఉచిత ఇసుక విధానం నిబంధన >>2

## మంత్రులకు సిఎం 'క్లాస్'

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమెదముద్ర పడింది. అయితే కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు సీఎం చంద్రబాబు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ సాగినట్టుగా తెలుస్తుండగా మంత్రులతో చంద్రబాబు సీరియస్ కామెంట్స్ చేశారు. మంత్రులు ప్రోయాక్టివ్‌గా పని చేయాలని స్పష్టం చేశారు. మంత్రులు స్పీడ్ పెంచాలి, అదే సమయంలో సమర్ధంగా పని చేయాలంటూ మంత్రులకు క్లాస్ తీసుకున్నారు. ఇకనుంచి ప్రతిరోజు ముఖ్యమేనంటూ సిఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

## రైల్వే సిబ్బందికి 3శాతం డిఎ

### జులై 1 నుంచి వర్తింపు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 23,ప్రభాతవార్త:** రైల్వే మంత్రిత్వ శాఖతో పాటు,కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో పనిచేస్తున్న సిబ్బందికి, పెన్షనర్లకు అదనంగా మరో మూడు శాతం కరువుభత్యం/భృతిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడంతో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ మేరకు కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేసేందుకు ప్రక్రియలో భాగంగా రైల్వే బోర్డును మానవ వనరుల మేనేజ్‌మెంట్ సర్వీసుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 16న ప్రధాన మంత్రి >>2



బుధవారం రష్యాలోని కజన్‌లో బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భేటీ అయిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని మోడీ

## యుద్ధాల శకానికి తెర

## ఇక అంతా దౌత్య బంధమే

### సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

### విభజన సిద్ధాంతాలు లేని కూటమి

### బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ

**కజన్, అక్టోబరు 23:** యుద్ధానికి భారత్ వ్యతిరేకమని, చర్చలు, దౌత్యసంప్రదింపులద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని భారత్ విశ్వసిస్తున్నదని ప్రధానిమోడీ వెల్లడించారు. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు రష్యా చేరుకున్న మోడీ కజాన్‌నగరంలో జరుగుతున్న ఐదు దేశాల కూటమిదేశాలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో భేటీ తర్వాత బ్రిక్స్ సమావేశంలో పాల్గొన్న మోడీ కీలక ప్రసంగంచేసారు. ఇప్పటికే పుతిన్‌వద్ద కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. అన్ని వివాదాలను చర్చలద్వారానే పరిష్కరించుకోవచ్చుని, యుద్ధాలశకం ముగిసిందని ఆయనఅన్నారు. ప్రపంచం మొత్తం అనేక తీవ్రస్థాయి సవాళ్లను ఎదుర్కొంటున్న >>2

జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ భేటీ 4లో



## వైసిపికి గట్టిదెబ్బ

## వాసిరెడ్డి పద్మ రాజీనామా

**విజయవాడ,అక్టోబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపికి గట్టి దెబ్బ తగిలింది. ఆ పార్టీ మహిళా నేత, మహిళా కమీషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆ పార్టీకి రాజీనామా చేసారు. గత కొంత కాలం నుంచి ఆమె పార్టీ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఈ రోజు తాను పార్టీకి రాజీనామా చేసి, ఆ లేఖను పార్టీ కార్యాలయానికి పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు చేసారు. గత అయిదేళ్లలో జగన్ పేద ప్రజలను దోచుకున్నారు. అయిదేళ్లలో మహిళలకు ప్రాధాన్యతను ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో ఎన్నో అవమానాలు జరిగినా క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా భరించానన్నారు. గత ప్రభుత్వ హయంలోను అనేక దాడులు జరిగాయి. సిఎం హోదాలో జగన్ పరామర్శించలేదు. మహిళలపై జరుగుతున్న >>2



## అంకారాలో భారీ ఉగ్రదాడి

### ఇద్దరు టెర్రిస్టులు, ముగ్గురు పౌరులు మృతి

### మరో 14 మందికి తీవ్రగాయాలు

**అంకారా, అక్టోబరు 23:** తుర్కియే రాజధాని అంకారాలో భారీ ఉగ్రదాడి జరిగింది. ఈదాడిలో ఇద్దరు ఉగ్రవాదులతోపాటు ముగ్గురుపౌరులు చనిపోయారు. మరో 14 మందికి తీవ్ర గాయాలయినట్లు తుర్కియే అధికారులు తెలిపారు. టర్కీ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌ప్రధాన కార్యాలయంపై బుధవారం భయంకరమైన దాడిజరిగింది. తుపాకులు బాంబులతో దాడిచేసారు. అంకారాలోని కహ్రామాంకజాన్‌లోని టియుఎస్ఎఎస్ సౌకర్యాలపై తీవ్రవాదదాడిజరిగింది. పదిమందికంటే ఎక్కువ మంది ప్రజలు చనిపోయినట్లు తెలుస్తోందని అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయ సోషల్ మీడియాలో ట్వీట్‌చేసారు. ఈ దాడికి పాల్పడింది ఎవరన్నది స్పష్టత >>2

## వరి సేకరణ కోసం

# 1800 కోట్ల తాజా రుణం



బుధవారం మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల, కొలసు పార్థసారధి, అనిత.కొల్లు రవీంద్ర

### మొదటి 100 రోజుల్లోనే రూ. 1674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లింపు

### మీడియాకు వెల్లడించిన మంత్రులు కొలను, నాదెండ్ల, అనిత, కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు23, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వరి సేకరణకోసం ఎపిమార్క్‌పెడ్ ద్వారా రూ.1800ల కోట్లు మేర తాజా రుణం పొందేందుకై ప్రభుత్వ హామీని జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎపి పౌర సరఫరాల కార్పోరేషనన లిమిటెడ్ ఆధ్వర్యంలో 2924-25 ఈ కార్యక్రమం జరుగుతుంది, బుధవారం ఎపి సచివాలయంలో మంత్రులు కొలసు పార్థసారధి, నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత.కొల్లు రవీంద్ర సంయుక్తంగా నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రైతన్న సంక్షేమం లక్ష్యంగా వ్యవసాయానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. మన ప్రభుత్వం అధికారలోనికి వచ్చిన తరువాతగత ప్రభుత్వం రైతన్నలకు పెట్టిన ధాన్యం బకాయిలను 100 రోజులల్లో రూ.1674 కోట్లును చెల్లించింది. ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో వ్యవసాయరంగానికి రూ264కోట్లురుణాలు అందజేయాలన్నారు. ఎపి విత్తన సంస్థ ఇప్పటికే ఎపి సహకర బ్యాంకునుంచి రుణాలను తీసుకుందన్నారు.

రూ 80కోట్ల బ్యాంక్ రుణానికి ప్రభుత్వం గ్యారెంటీ కొనసాగించడానికి ప్రతినాదనను రాష్ట్ర మంత్రివర్గం అంగీకరించిందన్నారం. దీపావళిపండుగ వచ్చిందనే విధంగా ఉచిత గ్యాస్‌సిలెండర్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఈరోజు గ్యాస్‌సిలెండరు 894.92గా ఉందన్నారు. ఏడాదికి ఉచితంగా మూడు సిలెండర్లు అంటే రూ.2684 మేర లబ్ది లభిస్తోందన్నారు. జాతీయ మానవ హక్కుల కమీషన్ న్యూఢిల్లీ, భారత ప్రభుత్వ సామాజిక న్యాయమంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం కుష్టు. బదిర, మూగవారి పట్ల వివక్షతను నిర్మూలించేందుకు శాసనసభ ముందు ఉంచడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఇసుక రవాణా పూర్తి పారదర్శకంగా నిర్ణయిస్తామన్నారు. సూపర్ సిక్స్ సంబంధించిన ప్రతి హామీ అమలు లోకి వస్తోందన్నారు. దీపావళికి దీపం పథకం ప్రారంభవుతుందన్నారు. విద్యార్దులకు రూ. వందల కోట్లు రావాల్సిన రీఎయింబర్స్‌ను చెల్లించేందుకు మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుందన్నారు.

## ఉత్తరాంధ్రకు వర్ష సూచన

### రేపు తెల్లవారుజామున 'దానా' తుఫాన్ తీరందాటే అవకాశం

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** తూర్పు మధ్య బంగాళాఖాతంలో దానా తుఫాన్, రేపటికి వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 15 కిమీ వేగంతో కదులుతున్న తుపాన్, గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజామున లోపు తీరం దాటే అవకాశం ఉంది. పూరీ-సాగర్ ద్వీపం మధ్య భితార్కానికా మరియు ధమ్రా సమీపంలో తీరం దాటనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతానికి పారాదీప్ కి 520 కి.మీ సాగర్ ద్వీపానికి 600 కిమీ మరియు ఖేపుపరా కి 610 కిమీ దూరంలో దానా తుపాన్ కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని తీరప్రాతంవెంబడి ఈరోజు మధ్యాహ్నం నుంచి గంటకు 80-100 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది . రేపు రాత్రి నుంచి 100-110కిమీవేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. భారీ >>2

## ఈసారి నాకోసం.. ఓట్లడుగుతున్నా!



### నామినేషన్ అనంతరం వయనాడ్‌లో ప్రియాంక

### మీ అనుబంధాన్ని ఎన్నిటికీ మరువలేను..

### 35 యేళ్లలో మొదటి సారి తనకోసం ప్రచారం చేసుకొంటున్నానన్న యువనేత

**కాల్పెట్టా, అక్టోబరు 23:** కాంగ్రెస్ పార్టీకోసం 35 ఏళ్లుగా ప్రచారంచేస్తూ మీ ఓట్లను అభ్యర్థిస్తూ వస్తున్నా. మొదటి సారి నాకోసం మిమ్మల్ని ఓట్లకోసం అభ్యర్థిస్తున్నా, వాయనాడు నియోజకవర్గంనుంచి తనను దీవించాలంటూ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వాయనాడు కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా విజ్ఞప్తిచేసారు. వయనాడు రిటర్నింగ్ అధికారికి నామినేషన్‌పత్రాలను దాఖలుచేసిన తర్వాత జరిగిన భారీ ర్యాలీలో ఆమె ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 1989 సంవత్సరం నుంచి తాను 17 ఏళ్ల వయసునుంచి కూడా తన తండ్రి దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీకోసం ప్రచారంచేసానని, అంతేకాకుండా తనతల్లి, సోదరుడుఎంతోమంది కాంగ్రెస్ నేతల విజయం కోసం ప్రచారంచేసానని తనకోసం ఓట్లు వేయమని ప్రచారం చేసుకోవడం తనకు ఇదే మొదటి సారి అని ప్రియాంక స్పష్టంచేసారు. అధికారంలో ఉన్న నేతలు ప్రజాప్రతినిధులు మతం ఆధారంగా విభజన సిద్ధాంతాలు అమలుచేస్తున్నారని, విద్వేషాలను పెంచిపోషిస్తున్నారని, స్వాతంత్ర్యం తర్వాత మన దేశంలో ఎన్నడూ ఇలాంటి ఆలోచనలు రాలేదని ఆమె గుర్తుచేసారు. బిజెపి వాయనాడు ఎంపి అభ్యర్థి నవ్యాహరిదాస్ తానే అన్నివిధాలా ప్రియాంకకంటే అనుభవశాలినని చేసిన వ్యాఖ్యలపై ఆమె పరోక్షంగా చురకలు వేసారు.

వాయనాడు యుడిఎఫ్ అభ్యర్థిగా తాను పోటీచేసేందుకు అవకాశం ఇచ్చిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. వాయనాడు ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని, తనకు అవకాశం ఇస్తే ఇతోధిక సేవలు అందిస్తానన్నారు. వాయనాడులో గతంలో కూడా తాను పర్యటించానని, భారీ ఎత్తున కొండచరియలు విరిగిపడి 200 మందిప్రాణాలు బలిగొన్న తరుణంలో తానుసైతం ఈప్రాంతంలో పర్యటించా >>2

## బాధితులకు అండగా ఉంటా

### బద్వేలు బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎం

### ఆమె కుటుంబానికి 10 లక్షల ఆర్థికసాయం ప్రకటించిన జగన్



బాధితురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న జగన్

**బద్వేలు, అక్టోబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు ప్రభుత్వం బాధ్యత వహించడంలో నిర్లక్ష్యం వహించడం వలన సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

బుధవారం బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించేందుకు బద్వేలుకు వచ్చిన అనంతరం విలేకర్లతో మాట్లా డుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలలోనే రాష్ట్రంలో మహిళలపై 77 సంఘటనలు చోటు చేసుకున్నాయని ఇంతటి అసమర్థత పాలన మరొకటి ఉండదని, ప్రజలకు బుద్ధిచెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. బద్వేలులో మైనర్ బాలికపై శనివారం విఘ్నేష్ అనే యువకుడు దారుణంగా పెట్రోలు పోసి హత్య నిప్పంటిస్తే చావుబ్రతుకులలో ఉన్నఆమెకు వైద్యం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. మెరుగైన వైద్యం అందకనే అనేకమంది మహిళలు సంఘటనజరిగిన వెంటనే చనిపోతున్నారని ప్రభుత్వంఇంత బాధ్యతా >>2

24-10pg2exHMNWJQET.qxd:24-10pg2exHMNWJQET.qxd 1/1/02 7:46 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో కిట్టూర్‌రాణి చెన్నమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న లోక్‌సభస్పీకర్ ఓంబిర్లా తదితరులు

# ఇక అంతా దౌత్య బంధమే

>> తరుణంలో బ్రిక్స్ సమావేశం జరుగుతున్నదని, ఉత్తరదక్షిణం, తూర్పుపడమరలను విభజిస్తూ ప్రస్తుతం ప్రపంచం అతలాకుతలం అవుతున్నదని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆహారం, విద్యుత్; ఆరోగ్యం, జలసంరక్షణ అంశాలనే ప్రధాన అంశాలుగా ప్రపంచానికి చేరువచేయాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీ వృద్ధిచెందుతున్న నేటి యుగంలో కొత్త సవాళ్లుకూడా ఎదురవుతున్నాయని, తప్పుడు సమాచారం ఆన్‌లైన్‌లో వ్యాప్తి చెందుతున్నదని, సైబర్ మోసాలు కూడా పెరిగాయని, డీప్‌ఫేక్ వార్తలు పెరిగిపోతున్నాయని మోడీ ఆందోళన వ్యక్తంచేసారు. ఇలాంటి విపత్కర సమయంలో బ్రిక్స్ గ్రూపింగ్‌పై భారీ అంచనాలున్నాయని, సమ్మిళిత వేదికగా బ్రిక్స్ ఈ రంగాల్లో సానుకూల పాత్ర పోషిస్తుందని ప్రధాని అన్నారు. ప్రజోపయోగ పనులకే మా ప్రాధాన్యం ఎక్కువ ఉంటుందని, బ్రిక్స్ విభజన సిద్ధాంతాలు లేనిదని, ఏకైక నిర్ణయంతో కొనసాగుతుందని మోడీ పేర్కొన్నారు. బ్రిక్స్ పరంగా మేం చర్చలు, దౌత్య పరమైన విధానాలకే మద్దతిస్తామని, యుద్ధాలకు కాదని మోడీఅన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా బ్రిక్స్ కూటమి సమిష్టిగాపనిచేసిందని, అందువల్లనే కొవిడ్ సవాళ్లను అధిగమించగలిగామని అన్నారు. సురక్షిత భవిష్యత్తును అందించగలమన్న నమ్మకం మా కూటమికి ఉందన్నారు. ఉగ్రవాదంపై ప్రపంచ యుద్ధం కొనసాగుతూనే ఉంటుందని, భారత్ వెనకడుగువేసే ప్రసక్తి లేదని మోడీ అన్నారు. ఉగ్రవాద నిర్మూలన, ఉగ్రసంస్థలకు ఆర్థికవనరులు సమీకరించడం వంటి వాటిని కూకటివేళ్లతో పెకలించివేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకే దృక్పథంతో ముందుకు పోవాలని, అన్ని దేశాలనుంచి సమిష్టి మద్దతుతోనే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరును కొనసాగించాలని అన్నారు. యువతను ఉగ్రవాదంవైపు మళ్లించే యోచనకు స్వస్తిచెప్పాలని ఆలాంటి చర్యలను కట్టడిచేయాలని ఆయన అన్నారు.

ఈజిప్టు, ఇరాన్, ఇథియోపియా, యునైటడ్ అరెబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు కొత్తగా బ్రిక్స్‌లో సభ్యత్వం పొందాయి. ఈదేశాలను సభ్యదేశాలుగా భారత్ స్వాగతిస్తోందని మోడీ అన్నారు. ఏకాభిప్రాయంతోనే అన్ని నిర్ణయాలు తీసుకోగలుగుతామని, బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యదేశాల అభిప్రాయాలను మాత్రం గౌరవిస్తామని మోడీ అన్నారు. ఈసారి బ్రిక్స్ సదస్సును కజన్‌నగరంలో నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే సిబ్బందికి 3శాతం డిఏ

>> నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏటా,రెండు దఫాలుగా(ప్రతి ఆరు నెలలకు ఒకసారి) దేశవ్యాప్తంగా ఉన్న నిత్యావసర ధరలను అఖిల భారత వినియోగదారుల ధరల సూచికను పరిగణనలోకి, సమీక్షించిన మేరకు కరువుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తోంది.

దీంతో ఈ ఏడాది తొలిదఫాలో మంజూరు చేసిన నాలుగు శాతం కరువు భత్యం/భృతితో 50శాతానికి చేరుకోగ ప్రస్తుతం జులై 1 నుంచి అమలులోకి వచ్చిన రెండు దఫాలో తాజాగా పెంచిన మూడు శాతం కరువు భత్యం/భృతితో మొత్తం 53శాతం శాతా నికి చేరుకుంది. దీంతో మొత్తం కేంద్రప్రభు త్వంలో పనిచేస్తున్న 49.18లక్షల మంది సిబ్బం దితోపాటు మరో 64.89 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు లబ్ది చేకూరనుంది. జూలై-సెప్టెంబరు మూడు మాసాల కరువు భత్యాన్ని అరియర్స్ చెల్లించనుండగా, అక్టోబరు డిఏను వేతనంలో విలీనం చేసి చెల్లించడం జరుగుతుందని రైల్వేఅధికార వర్గాలు తెలిపాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 040750
2nd Prize Rs.7000/- 49751
3rd Prize Rs.3500/-
18584 22197 41386 41426 45985
49703 60878 67822 69498 81762
4th Prize Rs.200/-
1389 1790 3607 4163 4525
5018 7372 7991 8971 9480
5th Prize Rs.100/-
0590 1597 1751 4313 4363
4497 6205 6592 7674 9183
6th Prize Rs.50/-
0197 2103 3455 4557 6120 8385
0204 2280 3461 4568 6136 8392
0402 2296 3565 4765 6438 8600
0434 2349 3755 4833 6651 8613
0491 2370 3829 4906 6986 8723
0726 2375 3934 4992 7124 8744
1020 2446 4011 5218 7155 8870
1059 2526 4082 5252 7385 9029
1060 2664 4088 5339 7420 9151
1114 2776 4142 5452 7596 9234
1149 2799 4214 5470 7772 9252
1221 2885 4326 5512 7781 9467
1342 2896 4350 5949 7788 9680
1528 2947 4368 5955 8023 9777
1668 3045 4448 5983 8088 9979
1904 3068 4540 6002 8121
2047 3341 4556 6036 8212

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 873412
2nd Prize Rs.7000/- 86953
3rd Prize Rs.3500/-
15948 17604 21290 21346 29124
45865 54351 82650 86510 96512
4th Prize Rs.200/-
0638 2701 3523 3843 3932
4267 4984 6921 7394 9659
5th Prize Rs.100/-
2459 2617 3280 6489 6525
6654 7938 8697 8765 9918
6th Prize Rs.50/-
0039 1980 3375 4976 6199 8629
0087 1982 3396 4993 6290 9018
0122 2228 3505 4995 6746 9249
0250 2238 3520 5002 6806 9290
0315 2326 3534 5035 6969 9305
0418 2381 3675 5079 7017 9334
0441 2428 3697 5106 7194 9398
0542 2437 3708 5341 7199 9448
1009 2485 3924 5381 7517 9470
1019 2756 4023 5428 7692 9497
1094 2881 4145 5508 7989 9527
1203 2943 4231 5772 8048 9587
1401 3050 4276 5901 8173 9616
1517 3100 4589 5934 8186 9663
1642 3133 4709 5983 8243 9720
1877 3139 4777 6029 8433
1951 3145 4940 6089 8578

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 847834
2nd Prize Rs.7000/- 81414
3rd Prize Rs.3500/-
15313 24843 29253 35249 43637
51327 55930 90781 91259 99981
4th Prize Rs.200/-
0427 0935 1236 2749 4548
5786 7195 8061 9453 9623
5th Prize Rs.100/-
1426 1784 2290 2515 3052
3162 3368 5935 7678 7916
6th Prize Rs.50/-
0127 1507 3653 5450 7113 8568
0174 1519 3672 5486 7177 8603
0465 1598 3674 5578 7430 8739
0488 1631 3763 5600 7472 8973
0511 1684 3781 5693 7488 9049
0538 2027 3920 5761 7603 9148
0751 2064 3980 5913 7699 9215
0930 2150 4061 5986 7926 9276
0971 2381 4122 6039 7938 9488
1127 2487 4140 6367 8116 9490
1171 2575 4252 6578 8205 9732
1184 2666 4508 6595 8273 9802
1185 2784 4564 6898 8299 9843
1245 3169 4648 6923 8363 9861
1282 3231 4724 6934 8518 9878
1358 3252 4846 6955 8521
1425 3403 5352 6992 8548

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 578415
2nd Prize Rs.7000/- 45077
3rd Prize Rs.3500/-
04745 08376 10003 13675 16349
26039 42220 49524 55429 97329
4th Prize Rs.200/-
0655 0789 5124 6382 6785
7480 7792 8397 8785 9914
5th Prize Rs.100/-
0626 0703 1559 3010 4086
4474 4699 6671 8491 9176
6th Prize Rs.50/-
0014 2288 4198 5523 6739 8786
0169 2618 4199 5610 6890 8822
0231 2653 4256 5628 7192 9042
0396 2775 4280 5648 7226 9092
0471 2890 4288 5761 7256 9122
0923 3011 4319 5891 7397 9128
1033 3022 4766 5942 7695 9161
1055 3153 4910 5978 7748 9381
1228 3207 4919 5985 7819 9398
1229 3342 5056 6121 7821 9456
1508 3650 5116 6133 7860 9632
1863 3698 5123 6169 7896 9702
1914 3914 5319 6441 7938 9749
1917 4028 5407 6447 8173 9929
2001 4092 5432 6495 8285 9981
2102 4185 5453 6599 8371
2127 4190 5511 6695 8574

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 819748
2nd Prize Rs.7000/- 96550
3rd Prize Rs.3500/-
04484 17038 17814 30785 38323
46121 50553 54186 69119 98838
4th Prize Rs.200/-
0306 0596 1341 5320 5624
7988 8501 9106 9214 9948
5th Prize Rs.100/-
1947 2116 2431 3365 4715
5010 5883 9026 9613 9855
6th Prize Rs.50/-
0223 1685 3315 5367 6430 7582
0321 1757 3406 5391 6501 7684
0413 1962 3489 5430 6526 8027
0509 2027 3615 5490 6583 8041
0615 2049 3662 5588 6653 8090
0741 2259 3695 5607 6680 8156
0797 2312 3819 5693 6744 8176
0799 2424 3994 5765 6899 8214
0887 2454 4037 5784 6932 8393
0902 2619 4072 5799 7047 8481
1075 2776 4234 5960 7156 8541
1186 2873 4436 5980 7179 8801
1275 2917 4583 6053 7222 8973
1399 2986 4637 6087 7225 9229
1440 2988 4962 6089 7415 9673
1466 3005 5069 6144 7481
1495 3282 5266 6269 7503

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 432232
2nd Prize Rs.7000/- 50747
3rd Prize Rs.3500/-
04754 12885 16323 21832 23989
26629 36105 53631 68334 97173
4th Prize Rs.200/-
0563 1088 2416 2938 3503
4230 4351 6994 7307 7725
5th Prize Rs.100/-
3380 3748 3837 5803 5880
6051 7328 7617 8454 9418
6th Prize Rs.50/-
0092 1695 3522 5883 6648 8631
0132 1697 3540 5901 6819 8641
0385 1711 3591 5979 7134 8651
0438 2006 3711 5981 7145 9018
0550 2089 3740 5985 7155 9040
0859 2115 3907 6012 7315 9130
0932 2233 4151 6024 7438 9266
0965 2544 4206 6088 7513 9369
1102 2865 4413 6154 7536 9386
1104 2877 4577 6160 7651 9398
1117 3015 4716 6208 7870 9470
1153 3032 4832 6265 8009 9492
1331 3045 5186 6322 8089 9505
1527 3087 5223 6429 8207 9712
1561 3361 5259 6441 8372 9845
1596 3431 5811 6452 8501
1624 3461 5828 6528 8606

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 641337
2nd Prize Rs.7000/- 19130
3rd Prize Rs.3500/-
00428 04572 14156 25375 73786
78301 78817 83759 84357 95651
4th Prize Rs.200/-
0971 1352 3157 6764 7212
7927 8338 9124 9247 9642
5th Prize Rs.100/-
0251 0501 1561 1830 2609
2699 7116 9153 9550 9808
6th Prize Rs.50/-
0035 1392 3359 5575 6865 8538
0073 1539 3810 5892 6899 8539
0237 1638 3843 5999 7022 8575
0476 1713 4006 6017 7208 8640
0503 1746 4202 6133 7224 8682
0538 1848 4226 6195 7264 8722
0626 1882 4459 6211 7312 8794
0651 2100 4512 6411 7651 8800
0712 2157 4753 6424 7682 8813
0772 2338 4829 6482 7763 9097
0921 2342 4830 6546 7808 9160
0922 2392 4873 6565 8007 9240
1052 2599 5007 6693 8247 9462
1135 2861 5119 6730 8253 9606
1341 2978 5275 6761 8365 9668
1358 3114 5292 6780 8430
1386 3216 5514 6861 8536

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 712162
2nd Prize Rs.7000/- 76192
3rd Prize Rs.3500/-
00925 04327 21872 29235 35349
43171 47887 64016 83364 88545
4th Prize Rs.200/-
0175 2680 2821 3193 4830
6474 6851 7260 7441 9654
5th Prize Rs.100/-
0284 1107 1306 2788 5259
6636 7437 8102 8751 9066
6th Prize Rs.50/-
0023 1656 3180 5205 6822 8995
0024 1711 3405 5279 6840 9069
0170 1907 3480 5294 6986 9280
0243 1909 3539 5432 7185 9295
0271 1951 3542 5439 7267 9540
0452 1985 3565 5489 7278 9544
0627 2033 3710 5635 7377 9651
0945 2256 4100 5762 7475 9688
0998 2306 4151 5774 7553 9709
1134 2345 4279 5919 7766 9723
1162 2351 4367 5958 7794 9738
1259 2363 4522 5960 8278 9793
1321 2390 4730 6162 8446 9866
1324 2690 4751 6184 8502 9871
1494 2797 4866 6371 8633 9873
1509 2819 4927 6776 8673
1637 3072 5108 6806 8978

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 925250
2nd Prize Rs.7000/- 56403
3rd Prize Rs.3500/-
02152 12750 19289 39888 42662
82255 90576 91864 94150 96319
4th Prize Rs.200/-
0452 1215 2855 3016 3214
3558 4051 4910 7786 9932
5th Prize Rs.100/-
1445 1765 3064 4796 6326
6512 6676 7362 9758 9875
6th Prize Rs.50/-
0091 1632 3450 5407 6599 8497
0162 1727 3470 5411 6621 8609
0197 1858 3486 5497 6756 8635
0279 2007 3566 5499 6776 8780
0332 2014 3572 5529 7013 8813
0402 2025 3606 5543 7080 8870
0437 2077 3706 5663 7124 9110
0467 2202 4226 5911 7318 9202
0503 2500 4289 5915 7447 9252
0610 2585 4783 5962 7736 9304
0883 2633 4812 6047 7891 9344
0942 2697 5123 6048 7898 9350
1113 2710 5297 6107 7899 9662
1153 2958 5306 6165 7934 9719
1220 2986 5337 6274 8251 9975
1471 3055 5352 6281 8257
1542 3076 5392 6531 8358

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 175347
2nd Prize Rs.7000/- 64560
3rd Prize Rs.3500/-
10427 20185 26944 31616 42133
58138 70764 77173 81724 97235
4th Prize Rs.200/-
0801 1000 1118 3842 4022
6437 6510 8394 8441 9843
5th Prize Rs.100/-
0936 1053 1471 2092 3708
4148 4812 5533 9112 9442
6th Prize Rs.50/-
0006 1684 3190 5344 7032 8490
0057 1712 3285 5413 7143 8492
0125 2012 3551 5418 7352 8537
0396 2134 3573 5463 7798 8556
0426 2293 3627 5479 7812 8588
0538 2314 3687 5560 7827 8857
0568 2337 3798 5841 7891 8955
0704 2340 4567 6055 7912 9180
0705 2397 4577 6133 7944 9435
0826 2480 4711 6184 8056 9439
0849 2690 4729 6221 8200 9592
0894 2736 4809 6222 8305 9743
0956 2751 5112 6354 8318 9835
1108 2824 5114 6418 8326 9914
1110 2890 5127 6544 8365 9927
1520 2980 5241 6649 8426
1529 3102 5251 6961 8461

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 638713
2nd Prize Rs.7000/- 51291
3rd Prize Rs.3500/-
16539 16991 27401 38439 49487
49704 62347 73638 84427 95503
4th Prize Rs.200/-
0808 1301 1766 1922 3981
4382 4579 5611 7615 8010
5th Prize Rs.100/-
2233 2485 4363 4789 5900
6540 7220 9228 9369 9764
6th Prize Rs.50/-
0062 1470 2779 5225 7091 8515
0313 1558 2786 5290 7580 8735
0553 1569 2833 5298 7722 8813
0664 1706 2855 5699 7727 8857
0688 1713 3193 5735 7760 8912
0704 1729 3256 6043 7784 9121
0859 1735 3361 6069 7796 9274
0947 1747 3520 6254 7833 9328
1014 1823 3589 6342 7991 9413
1020 1912 3610 6371 8139 9469
1067 1934 3705 6429 8237 9722
1084 2016 3710 6702 8277 9839
1153 2028 3947 6733 8280 9859
1173 2264 3960 6789 8311 9863
1178 2292 4199 6808 8360 9918
1263 2339 4535 6858 8415
1407 2359 5020 6932 8462

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 126642
2nd Prize Rs.7000/- 61193
3rd Prize Rs.3500/-
15975 26160 37246 37624 48627
59535 61543 72412 83685 94521
4th Prize Rs.200/-
1236 1440 2232 2264 3120
4452 4753 6655 7419 8165
5th Prize Rs.100/-
3860 4002 4720 5411 7457
7990 8529 9167 9551 9677
6th Prize Rs.50/-
0062 2035 4202 5036 6547 8845
0305 2104 4258 5082 6586 8884
0488 2530 4310 5083 6637 8967
0583 2728 4351 5134 6717 9064
0878 2972 4458 5255 7011 9097
0942 3075 4467 5271 7038 9147
1020 3143 4480 5603 7194 9311
1221 3203 4522 5690 7352 9341
1298 3325 4556 5790 7767 9395
1414 3561 4557 5892 8080 9473
1570 3587 4563 5903 8095 9513
1590 3608 4608 5926 8398 9639
1616 3790 4716 6034 8405 9663
1677 3819 4730 6088 8571 9825
1804 4060 4767 6103 8614 9952
1983 4119 4790 6314 8679
2013 4191 5009 6403 8740

# దీపావళి నుంచి ఉచిత గ్యాస్

>> లను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై సామాన్యులు కుడా ఫిర్యాదు చేసేలా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలించేందుకు అనుమతినిచ్చామన్నారు. ఇసుకను తీసుకుని వెళ్లేవారు గ్రామ,వార్డు సచివాలయాల్లో నమోదు చేయించాలన్నారు.రీచ్‌లలో తవ్వకాలు, లోడింగ్ ప్రైవేటుకు అప్పగించే విషయంపై పారదర్శకత ఉండాలన్నారు. ఇసుకను ఉచితంగా ఇచ్చే దశలో అక్రమాలకు తావు లేకుండా స్పందించాలన్నారు.మరో పర్యాయం నేను స్పష్టం చేస్తున్నా,ఇసుక అక్రమ రవాణా విషయంలో రాజకీయ నాయకుల జోక్యంపై తీవ్రంగా స్పందించాలన్నారు. ఏ స్థాయి ప్రజా ప్రతిధులైన మొహమాటం లేకుండా కఠిన చర్యలుండాలన్నారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయూ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు కేబినెట్ ఆమెదం తెలిపింది. విశాఖకు చెందిన వివాదాస్పద పీఠాధిపనతి స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి జగన్ ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిన 15 ఎకరాల అత్యంత విలువైన భూమిని వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమెదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం జగన్ తన గురువు, అత్యంత సన్నిహితుడైన స్వరూపానందేంద్ర కోరిందే తడవుగా భీమిలి పట్టణాన్ని ఆనుకుని కొత్తవలస గ్రామ పరిధిలో సముద్ర తీరానికి దగ్గర్లో రూ.కోట్ల విలువ చేసే భూమిని ఎకరం రూ.లక్ష చొప్పున అడ్డగోలుగా ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ భూ కేటాయింపును రద్దు చేయాలని నిర్ణయించింది. అలాగే 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భరీ ప్రతిపాదనపైనా క్యేబినెట్ ఆమెదించింది.

# నాకోసం.. ఓట్లడుగుతున్నా!

>> నని ఆమె గుర్తుచేసారు. మీ ధైర్యసాహసాలు నాకు స్ఫూర్తినిచ్చాయని, వాయనాడు కుటుంబంతో కలిసేందుకు తనకు లభించిన అరుదైన అవకాశం సద్వినియోగం చేసుకుంటానని చెప్పారు. వాయనాడు ప్రజలు తన సోదరుడు రాహుల్ వెంటనే నిలిచారని, ప్రపంచం మొత్తం ఆయనకు వెన్ను చూపిస్తే వాయనాడు మొత్తం వెన్నంటి నడిచిందన్నారు. వాయనాడుతో రాహుల్‌కు ఉన్న అనుబంధాన్ని మరింత పటిష్ఠంచేసేందుకు కృషిచేస్తానని ఆమె చెప్పారు. మీవాణిని నేను వినిపిస్తానని ఆమెచెపుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. విద్వేషం, మతం ప్రాతిపదికన ఓట్లు వేసిన ప్రజలను విడదీస్తోందని ఆమె దుయ్యబట్టారు.కొండప్రాంతప్రజలు తనసోదరి ప్రియాంకను బాధ్యతగా చూసుకుంటారన్న నమ్మకం తనకున్నదని తనలాగే ఆమెనుసైతం పరిరక్షించాలని సూచించారు. ఇకపై పార్లమెంటులో ఇద్దరు వాయనాడుకు ఇద్దరు ఎంపిలుంటారని ఆయన భరోసా ఇచ్చారు. అనధికారిక ఎంపి తానయితే తనసోదరి ప్రియాంక అధికారిక ఎంపి అవుతుందన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేమాట్లాడుతూ వాయనాడులో ప్రియాంక కేవలం నామినేషన్‌కోసమే రాలేదని, వాయనాడు ప్రజలతో తన అనుబంధం పెంచుకునేందుకు వచ్చారని, కొండప్రాంత ప్రజల పరిరక్షణకు ఛాంపియన్‌గా నిలుస్తారని, ఆమెను ఆశీర్వదిస్తే ఫలితాలుచూపిస్తారని భరోసా ఇచ్చారు.

# అట్టహాసంగా ప్రియాంక నామినేషన్

**వయనాడ్, అక్టోబరు 23 :** వయనాడ్ కాంగ్రెస్ యుడిఎఫ్ అధికార అభ్యర్థిగా భారీ ఎత్తున తరలివచ్చిన కేడర్‌తో కదిలి వచ్చి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలుచేసారు. ఆమెతోపాటు భర్త రాబర్ట్ వాద్రా, తల్లి సోనియా గాంధీ, ప్రియాంక కుమారుడు రైహాన్ వాద్రా, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాయ్‌బరేలి ఎంపి రాహుల్ గాంధీ, ఎఐసిసి పార్టీ వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్; ఐయుఎంఎల్, ఇతర యుడిఎఫ్ నాయకులు ఆమె వెంట కలెక్టరేట్‌కు వచ్చారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల పిసిసి చీఫ్‌లు కూడా వాయనాడులో ప్రియాంక నామినేషన్‌కు తరలివచ్చారు. సుదీర్ఘకాలం తర్వాత పార్టీపార్లమెంటరీ విభాగం ఛైర్మన్ సోనియా గాంధీ కేరళ పర్యటనకు వచ్చారు. ఆమె కుమార్తె నామినేషన్‌వేళ ప్రచారంలో పాల్గొన్నారు.

దారిపొడవునా కాంగ్రెస్ త్రివర్ణ బెలూన్లు, కార్యకర్తల ప్లకార్డులతో రోడ్లన్నీ నిండిపోయాయి. రాహుల్‌గాంధీకి, ప్రియాంకలకు మద్దతుగా పార్టీకార్యకర్తలు జిందాబాద్‌లు కొడుతూ రోడ్లపై నినాదాలు మారుమోగించారు. ఒక్కసారిగా వాయనాడు వీధులన్నీ కాంగ్రెస్ మయం అయిపోయాయి. ఐయుఎంఎల్ పార్టీకి చెందిన ఆకుపచ్చ రంగు జెండాలు ర్యాలీలో ఎక్కువ కనిపించాయి. కాంగ్రెస్‌త్రివర్ణ పతాకాలు మరింతగా మెరిసాయి. ఎల్డీఎఫ్ అభ్యర్థిగా సత్యం మోకేరి, బిజెపి అభ్యర్థి నవ్యా హరిదాస్‌లపై ప్రియాంక వాయనాడులో పోటీచేస్తున్న సంగతి తెలిసిందే.



బుధవారం వయనాడ్‌లో రాహుల్ గాంధీకి స్వాగతం పలుకుతున్న అభిమానులు, కార్యకర్తలు

# విద్యార్థులకు నారా లోకేశ్ శుభవార్త

## అకౌంట్లలో డబ్బులు జమ

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంలో వాటికోసం విద్యార్థులు ఎంతోకాలం ఎదురుచూస్తున్నారు. అవి వచ్చిన తర్వాత కళాశాలల్లో ఫీజులు చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ వారు చదువుతున్న కళాశాల యాజమాన్యం మాత్రం ఫీజులు చెల్లించాల్సిందే అంటూ ఒత్తిడి చేస్తోంది. ఓవైపు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక మరోవైపు యాజమాన్యం ఒత్తిళ్ల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారు. ఇటువంటి తరుణంలో ఏపీ మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ శుభవార్త చెప్పారు. విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి లోకేశ్ మంత్రివర్గంతోపాటు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు. అతి త్వరలోనే విద్యార్థులందరికీ శుభవార్త అందుతోందని గత ప్రభుత్వం రూ.3500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుందంటూ లోకేష్ మండిపడ్డారు. దీనిపై ఆయన ట్వీట్ చేశారు. నిధుల విడుదలకు సంబంధించి బుధవారం కేబినెట్ ఆమెదం తెలిపే అవకాశం ఉంది. ఫీజులు చెల్లించకపోతే పరీక్షలు రాయనివ్వమంజూ కళాశాలల యాజమాన్యం వేధిస్తోంది.

ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి రావడంతో దీనిపై త్వరలోనే ఓ నిర్ణయం వెలువడనుంది. రానున్న నవంబరు డిసెంబరు నెలల్లో సెమిస్టర్ పరీక్షలున్నాయి. అయితే వీటిక సంబంధించి పరీక్ష ఫీజు కళాకాలల యాజమాన్యం కట్టించుకోవడంలేదు. ఇవి కట్టించుకోవాలంంటే ట్యూషన్ ఫీజు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. వైఎస్ జగన్ విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చానని దీన్ని ఉపయోగించుకొని ఎంతోమంది వైద్యులు, ఇంజినీర్లు తయారయ్యారని, అటువంటి పథకానికి నిధులు పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటంటూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దోచుకొని దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ విద్యార్థులపై పెట్టలేదన్నారు.

# వర్ష సూచన

>> వృక్షాలు, చెట్ల దగ్గర/కింద నిల్చోవడం కూర్చోవడం చేయవద్దు. వేలాడుతూ ఊగుతూ ఉండే రేకు/మెటల్ షీట్లతో నిర్మించిన షెడ్లకు దూరంగా ఉండండి, పాత భవానలు, శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకండి, కరెంట్/టెలిఫోన్ స్థంభాలకు లైన్లకు మరియు హోర్డింగ్స్‌కు దూరంగా ఉండండి. మీరు ప్రయాణంలో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతానికి వెళ్లండి, ఇవాళ రేపు సముద్రం అలజడిగా ఉంటుంది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

# ఎపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా అనురాధ

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా విశ్రాంత ఐపిఎస్ అనురాధను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హోంశాఖ కార్యదర్శిగా అనురాధ బాధ్యతలు నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వం ఎపిపిఎస్సీ ఛైర్మన్‌గా గౌతమ్‌సవాంగ్‌ను నియమించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన రాజీనామా చేయడంతో కొన్ని నెలలుగా ఏపీపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో అనురాధను నియమిస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 24-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.1.59
పునర్వసు ఉ.6.15
వర్జ్యం : మ.2.43-4.24
దు.10.04-10.51
(2) మ.2.43-3.30
శుభసమయం:ఉ.7.40-8.15,సా.4.50-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట సాగిస్తారు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించు కొంటారు. ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**సింహం:** అనుకొని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :**జీవిత భాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరట చెందుతారు.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి విషయాలలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతానమునకు నూతన విద్యావకాశాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అంకారాలో భారీ ఉగ్రదాడి

>> రాలేదు. చాలామందిని బందీలుగా చేసుకున్నారన్న వాదన కూడా ఉంది. ఆత్మాహుతి దాడిజరిగిందని,భవనంలో బందీలు కొందరు ఉన్నాయని వార్తలువెలువడుతున్నాయి. అయితే అధికారులు మాత్రం ధృవీకరించడంలేదు. ఉద్యోగులు సాయంత్రం ఇంటికివెళ్లే సందర్భంలో ఎగ్జిట్‌పాయింట్‌వద్ద బాంబు పేలుళ్ల జరిగాయని అధికారులు చెపుతున్నారు. దాడిచేసిన వ్యక్తులుభవనంలోనిరైఫిళ్లు, బ్యాక్‌ప్యాక్స్ తీసుకెళ్లారని గుర్తించారు. టుసాస్ తుర్కియేలోని అత్యంత ముఖ్యమైన రక్షణ మరియు విమానయాన సంస్థల్లో ఒకటి. ఇతరప్రాజెక్టులతోపాటు టుర్కియే మొట్టమొదటి జాతీయ యుద్ధవిమానం కాన్‌ని ఉత్పత్తిచేసింది. ఈ సంస్థలో పదివేలమందికిపైగా ఉద్యోగులుపనిచేస్తున్నారు. భద్రతా సిబ్బంది విధులు మారుతున్న సమయంలో దుండగులు లోపలికి ప్రవేశించి ప్రవేశమార్గంలో ఒక వ్యక్తి బాంబును పేలిస్తే మిగిలిన దుండగులు అందరూ లోపలికి ప్రవేశించినట్లు దర్యాప్తు ఏజెన్సీలు చెపుతున్నాయి. ఏరోస్పేస్‌లో ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని, కొంతమంది సిబ్బందినిబందీలుగా తీసుకున్నట్లు తెలుస్తుందని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. భద్రతా దళాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. సిబ్బందితోపాటు అంబులెన్సులు,అగ్నిమాపక యంత్రాలను ఘటనా స్థలంలో మోహరించారు. కాగా ఈ దాడిసమయంలో తుర్కియే అధ్యక్షుడు రిసిప్ తయ్యిప్ ఎర్డొగాన్ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యాకు వెళ్లారు. గతంలో కూడా తుర్కియేలో గత జనవరిలో దాడులుజరిగాయి. ఒక వ్యక్తిని ఈసందర్భంగా కాల్చివేసారు. ఈ వ్యక్తి ఇస్తాంబుల్‌లోనికేథలిక్ చర్చిలో కాల్పులు జరిపాడు. ఈ దాడి ఇస్లామిక్‌స్టేట్ గ్రూప్ జిహాదిస్టులు తామే చేసామని ప్రకటించారు.చ అంకారాలోనే 2023లో ఇద్దరు పోలీసులకు కూడా ఉగ్రవాదులకాల్పుల్లో తీవ్రగాయాలయ్యాయి. ఒక వ్యక్తి కాల్పుల్లో చనిపోగా మరో వ్యక్తి ఆత్మాహుతి దాడిలో చనిపోయాడు. ఖుర్దిస్థాన్ వర్కర్స్ పార్టీ ఈదాడి తాముచేసినట్లు ప్రకటించుకుంది.

# వాసిరెడ్డి పద్మ రాజీనామా

>> అఘాయిత్యాలు,దాడులను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినా కనీసం స్పందించలేదన్నారు. ఇప్పుడు రాజకీయం చేయడం దారుణమన్నారు. జగన్‌కు పాలన పట్ల బాధ్యతలేదు.నియంతృత్వ ధోరణిని ప్రజలు మెచ్చుకోరన్నారు.జగన్ గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసానికి సిద్ధమయ్యారన్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై త్వరలో వెల్లడిస్తామమన్నారు.వాసిరెడ్డి పద్మ 2009లో ఆ పార్టీ అధికార ప్రతినిధిగా పని చేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తరువాత ఆ పార్టీలో చేసారు.గత ప్రభుత్వంలో మూడేళ్లకు పైగా మహిళా కమీషన్ చైర్మన్‌గా పనిచేసారు.గత ఎన్నికల్లో రాజమండ్రి నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని ఆశించారు. అయితే జగన్ అందుకు అంగీకరించలేదు.ఆ క్రమంలో మహిళా కమీషన్ చైర్మన్ పదవికి రాజీనామా చేసారు.ఎన్నికల తరువాత నుంచి పార్టీపై ఆమె అసంతృప్తితో ఉన్నారు. వాసిరెడ్డి పద్మ చిరంజీవితోను. పవన్ కల్యాణ్‌తో కుటుంబ పరంగా సన్నిహిత సంబంధాలున్నాయి.ఆ రీత్యా ఆమె జనసేన పార్టీలో చేరే అవకాశం ఉంది.

# బాధితులకు అండగా ఉంటా

>> రహితంగా వ్యవహరిస్తుందని తెలిపేందుకు బాలిక మరణమే ఉదాహరణ అన్నారు. శనివారం సంఘటన చోటు చేసుకుంటే ఇంతవరకు ఆ కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం కానీ, భరోసా కానీ ఇవ్వలేదని, కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తున్నారని తెలిసి రాత్రికి రాత్రే పరిహారం ప్రకటించి ఉదయానికల్లా అధికారుల చేత, నాయకుల చేత అందించారన్నారు.

రాష్ట్రంలో మహిళలపై ఎక్కడ సంఘటనలు జరిగితే అక్కడికి ఆ కుటుంబాలను పరామర్శించేందుకు జగన్ వస్తున్నారంటే అప్పుడు ప్రభుత్వం స్పందించి న్యాయం చేస్తుందంటే ఇది ఎంతవరకు సమంజసమని జగన్ వస్తేనే ఆ కుటుంబాలకు పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. బాలిక 10వ తరగతిలో పట్టణంలోని ప్రథమ స్థానంలో నిలిచి మంచి విద్యాబోధనలు చేస్తున్న తరుణంలో ఒక కిరాతకుని చేతిలో హత్య కావించబడడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఇంత అధ్వాన్నమైన పాలన సాగుతుందని మహిళలపట్ల చిత్త శుద్ధితో ప్రభుత్వం పనిచేయడం లేదని మండిపడ్డారు. ఇంత సంఘటన చోటు చేసుకుంటే ప్రభుత్వం నిద్రమత్తులో ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ప్రజలు తిరగబడతారని అన్నారు.

అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి బాలికకు నివాళులర్పించారు. వారితో మాట్లాడి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

అలాగే మా పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని ఏ ఒక్కరూ ధైర్యం కోల్పోకుండా ఉండాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా రాష్ట్రంలో ఆరుమంది బాధిత మహిళా కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ప్రకటించారు.

24-10Pg3exHMNWJQECR.qxd:P:24-10Pg3exHMNWJQECR.qxd 1/1/02 7:26 AM Page 1





# తల్లి, చెల్లిపై జగన్ పిటిషన్..

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ కుటుంబం ఆస్తుల వివాదం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు చేరింది. ఎన్‌సీఎల్‌టీలో సెప్టెంబరు 9న తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మపై జగన్ భారతి పిటిషన్ వేశారు. సరస్వతి కంపెనీ షేర్ల వివాదాన్ని పరిష్కరించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కంపెనీలో 51 శాతం షేర్లు తన పేరు మీద ఉన్నట్లు డిక్లేర్ చేయాలని కోరారు. నవంబర్ 8 న జగన్ పిటిషన్‌పై విచారణ జరగనుంది.

## పద్మావతి వర్సిటీలో సంగీతం, మ్యూజిక్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**తిరుపతి,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పద్మావతిమహిళ విశ్వవిద్యాలయం తిరుపతిలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్(సంగీతం), మాస్టర్ ఆఫ్ కామర్స్, డిప్లొమో ఇన్ మ్యూజిక్ (సంకీర్తన, వర్ణం,అన్నమయ్యఅంతరంగం)లో ప్రవేశానికి అర్హులైన మహిళా అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ సువర్ణలతాదేవి తెలిపారు. దరఖాస్తుఫారం, అర్హత ఫీజు, వివరాలు పద్మావతి వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఈనెల 31వతేదీ లోపు సమర్పించాలని, నవంబర్ 15న స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 0877-2284524, 8121787415 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# ఆలయాలు భక్తికి మార్గాలు: శాంతికి ఆనవాళ్లు

- బాలా త్రిపుర సుందరి ఆలయ కుంభాభిషేకం
- సారె అందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఆలయానికి సారె అందిస్తున్న తీసుకెళ్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** ఆలయాలు భక్తి మార్గాలని, శాంతికి ఆలవాలని ప్రతి గ్రామంలో గుడి,బడి,ఉండాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం వాంపల్లి గ్రామంలో నిర్మించిన బాలత్రిపుర సుందరి సమేవత కేదారేశ్వరస్వామి ఆలయ కుంబాభిషేకానికి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆయన స్వామి అమ్మవార్లకు భక్తి శ్రద్దలతో సారె అందించారు.ఆలయమర్యాదలతో ఆయనకు గ్రామస్తులు, ఆలయ చైర్మెన్ వెంకటేశ్వర్లు నాయుడు వారి సహచరులు స్వాగతం పలికారు. వాంపల్లి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఆలయాన్ని నిర్మించారు. ఆలయ కుంబాభిషేకానికి బాలాలయం చేసారు.చైర్మెన్ వెంకటేశ్వర్లు నాయుడుఎంతో పట్టుదలగా గత ప్రభుత్వంలో స్థలం కకేటాయించగా ఇక్కడ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయానికి కుంబాభిషేకం ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా హాజరైన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం శాంతికి చిహ్నంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలోమాత్రమే రాజకీయాలు, పార్టీలు అని తరువాత గ్రామాల్లో అందరూ కలసికట్టుజీవనం సాగిస్తుంటారన్నారు. ప్రతి గ్రామంలోనూ శ్రీరామమందిరాలు, భక్తిని, ముక్తిని ప్రసాదించే ఆలయాలు ఉన్నాయన్నారు. గ్రామదేవతల ఆలయాలు వెలసి జనాన్ని భక్తి మార్గంతో నడుతున్నారన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం సరిహద్దులోని వాంపల్లిలో చక్కటి ఆలయాన్ని నిర్మించటం గ్రామస్థుల భక్తి భావానికి నిదర్శనం అన్నారు. ప్రతి గ్రామంలోనూ రాబోవు రోజుల్లో టిటిడి సహకారంతో శ్రీరామమందిరాలు నిర్మిస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శైవ క్షేత్రంగా విరాలజిల్లుతుందని ఏ గ్రామంలో అయినా శివాలయం నిర్మించుకోవాలంటే ప్రభుత్వంనుంచి దేవాదాయశాఖ నుంచి లేదా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సహాయ సహకారాలు అందించుటకు ప్రయత్నిస్తామని ప్రకటించారు. ఏ నియోజకవర్గం అయితే శాంతి భద్రతలతో ఉంటుందో అక్కడ అభివృద్ధి కూడా బాగా ఉంటుందన్నారు. అభివృద్ధి విషయంలో వర్గాలు, రాజకీయాల్లేదన్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు కుమారస్వామి నాయుడు, కుప్పయ్యనాయుడు, జగ్గరాజు పల్లి ముని, మునికుమార్, ప్రసాద్,ఈశ్వర్‌లు నాయకులకు స్వాగతం పలికారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను బుధవారం కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామమోహన్ నాయుడు, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని (శివనాథ్), అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ లు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి బుధవారం కైకలూరుకు చెందిన ఇందుకూరి సత్య నారాయణ రాజు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,00,116లను విరాళంగా అందించారు. అలాగే గుడివాడకు చెందిన బోను నాగమణి తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని ఎం వెంకటేశ్వర రావు, సరోజిని దేవిల పేరిట ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం,



మెమెంటోలు అందించారు. పండితులు వేదాశీర్వచనాలు పలికారు. కళావేదికపై భారతి దేవి కూచిపూడి నృత్యనీరాజనాన్నిఆవిష్కరించారు.

# తిరుమల సమాచారం

## నేడు టిటిడి దాతల దర్శనాల కోటా విడుదల

**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న జనవరి 2025నెలకు సంబంధించి టిటిడి ట్రస్ట్‌ల దాతల దర్శనాల కోటా నేడు విడుదల చేస్తుంది. టిటిడి నిర్వహిస్తున్న వివిధ ట్రస్టు,పథకాలతో బాటు ఎస్వీఆపన్నహృదయ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు జనవరి నెలకోటాను వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం తేదీలను మినహాయించి మిగిలిన రోజులకు గురువారం ఉదయం (నేటిఉదయం)కోటా విడుదల చేస్తున్నట్లు టిటిడి తెలిపింది. దాతలు గమనించి తమ టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని కోరారు.

## తెలంగాణలో ప్రజలకు మంచి జరుగుతుంది

- శ్రీవారి దర్శనంలో మంత్రి సీతక్క



**తిరుమల, అక్టోబర్ 23ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేశారని తెలంగాణా మంత్రి సీతక్క తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి హోదాలో సీతక్క బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తొలిసారిగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆమె ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రం బహుకరించారు.

## పాండిచ్చేరి ముఖ్యమంత్రి పేరుతో విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లంటూ మోసం

- దళారీపై తిరుమల పోలీసుల ఆగ్రహం

**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఇందుగలరు అందులేరనే సందేహం లేదనే రీతిలో కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులను మోసం చేస్తున్న దళారులు పెరిగిపోతున్నారు. ఇప్పటికే కొండపై ప్రజాప్రతినిధుల లేఖలతో విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు పొంది అదిక దరలకు విక్రయిస్తూ టిటిడి విజిలెన్స్,తిరుమల పోలీసులకు పట్టుబడ్డారు. తాజాగా ఓ రాష్ట్రముఖ్యమంత్రి లేఖను ఉపయోగించి నకిలీ దర్శన టిక్కెట్లు విఐపి బ్రేక్‌వి భక్తులకు విక్రయించిన ఘరానా దళారీ వ్యవహారం బయటకు వచ్చింది. శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాలకు రోజురోజుకూ డిమాండ్ పెరిగిపోతోంది. స్వామివారిని దగ్గరగా వీక్షించవచ్చనే విశ్వాసంతో కొందరు భక్తులు దళారీల బారిన పడుతున్నారు. విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లను అధిక ధరకు విక్రయించి భక్తులను దోపిడీ చేస్తున్నారు. తాజాగా పాండిచ్చేరి ముఖ్యమంత్రి సిఫార్సు లేఖతో తమిళనాడుకు చెందిన బద్మనాభం అనే భరత్ నెల్లూరుకు చెందిన విజయకుమార్ మరో ఐదుమంది భక్తులకు 21వతేదీ విఐపి బ్రేక్ దర్శనం చేయిస్తానని 23వేల రూపాయలు తీసుకున్నాడు. అయితే విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లు గాకుండా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఇప్పించాడు. విఐపి దర్శనం టిక్కెట్లు రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నెల్లూరు భక్తులు పద్మనాభంను కోరారు.

డబ్బులు తిరిగి ఇచ్చేందుకు అతను నిరాకరించడంతో బాధిత విజయకుమార్ టిటిడి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశాడు. విజిలెన్స్ అధికారులు తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నింది తుడు పద్మనాభంను అదుపులోకి తీసుకుని విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌బాబు వివరాలు రాబట్టాడు. పాండిచ్చేరి ముఖ్యమంత్రి పేరుతో విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లు ఇప్పిస్తానని మోసం చేయడంతో అతనిని తిరుమల 2టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు. దళారీ ఏకంగా ఓ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి లేఖపైనే దర్శన టిక్కెట్లు అదిక ధరకు విక్రయించేందుకు దళారీ చేతివాటం చూపడంతో అడ్డంగా పోలీసులకు చిక్కాడు.

## స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- తెలంగాణ సలహాదారుడు శ్రీనివాసరాజు



**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలంగాణా ప్రభుత్వ సలహదారుడు కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం వేకువజామున ఆయన తోమాల సేవలో అనుచరులతో కలసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలతో కలిసి పనిచేస్తాం

- బిజెపి నేత కె.కోటేశ్వరరావు

**కోట, అక్టోబర్ 23 ప్రభాతవార్త** గూడూరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి, ప్రజల కోసం, ప్రజలతో కలిసి పనిచేస్తామని బిజెపి రాష్ట్ర నేత, రాష్ట్ర బిజెపి మాజీ ఉపాధ్యక్షుడు కె.కోటేశ్వరరావు ప్రకటించారు.



మాట్లాడుతున్న బిజెపి నేత కోటేశ్వరరావు

బుధవారంలోని స్వగృహంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు బిజెపి భాగస్వామ్య ఎన్డీఏ పక్షాలతో పనిచేస్తూ ముందడుగు వేసినట్లఉ తెలిపారు. తిరుపతి జిల్లాలోని గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో 75 శాతం మంది ప్రజలు ఏ పార్టీకి చెందని వారిగా ఉన్నారని తెలిపారు. వారు ఎన్నికల్లో మాత్రమే నచ్చిన పార్టీకి ఓట్లు వేసుకుంటారని, అలాంటి వారిని అభివృద్ధికి దూరంగా ఉంచకూడదని బిజెపి భావిస్తోందన్నారు. ఎన్నికల తర్వాత అన్ని పార్టీలు అందరి అభివృద్ధి కోసం పనిచేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో 23 వేల గ్రామ పంచాయతీలకు 4,500 కోట్లు విడుదల చేసి మహాత్మాగాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం కోసం బిజెపి, టిడిపి, జనసేన కలిసి పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఎన్ని నిధులు, పథకాలు అడిగినా కేంద్రం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణం కోసం కేంద్రం 100 కోట్లు విడుదల చేసిందని, భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీని వలన తిరుపతి, నెల్లూరు జిల్లాలో కాళహస్తి, వెంకటగిరి, ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చులతో హైదరాబాద్ చేరుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి బిజెపి నిరంతరం పనిచేస్తుందని కోటేశ్వరరావు తెలిపారు. అలాగే కోట ప్రభుత్వాసుపత్రికి 50 పడకల స్థాయికి పెంచి మూడు లక్షల మంది ప్రజలకు మంచి వైద్యం అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. చిల్లకూరు మండలాన్ని ఇండస్ట్రియల్ పార్క్ చేయడానికి.. తద్వారా పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. కృష్ణపట్నం పోర్టు ద్వారా గూడూరు, వాకాడు, కోట, చిల్లకూరు మండలాల ప్రజల అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పులికాట్ సరస్సుకు మొత్తం నాలుగు ముఖ ద్వారాలు ఉన్నాయని, అందులో రెండు ఆంధ్రప్రదేశ్‌లో మిగతా రెండు తమిళనాడులో ఉన్నాయని తెలిపారు. మన వైపు ఉన్న ముఖద్వారాలు గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆరోపించారు. ఈ రెండు ముఖద్వారాలలో పూడికలు తీయించి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తూ దీనిని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు ప్రయత్నాలు నిరంతరం కొనసాగిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, మండల బిజెపి అధ్యక్షుడు రమేష్‌బాబు ఉన్నారు.

# రైతును హతమార్చిన ఏనుగు

- పిఎంకె తాండాలో ఘటన.. బాధిత కుటుంబానికి 10లక్షల ఆర్థికసాయం



బాధిత కుటుంబానికి పది లక్షల చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఓ భరణి

**రామకుప్పం, అక్టోబర్ 23 ప్రభాతవార్త** రామకుప్పం మండలం పులిమడుగుకొత్తూరు తాండా గ్రామ సమీపంలో వ్యవసాయ పొలాల వద్ద పనులు చేసుకుంటున్న ఓ రైతును ఒంటరి ఏనుగు హతమార్చింది. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. పిఎంకె తాండాకు చెందిన రెడ్యానాయక్ (46) మంగళవారం రాత్రి అటవీ సమీప ప్రాంతంలో ఉన్న తన పొలంలో ఉండగా ఒక్కసారిగా అటవీ ప్రాంతం నుంచి వచ్చి రెడ్యానాయక్‌పై దాడి చేసింది. ఘీంకారాలు చేస్తూ ఏనుగు రెడ్యానాయక్‌ను తొండంతో విసిరిపారేసింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ అతను మృతి చెందాడు.కాగా సమాచారం తెలుసుకున్న జిల్లా అటవీ అధికారి భరణి ప్రభుత్వానికి సమాచారం అందించారు. బుధవారం పిఎంకె తాండాకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాగా ప్రభుత్వం తరపున తక్షణం పదిలక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఒ భరణి, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబులు మృతుడి కుమారుడు సైరాజ్ నాయక్‌కు అందించారు. కార్యక్రమంలో పలమనేరు సబ్ డిఎఫ్ఒ వేణుగోపాల్, కుప్పం రేంజర్ జయశంకర్, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, కృష్ణనాయక్, మునిరాజు పాల్గొన్నారు. కాగా రెడ్యానాయక్ భార్య ప్రమీల రెండు నెలల క్రితమే మృతి చెందింది. తన భార్య మరణం తట్టుకోలేక రెడ్యానాయక్ తన భార్య సమాధి వద్దకు వెళ్లి రోదించేవాడు. అయితే రెడ్యానాయక్‌ను ఏనుగు మృత్యువు రూపంలో వెన్నాడి భార్య మృతి చెందిన రెండునెలలకే అతను సైతం కన్నుమూశాడు. రెడ్యానాయక్ మృతితో పిఎంకె తాండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పేకాట ఆడకపోతే ఏమీ కాదులే: హైకోర్టు

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు వారాలు పేకాట ఆడకపోతే ఆకాశమేమి ఊడిపడదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యాజ్యాల్లో వాస్తవాలను తెలుసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులిస్తే పేకాటను కోర్టును ప్రోత్సహిస్తున్నాయని ప్రజలు భావించే ప్రమాదం ఉందని తెలిపింది. 13 కార్డుల రమ్మీ ఆట నిర్వహణ విషయంలో పోలీసుల జోక్యాన్ని నిలువరించాలని కోరుతూ ఏలూరులోని కాస్మోపాలిటన్ క్లబ్, గుంటూరులోని ఎల్‌వీఆర్ క్లబ్ యాజమాన్యాలు వేసిన వ్యాజ్యాలపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

# దానా తుఫాన్ ఎఫెక్ట్

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే హెల్ప్ లైన్‌లు ఏర్పాటు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రస్తుతం తూర్పు తీరంలో తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న "దానా తుఫాన్" కారణంగా రైల్వే శాఖ ఇప్పటికే భారీ స్థాయిలో రైలు సర్వీసులను రద్దు చేయడంతో పాటు అనేక రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతుంది. ప్రయాణానికి సంబంధించి,భద్రతా అంశాలకు సంబంధించి రైలు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు,సమస్యలున్నా వెంటనే నివృత్తి చేసుకొనేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది. హెల్ప్‌లైన్ నెంబర్లు : హైదరాబాద్ 906333040, సికింద్రాబాద్ 040-27786140, 27786170, విజయవాడ 0866-2576924, విశాఖపట్నం 0891-2746330,0891-2744619,8712641255,7780787054, ఖాజీపేట 070-27782660,070-2576430, ఖమ్మం 7815955306, వరంగల్లు 9063324898, తిరుపతి 6302216220, రేణిగుంట 9949198414, దోన్ 7815915535, ఏలూరు 7569305268, సామర్లకోట 0884-2327010, గూడూరు 08624-250795, నెల్లూరు 0861-2345863, ఒంగోలు 8592280306, రాజమండ్రి 08813-223325, అనకాపల్లి 7569305 669, దువ్వాడ 8500358524, విజయనగరం 08922221202,8712641260, శ్రీకాకుళం 08942286213,08942-286245, రాయగడ 06856223400, 9439741071 నంబర్లకు ఫోన్ చేసి సహాయం తీసుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో పరిస్థితులు దారుణం: మాజీ సిఎం జగన్

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు కనపడుతున్నాయని ఏపీ మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఎక్స్‌వేదిక ఆయన ఏపీ ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు.

రాష్ట్రంలో ఆడవారికి భద్రత లేదని అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం అధికార పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.

## అత్యాచారాలు, దాడులకు కారణం గంజాయి, డ్రగ్స్: మాజీ మంత్రి పీతల సుజాత

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనతో ఏపీమ యువత భవిత నాశనమైందని మాజీ మంత్రి పీతల సుజాత ఆరోపించారు.అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు , దాడులకు కారణం గంజాయి, డ్రగ్స్ అని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో సొంత నియోజకవర్గం పులివెందులలోనూ అత్యాచారాలు జరిగినప్పుడు కాకినాడలో దుర్గాప్రసాద్ నెల్లూరులో హరిప్రసాద్ హత్యకు గురైనప్పుడు ఆ దళిత కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ వైకాపా నేతలే నిందితులను ఆరోపించారు. ఏపీలో దిశ యాప్ లేకపోవటం వల్లనే నేరాలు జరుగుతున్నాయని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని వైకాపా హయాంలో దిశ యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు.

## బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తా: టిడ్కో చైర్మన్



టీడ్కో చైర్మన్‌ను అభినందిస్తున్న మంత్రి దుర్గేష్

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ఆర్టీసీ పరిపాలనా భవనంలోని తన ఛాంబర్‌లో ఆయన టిడ్కో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తదితరులు తరలివచ్చి అభినందనలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అజయ్ కుమార్ చెప్పారు. అనంతరం మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల వ్యవహారంలో గత వైకాపా ప్రభుత్వం లబ్దిదారుల పట్ల అమానవీయంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో టిడ్కో లబ్దిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.

# హత్యకేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష, జరిమానా

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని కెవిబిపురం మండలం దిగువ పూడి గ్రామానికి చెందిన వంశీకృష్ణ(19) హత్య కేసులో బుధవారం శ్రీకాళహస్తిలోని 12వ అదనపు జడ్జి శ్రీనివాసులు నాయక్ తీర్పు చెబుతూ హత్యకు పాల్పడిన ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. శిక్షతో పాటు రూ.20వేలు జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి.కెవిబిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని దిగువ పూడి గ్రామానికి చెందిన వంశీ కృష్ణ దారుణ హత్యకు గురయ్యాడు. 2019 ఫిబ్రవరి 7వ తేది అడవికి కట్టెల కోసం వెళ్ళిన వంశీకృష్ణ రెండు రోజుల పాటు కనబడలేదు. తల్లిదండ్రుల ఊరూ వాడ వెతికారు.కానీ 9వ తేది అడవిలోనికోన కాలువ సమీపంలో తమ కుమారుడి తల, మొండెం, కుడిచేయి,ఎడమకాలు,తొడ భాగాలు వేరు చేసి పడేసినట్లు గుర్తించారు.ఈ కేసుకు సంబందించి బాధితుని తండ్రి మునిచంద్రమ్మ జి.నాగేష్‌పై అనుమానం ఉందని పిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 08/2019యు/యస్ 302 ఆర/డబ్ల్యు 341 ఐపిసి కింద కేసు నమోదు చేసారు.పోలీసులు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుని బార్య నాగేష్‌తో వంశీకృష్ణ వివాహేతర సంబంధం కల్గి ఉన్నాడని పలుమార్లు పద్దతి మార్చుకోమని హెచ్చరించినా ఇరువురు పద్దతి మార్చుకోలేదని తేలిందన్నారు.దాంతో వంశీకృష్ణను అడవిలో కిరాతకంగా నరికి హత్య చేసినట్లు కోర్టులో చార్జి షీట్ దాఖలు చేసారు. బుధవారం నిందితుడు దురుద్దేశ్యంతోనే బాధితుని హతమార్చినట్లు సాక్ష్యాలను తారుమారు చేసినట్లు రుజువు కావటంతో ముద్దాయి గుంగి నాగేష్(30) యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు రూ.20వేలు జరిమాన విధించారు. జరిమాన చెల్లించని ఎడల అదనంగా మరో ఒకటిన్నర ఏడాది సాధారణ శిక్ష ను అనుభవించాలని తీర్పు చెప్పారు.కేసు నేరనిరూపణకు విశేషంగా కృషి చేసినదర్యాప్తు అధికారి సిఐ దైవ ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరరాఘవరెడ్డి,కోర్టు లైజన్ ఆఫీసర్ గోపాల్‌రాజు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథం, కోర్టు కానిస్టేబుల్ దామోదరం కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ వెంకటప్పలను జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు అభినందించారు.

## అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలి

గురజాల, అక్టోబరు 23, ప్రభాతవార్త: గురజాల డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వీఆర్‌ఏలు కోరారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు బుధవారం వినతిపత్రం అందించారు. అనంతరం వీఆర్‌ఏల సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా షేక్ ఇమావలి, మండల ప్రధాన కార్యదర్శిగా ఏడుకొండలు, సహాయ కార్యదర్శిగా సత్యవతి, కోశాధికారిగా పిచ్చయ్యలు నియమితులయ్యారు.

24-10Pg6exHMNWJQE.qxdO/P:24-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:50 AM Page 1



# వేదవిద్య ఉన్నతమైనది

## వేదాల్లోని భావార్థానికి విస్తృత ప్రచారం అవసరం

### కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి



**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** అన్నివిద్యల్లోకెల్లా వేదవిద్య ఉన్నతమైనదని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి అన్నారు. వేదాల్లోని బావార్థం విస్తృతంగా ప్రచారం చేసినపుడే బావితరాలకు మంచి జరుగు తుందని చెప్పారు. బుధవారం రాత్రి తిరుమలలోని వేదగిరి ధర్మపాఠ శాలలో వేదవిద్యా ర్థులకు స్వామి అనుగ్రహభాషణం చేశారు. వేదవిద్యార్థులు ధర్మపరిరక్షణకు కృషి చేయాలన్నారు. వేదాలు అభ్యసించే విద్యార్థులకు స్వరూపం, స్వధర్మం ,స్వభావం ముఖ్యమని చెప్పారు. ధర్మాన్ని తెలుసుకోవాలంటే వేదాలను తెలుసుకోవడం తప్పనిసరి అన్నారు. భారతదేశం సాధువులు, మహ ర్షులతో నడుప బడుతున్న దేశమని తెలపారు. మనం ధర్మంకోసం త్యాగం చేయాలనీ గానీ, ధర్మాన్ని త్యాగం చేయకూడదని వివరించారు. మనదేశానికి ధర్మం, ఆలయం, సంస్కృతి,ఆచారం ముఖ్యమని ఉపదేశించారు. దేశంలోని ప్రతిగ్రామంలో ఉన్న ఆలయాలను తిరుమల ఆలయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిటిడి చేస్తున్న అనేక కార్యక్రమాల్లో వేదవిజ్ఞాన అభివృద్ధి కార్యక్రమం చాలాగొప్పదని తెలిపారు.
విద్యార్థులందరూ వేదవిద్య పూర్తయ్యాక ధర్మానికి కార్యకర్తలుగా పనిచేసి సంస్కృత భాషను ప్రచారం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పా సుబ్రమణ్యఅవధాని, టిటిడి ఎస్టేట్ అధికారిణి విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుపై ఎమ్మెల్యేల ఫోకస్

**- 26నుంచి టిడిపి సభ్యత్వ నమోదు - తెలుగుతమ్ముళ్లకు సిఎం చంద్రబాబు బంఫర్ ఆఫర్ - బీమా రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంపు - జిల్లాలో విస్తృత స్థాయి సమావేశాలకు శ్రీకారం**

**ఒంగోలు, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం, అధిక స్థానాలు అత్యధిక మెజార్టీతో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో తమకు తిరుగు లేదన్నట్లుగా ఉన్న టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు పార్టీని క్షేత్ర స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపించి బలమైన పార్టీగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇందులో భాగంగానే ఈనెల 26వ తేదీ నుంచి సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు సూచించారు. అడక్ కమిటీ వేసి జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు చేపట్టడం బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను నియమించడం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని సీఎం చంద్రబాబు ఇప్పటికే భరోసా ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రకాశం జిల్లాలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రెండు నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు సభ్యత్వ నమోదుపై దృష్టి సారించారు. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి కార్యకర్తకు కూడా సభ్యత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఆయా నియోజకవర్గాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డివిజన్లు, మండలాలు, గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులతో సమావేశమై నమోదుకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఇప్పుడు పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చూపించే అవకాశం ఉంటుందని అధినేత చంద్రబాబు సూచించడంతో ఎమ్మెల్యేలు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన నియోజకవర్గాల్లో టీడీపీ శ్రేణులకు సరైన గుర్తింపు లేకుండా పోయిందని కొందరు వాపోతున్నారు. పదవులు లేకపోతే గుర్తింపు ఇవ్వడం లేదని పలు నియోజకవర్గాల్లో కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాధారణ సభ్యత్వ రుసుం ఎప్పటిలానే వంద రూపాయలుగా నిర్ణయించారు. ఈ ఏడాది నుంచి కొత్తగా జీవిత కాల సభ్యత్వం ఇవ్వనున్నారు. నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగాచేపట్టాలని చంద్రబాబు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు సూచించారు. సభ్యత్వ నమోదులో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు భీమా నదుపాయం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. టీడీపీ సభ్యులకు భీమా గతంలో రూ.2లక్షలు ఉండేది, ప్రస్తుతం రూ.5లక్షలకు పెంచుతూ టీడీపీ అధినేత నిర్ణయంతీసుకున్నారు.

# తహసీల్దార్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్



తహసిల్దార్ వీరవసంతరావ్

**అనంతసాగరం,అక్టోబర్23ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వీరవసంతరావ్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సస్పెండ్ చేశారు. పొదలకూరులో 2023 జూన్ 14నుంచి 2024 జూన్ 5వరకు తహసిల్దార్ విధులు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం అనంతసాగరం మండలానికి బదిలీపై వచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పొదలకూరు మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆయన తోడేరుకు పక్కనే ఉండే మరుపూరులో నకిలీ పట్టాలు సృష్టించి గ్రామంలో లేనివారిపేరుతో భూములు నమోదు, ఆదాయపన్ను కట్టేవారిని, భూస్వాములు, కోటీశ్వరులకు ప్రభుత్వ భూములను కట్టపెట్టారని, ఇదే తరహాలో పలికల్లులో 40ఎకరాలు, ప్రభుగిరిపట్నంలో 28ఎకరాలకు దొంగపట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొండపోరంబోకు, వాగుపోరంబోకు, మేత పోరంబోకుతో సహా ఏ ప్రభుత్వ భూములను వదలిపెట్టని ఓ బడా నేత అండదండలతో ఇష్టానుసారంగా దాదాపు వెయ్యి ఎకరాల పట్టాలని పంపిణీ చేసినట్లు ఆరోపణలున్నాయి. క్షేత్ర స్థాయి విచారణ సందర్భంగా రికార్డులను పరిశీలించే క్రమంలో అన్ని విషయాలు బయటకు వచ్చాయి.

# బద్వేల్‌లో యువకుడి దుర్మార్గానికి బలైన బాలిక కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన సిఎం

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో ప్రాణాలు విడిచిన ఇంటర్ విద్యార్థిని. విద్యార్థిని కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటామని ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి . ఇప్పటికే నిందితుడిని అరెస్టు చేశారని అత్యంత కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చిన సీఎం. నిందితుడికి త్వరగా శిక్ష పడేలా చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారన జరుపుతామని తెలిపిన సీఎం . అత్యంత కఠిన శిక్ష పడేలా చేస్తామని బాధిత కుటుంబానికి సీఎం హామీ. బాదిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికం సాయంతో పాటు

బాలిక సోదరుడి చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపిన సీఎం. బాలిక తల్లికి ఉపాధి కల్పించే విధంగా తగు ఏర్పాటుల చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# 25న ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా

## బిజెపి ఎమ్మెల్యేలతో కలిసి బాధితులకు భరోసా ఇచ్చిన ఈటల

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 23 ప్రభాతవార్త:** మూసి ప్రక్షాళన పేరిట రాష్ట్ర మంత్రులు సియోల్, న్యూయార్క్ దేశాలలో తిరగడం కాదని మూసి నదికి ఇరువైపులా తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకోవాలని మల్కాజ్‌గిరి పార్ల మెంటు సభ్యుడు ఈటల రాజేందర్ సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట, చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసి పరివాహక ప్రాంతంలో బుధవారం రాత్రి ఈటెల రాజేందర్ బిజెపి ఎమ్మెల్యేలు, బిజెపి నాయకులతో కలిసి బాధితులను కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ బాధితులకు అండగా నిలుస్తుందని స్థానిక కార్పొరేటర్లు నిత్యం మీకు తోడుగా ఉంటారని అన్నారు. ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలతో పేద ప్రజల జీవితాలు మట్టిలో కలిసిపోయే విధంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇండ్లు కట్టించాల్సింది పోయి ఉన్న ఇండ్లను కూల్చివేయడమేనా రేవంత్‌రెడ్డి పాలన అని ప్రశ్నించారు. మూసి ప్రక్షాళన కోసం రూ.141 కోట్లు ఖర్చు అవుతుందని, డిపిఆర్ కోసం 18 నెలలు పడుతుందని ప్రకటిస్తున్న ముఖ్యమంత్రి ప్రజలకు సరైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ఈనెల 25వ తేదీన మూసి ప్రాంత బాధితులతో కలిసి ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర బిజెపి ప్రజా ప్రతినిధులతో కలిసి ర్యాలీ ధర్నా నిర్వహిస్తామని అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజా ఉద్యమానికి దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాకేష్‌రెడ్డి, హరీష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, నరసింహగుప్తా, బద్దం ప్రేమ్‌మహేష్‌రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు వినోద్‌యాదవ్, మంచి రాజేష్ పాల్గొన్నారు.



# గాంధీభవన్‌లో ముఖాముఖికి 328 విన్నపాలు

## పోలీసు అభ్యర్థుల సమస్య పరిష్కారానికి సిఎస్‌తో సమావేశం: మంత్రి శ్రీధర్‌బాబు



బుధవారం గాంధీభవన్ మంత్రుల ముఖాముఖిలో ప్రజల నుంచి విన్నపాలు స్వీకరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** పోలీసు అభ్యర్థులకు జివో 46 కారణంగా ఏరకమైన నష్టం జరుగుతుందో వాటి పరిష్కారంకు సాధ్యా సాధ్యాలు ఏంటో అనే అంశంపై సిఎస్‌తో సమావేశం ఏర్పాటు చేయిస్తానని బాధితులు వారి సమస్యలను చెప్పుకోవచ్చని రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామి ఇచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. శ్రీధర్ బాబుతో ముఖాముఖి కార్యక్రమం ఉందని తెలిసి పెద్ద ఎత్తున ప్రజలు గాంధీ భవన్‌కు వచ్చారు. ఆయనకు 328విన్నపాలు సందర్శకుల నుంచి వచ్చాయి. పోలీసు అభ్యర్థులతో వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మీకు సిఎస్‌తో అపాయింట్‌మెంట్ ఇప్పిస్తా మీకు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్దితో ఉందని అనితెలిపారు. వికలాంగులు, విఆర్ఎస్, డిఎస్‌సి, అభ్యర్థులు, తదితర సంఘాల ప్రతినిధులు మంత్రి శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తులు అందజేశారు.తమ సమస్యలను మంత్రికి విన్న వించుకేందుకు వినతులు అందించేందుకు గాంధీ భవన్‌కు భారీగా చేరుకున్నారు.ఈనెల 26న రాష్ట్ర సిఎస్‌తో అత్యవసరభేటికి హామి ఇచ్చారు.సిఎస్ భేటికిరావాలని మంత్రి చెప్పారు. నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# అటవీ శాఖ సిబ్బందికి ప్రతి యేటా ప్రెసిడెన్షియల్ గ్యాలంటరీ అవార్డులు ఇవ్వాలి

## కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌కు మంత్రి కొండా సురేఖ లేఖ



**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అటవీ సిబ్బంది అందిస్తున్న నిరుపమానమైన సేవలను గుర్తిస్తూ వారికి ప్రతీ ఏడాది ప్రసిడెన్షియల్ గ్యాలంట్రీ అవార్డులు అందించాలని కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం ఆమె కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఆల్ ఇండియా రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్స్ ఫెడరేషన్ విన్నపాన్ని తెలుపుతూ అటవీ అధికారులకు ఈ అవార్డును అందించాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అవార్డు వారిలో నైతిక స్థైర్యాన్ని పెంచడంతో పాటు ఇతర యూనిఫామ్ సర్వీసు ఉద్యోగులతో సమానంగా వారికి గుర్తింపు లభించినట్లు అవుతుందన్నారు. అటవీ ఉద్యోగులకు ప్రెసిడెన్షియల్ గ్యాలంట్రీ అవార్డును అందించే దిశగా చర్యలు చేపట్టి అడవులు, వన్యప్రాణుల సంరక్షణకై విలువైన సేవలు అందిస్తున్న వారిని ప్రోత్సహించాలని కోరారు. అటవీ శాఖ సిబ్బందికి అవార్డులను అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదించారు. విధి నిర్వహణలో భాగంగా అటవీ సిబ్బంది ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొంటారనీ, వన్యప్రాణులు, స్మగ్లర్ల నుంచి వీరి ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుం దన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోలీసులకు రాష్ట్ర స్థాయిలో సేవా పతకాలు అందిస్తున్న మాదిరిగానే అటవీ సేవా పతకాలు అందించాలని కోరారు. అలాగే, అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ఉత్తమ సేవలు అందించే వారికి ఇంతకు పూర్వం అందించిన వన సంరక్షణ సేవా పతకాలు తిరిగి పునరుద్ధరించాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ కేంద్ర మంత్రికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం ఉత్పత్తిలో అగ్ర స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. 2023-24 వ్యవ సాయ సీజనులో వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 168.74 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసింది. దీంతో దేశంలోనే టాప్ పొజి షన్‌కు చేరింది. కేంరద వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ 2023-24 వ్యవసాయ సంవత్సరానికి గాను ధాన్యం ఉత్పత్తి తుది అంచనాలను విడుదల చేసింది. 159.9 లక్షల టన్నులతో ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలోను, 156.87 లక్షల టన్నులతో పశ్చిమబెంగాల్ మూడో స్థానంలో నిలిచాయి. పంజాబ్ 143.56 లక్షల టన్నులతో నాల్గవ స్థానంలో, 97.03 లక్షల టన్నులతో ఛత్తీస్‌ఘడ్ 5వ స్థానంలో నిలిచాయి.

# రోడ్డెక్కిన స్పెషల్ పోలీసు కానిస్టేబుళ్ల కుటుంబీకులపై ఉన్నతాధికారుల ఆగ్రహం

## అన్నెపర్తి బెటాలియన్‌లో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు నలుగురు కానిస్టేబుళ్లపై వేటు

## మామనూర్ జవాన్లపై చర్యలకు రంగం సిద్ధం?

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తమ డిమాండ్ల సాధనకు రోడ్డెక్కిన తెలంగాణ స్పెషల్ పోలీసు కానిస్టేబుళ్ల కుటుంబీకుల వ్యవహారంపై ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయసాగారు. వారం రోజుల వ్యవధిలో మొదట వరంగల్ జిల్లాలోని మామనూర్‌లో గల నాలుగవ బెటాలియన్, ఆ తరువాత నల్లగొండ పట్టణం లో గల అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో కానిస్టేబుళ్ల కుటుంబీకులు తమ సమస్యలు పరిష్కరించాలని రహదారులపై ధర్నాకు దిగడం సంచలనం రేపింది. అన్నెపర్తిలో ఈ నెల 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం రోజున కానిస్టేబుళ్ల కుటుంబీకులు ఏకంగా నార్కెట్‌పల్లి, అద్దంకి రహదారిని కొంతసేపు దిగ్బంధించడంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా ఆటంకం కలిగింది. అయితే స్థానిక పోలీసులు, బెటాలియన్ అధికారులు ఆందోళన చేస్తున్న కానిస్టేబుళ్ల కుటుంబీకులకు నచ్చ చెప్పి వారిని సముదాయించడంతో కొంతసేపటి తరువాత వారు శాంతించారు. ఈ క్రమంలో ఇదంతా పథకం ప్రకారం జరిగిందని నిర్ధారణకు వచ్చిన ఉన్నతాధికారు లు అన్నెపర్తి బెటాలియన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, నర్సింగ్ నాయక్, కానిస్టేబుళ్లు వినోద్, సురేష్ నాగరాజు, అష్రఫ్‌లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా కలిసికట్టుగా తమ కుటుంబ సభ్యులతో పాటు మరికొందరితో కలిసి రోడ్డుపై ధర్నాకు దిగారని, క్రమశిక్షణ కలిగిన పోలీసు శాఖలో ఇలాంటివి ఉపేక్షించమని ఉన్నతాధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా ఇదే ఘటనకు సంబంధించి మామనూర్ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుళ్లపైనా చర్యలు తీసుకునే oదుకు ఉన్నతాధికారులు రంగం సిద్దం చేసినట్లు తెలిసింది, దీనికి సంబంధించి ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే వీలుందని సమాచారం. మామానూర్, అన్నె పర్తి బెటాలియన్లలో కానిస్టేబుళ్ల కుటుంబీకులు ఆందోళనకు దిగినట్లు ఇత బెటాలియన్లలో కూడా ఎవరైనా ఆందోళనకు దిగకముందే మొదటగా ధర్నాకు దిగిన అన్నెపర్తి బెటాలియన్ జవాన్లపై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఇలా చేయడం వల్ల మిగతాచోట్ల దిక్కార స్వరం వినిపించకుండా చేయవచ్చని వారు భావిస్తున్నట్లు తెలిసింది.

# కులాలు, మతాలతో బిఆర్ఎస్, బిజెపి రాజకీయాలు

## తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనీల్



**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** కులాన్ని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్, మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయాలు చేస్తాయని తెలంగాణ ఖనిజాబి. వృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనీల్ ఆరోపిచారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలకు అధికారం కోల్పోయిన తరువాత మతిభ్రమించింది అని ఆయన విమర్శించారు. అంబెద్కర్ విగ్రహం వద్ద గోడ కట్టలేదు కేవలం బ్యూటిఫికేషన్ మాత్రమే చేస్తున్నారని ఆయన తెలిపారు. సరిత అనే అమ్మాయి సోషల్ మీడియాలో బంధి అయిన బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహం అని సామాజిక మాధ్యమాల్లో పెట్టిందని ఆయన అన్నారు.పార్లమెంట్ బిల్డింగ్‌లాగా అంబేద్కర్ విగ్రహం ముందు చేయాలని జిహెచ్ఎంసి భావిస్తున్నదని సుందరీకరణలో భాగంగా చేస్తున్నారని ఆయన అన్నారు. కెటిఆర్ పక్కన ఉన్న దొంగలు ఆ విగ్రహం ముందున్న గోడలు పగలగొట్టారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళితులను మోసం చేసిందని కెటిఆర్ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టాలని డిజిని కలుస్తామని తెలిపారు. అంబెద్కర్ విగ్రహం కూలగొట్టాలని కెటిఆర్ అనుచరులు కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు.ఎస్సీ కార్పొరేష్ ఛైర్మన్ మాట్లాడుతూ పంజాగుట్ట చౌరస్తాలో అంబెద్కర్ విగ్రహం దంపింగ్ యార్డులో పడేశారని ఆరోపించారు. ఎంగిలి మెతుకులకు ఆశపడే క్రిశాంక్ ఏదీపడితే అది మాట్లాడుతున్నాడని బాబా సాహెబ్ అంబెద్కర్ విషయంలో ఏం చేసినా ఊర్కొమని హెచ్చరించారు. దళితసంఘాలను కెటిఆర్ రెచ్చగొడుతున్నారని వారిపై కఠినంగా పోలీసులు వ్యవహరించాలని కోరారు. పదిసంవత్సరాలు అధికారంలో ఉండి దళితులకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు.కెసిఆర్ అంబెద్కర్‌కు ఒక్కసారి కూడా దండవేయలేదని మరియమ్మ, రంగయ్య లాంటి వాళ్ళను విపరీతంగా కొట్టారని అన్నారు. అంబెద్కర్ విగ్రహం చుట్టు ఉన్న సీకులు కుచ్చి డ్రెస్‌లు బిఆర్ఎస్‌వి చిరిగినాయని ఆయన తెలిపారు.

# హామీల అమలులో జాప్యమొద్దు

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం తీర్మానం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకి ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేయొద్దని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచించింది. రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని బుధవారం జరిగిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం తీర్మానం చేసిందని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఏ విజయరాఘవన్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకి ముందు ప్రజా సమస్యల పరిష్కారానికి మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు పర్చడంలో జాప్యం చేస్తోందని.. ముఖ్యంగా 49 కేంద్రాల్లో ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించకుండా, పేదల ఇండ్లను పడగొట్టి వారిపై అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. ప్రజా పాలన అంటూనే.. ప్రజలపై నిర్బంధాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. మూసీ పునరుజ్జీవం పేరుతో నదికి ఆనుకుని ఉన్న ఇండ్లను తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలను సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు రాష్ట్ర కమిటీ తీర్మానం చేసిందని తమ్మినేని తెలిపారు. రివర్‌బెడ్‌లో ఇండ్లు నిర్మించుకున్న వారికి ప్రత్యామ్నాం చూపాలని డిమాండ్ చేశారు. మొదట నిర్ణయించిన అలైన్‌మెంట్ ప్రకారమే రీజినల్ రింగ్‌రోడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు మూడురెట్లు పెంచి భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. స్కీమ్ వర్కర్లకు, గ్రామపంచాయతీ, మున్సిపల్, మెడికల్, హెల్త్ కాంట్రాక్ట్ కార్మికుల బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీని అర్హులైనవారందరికీ అమలు చేయాలని, ప్రస్తుతం 42 లక్షల మంది బాకీపడి ఉండగా.. 22 లక్షల మందికే రూ. 18వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. మిగిలిన 20 లక్షల మంది రైతులరుణమాఫీ చేయాలని తీర్మానం చేసినటు తెలిపారు. గ్రూప్-1అభ్యర్థులకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థులపై పెట్టిన కేసులను ఉపసం హరించుకోవాలని తీర్మానంచేసినట్టు తెలిపారు.

# సరిహద్దుల్లో శాంతి,సుస్థిరతలకు కట్టుబడి ఉన్నాం

## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోడీ

## ఇరుదేశాధినేతల మధ్య ఐదేళ్ల తర్వాత ద్వైపాక్షిక భేటీ



**కాజన్(రష్యా), అక్టోబరు 23:** గాల్వన్ లోయలో ఘర్షణల తర్వాత ఉభయదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో ఐదేళ్ల తర్వాత జరిగిన భారత్‌చైనా అధినేతల భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరత, ప్రగతిపూర్వక వాతావరణం కోసమే భారత్ నిరంతరం కృషిచేస్తుందని, నేడు జరిగిన ద్వైపాక్షిక భేటీ కేవలం మన దేశాలకోసమే కాకుండాప్రపంచ శాంతి, శ్రేయస్సుకోసం కూడా అని ప్రధానిమోడీ సందర్భంగా జిన్‌పింగ్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. గడచిన నాలుగేళ్లుగా సరిహ ద్దుల్లో నెలకొన్న పరిస్థితులపై ఒప్పందానికి రావడం మంచిపరిణామం అని సరిహద్దుల్లో శాంతి, సుస్థిర వాతావరణం నెలకొనడం రెం డుదేశాల పరస్పర నమ్మకాన్ని పెంచుతుందని అన్నారు. ఇరుదేశాలుపరస్పరం గౌరవించు కోవాలని, సున్నిత అంశాలను పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకుందామని మోడీ పిలుపునిచ్చారు. ఈ ద్వైపాక్షిక చర్చలతోనే వాటికి శ్రీకారం చుట్టాలని సూచించారు. విశాలధృక్పథం తో మన చర్చలు నిర్మాణాత్మక మార్గంలో కొనసాగాలనే ఆకాంక్షిస్తున్నట్లు జిన్‌పింగ్‌కు భారత ప్రధాని మోడీ స్పష్టంచేసారు. ప్రతిగా జిన్‌పింగ్ సైతం భారత ప్రధానిని ప్రశంసలతో ముంచెత్తారు. చైనా, భారత్ రెండుదేశాల్లోనూ ప్రాచీన నాగరికతలు పరిఢవిల్లుతున్నాయని, రెండుదేశాలు కూడా భారీగా అభివృద్ధిచెందుతున్న దేశాలని, గ్లోబల్ సౌత్ కూటమికి అత్యంత కీలక దేశాలని గుర్తుచేసారు. ద్వైపాక్షిక సంబంధాలు సవ్యదిశలో కొనసాగేందుకు ఈభేటీ తోడ్పడుతుందని రెండుదేశాల శ్రేయస్సుకోసం జరుగుతున్న ఈ భేటీపై ఇపుడు ప్రపంచ దేశాలన్నీ ఎంతో ఆసక్తిచూపిస్తున్నాయని జిన్‌పింగ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. పరస్పర సహకారం, సమాచార మార్పిడి అవసరమని, మనమధ్య అభిప్రాయబేధాలు, కుదరని ఒప్పందాలను చర్చలతోనే శాంతియుతంగాపరిష్కరించు కుంటామని చెప్పారు. అభివృద్ధి కారకంగా మన బంధం కొనసాగాలని జిన్‌పింగ్ ఆకాంక్షించారు. అంతర్జాతీయబాధ్యతలు కూడా మన రెండుదేశాలపై ఉన్నాయని, అభివృద్ధిచెందుతున్న దేశాల సమైక్యత, బలం కూడా ఈ భేటీద్వారా స్పష్టంవ అవుతుందని అన్నారు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో చైనా అధ్యక్షుడుజిన్‌పింగ్; ప్రధాని మోడీల భేటీకి ఈసారి ప్రాధాన్యత చేకూరింది. గతంలో జి20 సదస్సు సందర్భంగా ఇండో నేసియా నగరం బాలిలో 2022 నవంబరులో ఇరువురునేతలు భేటీ అయ్యారు. ఆ తర్వాత గత ఏడాది ఆగస్టులో దక్షిణాఫ్రికాలోని జోహాన్స్ బర్గ్‌లో జరిగిన బ్రిక్స్‌సదస్సులో కూడా రెండుదేశాల అధినేతలు భేటీ అయి వాణిజ్యం, ఆర్థికరంగం, ఇతర కీలక అంశాలపై చర్చలుజరిపారు. నాలుగేళ్లుగా రెండు దేశాలమధ్య నేరుగా విమానసర్వీసులు లేవు. చైనా సాంకేతిక వేత్తలకు వీసాలపై కూడా ఆంక్షలు ఉన్నాయి. పలుదశల్లో సమీక్షించిన తర్వాతనే వీసాలు మంజూర య్యాయి. పెట్టుబడులు కూడా చైనా కంపెనీల నుంచి వచ్చేవాటిని బహుముఖంగా పరిశీలించిన తర్వాత మాత్రమే క్లియరెన్స్ ఇచ్చిన సందర్భా లున్నాయి. ఇపుడు కొత్తగా జరిగిన ద్వైపాక్షిక భేటీతో వాణిజ్యం, ఆర్థికరంగాల్లో ఉన్న పరిమితులు తొలగిపోతాయని రెండుదేశాల అధినేతలు స్పష్టంచేస్తున్నారు.

24-10Pg5.qxd:24-10Pg5.qxd 1/1/02 6:49 AM Page 1



# అసలు చట్టాలు అమలవుతున్నాయా?





## ఉన్నచట్టాలను నీరుగార్చారు...జరిమానాతో సరా!

### హర్యానా, పంజాబ్‌లపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశరాజధాని ఢిల్లీలో పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణం పొరుగు రాష్ట్రాలు వరిదుబ్బులు మండించడమేనని సుప్రీంకోర్టు మండిపడింది. ఢిల్లీనగరంలో వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరటానికి గల కారణాల్లో ఇదొకటని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. దేశ రాజధాని సరిహద్దుల్లో ఉన్న పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ఈ వరిదుబ్బుల మంటల కట్టడికి ఏం చర్యలు తీసుకున్నారని సుప్రీంకోర్టు ధనుమాడింది. రాజధానిలో వాయు ప్రమాణాల సూచీ పడిపోయిందని, అత్యంత హీన దశకు చేరిందని గుర్తులేదా అని మండిపడింది. దీనివల్లనే శ్వాసకోశవ్యాధులు ఎక్కువ సోకుతున్నాయని, అయినా పాలకులుకు ఎంత మాత్రం పట్టదా అని చురకలువేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అమానుల్లా, జస్టిస్ ఎజి మశీహ్‌లు కంటితుడుపు చర్యలు ఎంత మాత్రం అంగీకరించబోమని పంజాబ్ హర్యానా ప్రభుత్వాలు ముందు ఈ కళ్లాల్లో మంటలను కట్టడిచేయాలని, రైతులు వ్యవసాయ చెత్తను మండిస్తున్నారని, దీనివల్ల గాలిలో విషకారకాలు ఎక్కువవుతున్నాయని, కొంతమంది రైతుల సంక్షేమంకోసం మీరు విధివిధానాలనే మార్చేసారా అని బెంచ్ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం కూడా పసలేని పర్యావరణ పరిరక్షణ చట్టాలతో కొనసాగుతోందని, ఈ చట్టాలు కాలుష్యం నియంత్రణకు మాత్రమేనని, 2021లో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ చట్టం అమలుకు వచ్చినా అందుకు సంబంధించి అమలుకోసం పాలనాపరమైన యంత్రాంగాన్ని సమకూర్చలేదని ప్రశ్నించింది. పర్యావరణ పరిరక్షణ చట్టంలోని 15వ సెక్షన్ చట్టాలను అతిక్రమిస్తే పెనాల్టీలు వేయవచ్చని, ఈ విధానాన్ని కూడా ఇప్పటివరకూ అమలుచేయలేదని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ సెక్షన్‌ను పది రోజుల్లోనే పూర్తిస్థాయిలో అమలుకు తీసుకువస్తామని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటి అన్నారు. సుప్రీం ఎక్కువ ప్రశ్నలు పంజాబ్‌పైనే సంధించింది. జస్టిస్ ఓకా మాట్లాడుతూ 44 మందిని ప్రాసిక్యూట్‌చేసారని, మీ అడ్వకేట్ జనరల్ ఏమీ జరగలేదని చెపుతున్నారని, ఒక్క ప్రాసిక్యూషన్ కూడా జరగలేదని పంజాబ్‌తరపు న్యాయవాది అభిషేక్ సింగ్వని ప్రశ్నించారు. 11 లక్షల రూపాయలు జరిమానాల రూపంలో వసూలుచేసామని, 417 మంది వరిదుబ్బులు మండించి చట్టాన్ని అతిక్రమించారని చెప్పగా కేవలం నామమాత్రపు వసూళ్లు మాత్రమే చేసారని మండిపడింది.

మీరు కేవలం నామమాత్రపు జరిమానా మాత్రమే విధించారని, జరిమానాలు కూడా 2500 నుంచి ఐదువేలకు పైబడి ఉండాలన్నారు. 684 మంది ఉల్లంఘనులు ఉన్నప్పటికీ ఎలాంటిజరిమానాలు విధించలేదన్నారు. పంజాబ్‌ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వరిచెత్తను కొన్ని చోట్లమాత్రమే మండిస్తున్నారని, అయినా కూడా ఎందుకు ఫైన్ వేయలేదని ఆయన్ను ప్రశ్నించింది. ఇక హర్యానా ప్రభుత్వం అయితే 2021 జూన్‌నుంచి ఒక్కరినికూడా ప్రాసిక్యూట్‌చేయలేదని, ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌కమిషన్ ప్రాసిక్యూట్‌చేయాలని ఆదేశించినా ఇప్పటివరకూ జరగలేదన్నారు. అయితే హర్యానా ప్రభుత్వం మాత్రం 655 కేసులునమోదుచేసామని, అంతకుముందు ఏడాది అయితే పదివేలకుపైగా కేసులు నమోదయ్యాయని, రానురాను వరిచెత్తను మండించడం కట్టడిచేయగలిగామన్నారు.

400 చోట్ల కాల్చారని, 32 పోలీస్ కేసులు దాఖలుచేసామన్నారు. రెండుకోట్లకుపైగా జరిమానాలరూపంలో వసూలుచేసినట్లు తెలిపారు. ఇది కేవలం పొగమంచు వాష్ వంటిదేనని, కఠినమైన విధివిధానాలను మీరు నీరుగార్చారని కొందరిని అరెస్టుచేసారని, మరికొందరికి కేవలం జరిమానాతో సరిపెట్టారని ఈవిధానాన్ని సందేహించాల్సిందేనని అన్నారు. అసలు పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ఈచట్టాలు అమలుకు ఆసక్తి చూపుతున్నాయా అని ధనుమాడింది. ఎయిర్ క్వాలిటీమిషన్ అధికారులను కూడా సుప్రీంకోర్టు హెచ్చరించింది. అలాగే పర్యావరణ పరిరక్షణ కమిటీపైనా చురకలు వేసింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లలో శీతాకాలం వచ్చిందంటే వాయు నాణ్యత మరింతపడిపోతుందని, శ్వాసకోసవ్యాధులు కూడా పెరుగుతాయని హెచ్చరించింది.



బుధవారం న్యూఢిల్లీలో భారత్ బ్రాండ్ పప్పుల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

# బోగస్ కోర్టు, నకిలీ న్యాయమూర్తి

## గుజరాత్‌లో బట్టబయలుచేసిన పోలీసులు






**అహ్మదాబాద్, అక్టోబరు 23:** గుజరాత్‌లోని గాంధీనగర్ ప్రాంతంలోజరిగిన భూ వ్యవహారాలకు సంబంధించి కేసులు దాఖలు కావడం, తానే ఒకజడ్జిగా నమ్మించి బోగస్ కోర్టులు ఏర్పాటుచేసుకుని 2019 నుంచి యధేచ్ఛగా తీర్పులు చెపుతుండటాన్ని పోలీసులు వెలికితీసారు. ఇదొక పెద్ద మాఫియా రాకెట్‌గా నడుస్తున్నట్లు కూడా గుర్తించారు. నిందితుడు అనేకమందిని ఇదేనిజమైన కోర్టు అని కూడా నమ్మించగలిగాడని పోలీసులు తెలిపారు. ఈ నకిలీకోర్టు వెనుక మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ అనే వ్యక్తి మాస్టర్‌మైండ్‌గా పనిచేసాడని, తనక్లయింట్లకు సానుకూలంగా అన్ని తీర్పులు వెలువరించడాని, తానే సొంతంగా ఏర్పాటు చేసిన నకిలీ కోర్టులో వీటన్నింటినీ పాస్‌చేసినట్లు తేలింది. నిజమైన కోర్టు హాలు తరహాలోనే ఒక బోగస్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసాడు. ఏళ్ల తరబడి ఈ నకిలీకోర్టును ఎవ్వరూ కూడా గుర్తించలేదు. 2019 నుంచి బోగస్ కోర్టు యధేచ్ఛగా పనిచేస్తోంది. భారీ ఫీజులను వారినుంచి వసూలుచేయడంతోపాటు వారికి అనుకూలంగా తీర్పులుచెప్పి అధికారులనుంచి తమకు అనుకూలంగా మార్పులుచేసుకోవచ్చని చెప్పేవాడు. జడ్జి అవతారం ఎత్తిన ఈ క్రిస్టియన్ వ్యక్తిగత లాభం కోసం న్యాయవ్యవస్థనే వాడుకున్నట్లు గుజరాత్‌పోలీసులు గుర్తించారు. క్రిస్టియన్ సహచరులందరూ కోర్టు సిబ్బందిగా పోజులిస్తూ క్లయిట్లను మోసగించేవారు. గాంధీనగర్‌లో ఈ మాక్ కోర్టురూమ్ పనిచేసేది. 2019లో క్రిస్టియన్ తన క్లయింట్‌కోసం ఒక ఉత్తర్వులు జారీచేసాడు. జిల్లా కలెక్టర్‌పరిధిలో ఉన్న ఒక ప్రభుత్వ భూమికి సంబంధించిన ఉత్తర్వును జారీచేసాడు. దీన్ని ఆసరాగాచేసుకుని రెవెన్యూ రికార్డులను తన పేరిటమార్చుకోడానికి భూయజమాని ప్రయత్నించాడు. పాల్డి ప్రాంతంలోని భూమిమార్పిడి వ్యవహారంలో ఈ నిజాలు వెలుగు లోకి వచ్చాయి.

ఆర్బిట్రేషన్, కన్సిలియేషన్ చట్టం కింద ఏ కోర్టు కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీచేయదని అధికారులు గుర్తించారు. క్రిస్టియన్ తన క్లయిట్‌కు మాత్రం ప్రభుత్వం తనను అధికారిక ఆర్బిట్రేటర్‌గా నియమించిందని చెప్పాడు. క్రిస్టియన్ ఉత్తర్వులు అమలుచేసేందుకు మరొక లాయర్ సిటీ సివిల్‌కోర్టులో అప్పీలు దాఖలుచేసాడు. దీనికి క్రిస్టియన్ జారీచేసిన ఉత్తర్వులను జత చేసాడు. కోర్టు రిజిస్ట్రార్ హార్థిక్ దేశాయి అన్ని పరిశీలించి క్రిస్టియన్ మధ్యవర్తికానేకాదని, ఆ ట్రిబ్యునల్ బోగస్ అని తేల్చారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుతోనే కరంజ్‌పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.

ఐపిసి 170, 419కింద కేసులునమోదుచేసి అరెస్టుచేసారు. న్యాయవ్యవస్థనే తప్పుదారి పట్టించేవిధంగా తన వ్యక్తిగత లాభాపేక్షకోసం న్యాయమూర్తి అవతారం ఎత్తాడని పోలీసులు తమ ఛార్జిషీటులో పేర్కొన్నారు. 2015లోనే మణినగర్‌పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు దర్యాప్తుచేసి మొత్తం కొలిక్కి తెచ్చారు.



## సంపన్నుల జాబితాలో

# మరోసారి ట్రంప్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** మరో రెండువారాల్లో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నుంచి డొనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ పార్టీనుంచి కమలా హారిస్‌లు బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత సంపన్నుల జాబితాలో ట్రంప్ మరోసారి చోటు సంపాదించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ సూచీ ప్రకారం ప్రపంచంలోని 500 మంది సంపన్నుల జాబితాలో ట్రంప్ 481వ స్థానంలో ఉన్నారు. సెప్టెంబర్ చివరిలో ట్రంప్ మీడియా, టెక్నాలజీ గ్రూప్‌లోని ట్రూత్ సోషల్ మీడియా షేర్లు మూడు రెట్లు పెరిగాయి. దీంతో ఆయన సంపద 6.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. నవంబర్ 5న అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇక, ఈ ఎన్నికల్లో కమలాహారిస్‌కు గెలిచే అవకాశాలు ఎక్కువగాఉన్నట్లు పలుసర్వేలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు ట్రంప్‌కుసైతం గెలిచే అవకాశం ఉన్నట్లు పలువురువిశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బిష్ణోయ్‌తెగ మొత్తం లారెన్స్‌కే మద్దతు

## సోదరుడు రమేష్ బిష్ణోయ్ వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** సుదీర్ఘకాలంగా అనేక క్రిమినల్‌కేసులు నమోదయి జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్‌కి ఆతని కుటుంబం పూర్తి మద్దతుప్రకటించింది. మేమంతా లారెన్స్ వైపే నిలుస్తామని, ఆతనికి అండగా నిలుస్తామని ప్రకటించింది. అంతేకాకుంబా బిష్ణోయ్ కులానికి చెందిన ప్రతి ఒక్కరు కూడా ఆతనికి మద్దతివ్వడమేకాకుండా కృష్ణజింకలు కాపాడేందుకు అవసరమైతే ప్రాణత్యాగంచేస్తామన్నారు. ఆతని సోదరుడు రమేష్ బిష్ణోయ్ మాట్లాడుతూ నటుడు సల్మాన్‌ఖాన్ వెంటనే తమ కులానికి క్షమాపణలు చెప్పాలని, కృష్ణజింకల వేటకు సంబంధించి సల్మాన్ తప్పించుకోలేరని అన్నాడు. ఆతని కుటుంబం మా మతానికి చెందిన సెంటిమెంట్స్‌తో ఆటలాడుకుంటున్నదని, ఆతడు క్షమాపణలు చెప్పకపోతే చట్టం తనపని చేసుకుపోతుందని రమేష్ అన్నాడు. 2015నుంచి లారెన్స్ బిష్ణోయ్ జైలులోనే ఉంటున్నాడు. కోర్టులోనే 2018లో తాను బాలివుడ్‌నటుడిని హత్యచేస్తానని, తమ కుల సెంటిమెంట్లను దెబ్బతీసాడని ప్రకటించాడు. అందుకు తగినట్లుగానే సల్మాన్‌ఖాన్ కూడా ఇటీవలికాలంలో అనేక హెచ్చరికలు కూడా అందుకున్నాడు. బిష్ణోయ్‌గ్యాంగ్‌సభ్యులు రెక్కీలు కూడా నిర్వహించడంతో సల్మాన్ ఫామ్‌హౌస్, అపార్టుమెంట్‌వద్ద సెక్యూరిటీని పెంచారు. బిష్ణోయ్ కులానికి చెందిన ప్రతి ఒక్కరు సల్మాన్‌పై ఆగ్రహంతో ఉన్నారని, తమ ఆరాధ్య దైవం అయిన కృష్ణజింకలను కాపాడుకునేందుకు త్యాగాలకు సైతం వెనుకాడరని చెప్పారు. జంతువులు, వృక్షాలను తమ సొసైటీ ఎంతో ఆరాధిస్తుందని, తమ వంశీకులు 363 మంది వక్షపరిరక్షణకు ప్రాణాలను త్యాగాలుచేసారన్నారు. సల్మాన్‌ఖాన్ కృష్ణజింకను చంపిన సమయంలో బిష్ణోయ్ తెగ రక్తం కుతకుతలాడిందని అన్నారు. నిర్ణయం కోర్టుకే వదిలిపెట్టామన్నారు.

ఈ అంశంలో మొత్తం బిష్ణోయ్ కులం లారెన్స్ వెంటే ఉంటుందన్నారు. సల్మాన్‌ఖాన్ గతంలో బిష్ణోయ్‌కులానికి సొమ్ములు ఆఫర్‌చేసినా తిరస్కరించామన్నారు. సల్మాన్‌ఖాన్ తండ్రి సలీమ్‌ఖాన్ ఇదంతా సొమ్ములకోసమే లారెన్స్ గ్యాంగ్‌చేస్తోందని ఆరోపించడాన్ని కూడా ఆతడు తప్పుపట్టాడు. సొమ్ములకోసమే అయితే మేం ఎప్పుడో తీసుకునేవారమని, మాకాళ్లవద్దకే వచ్చేదని రమేష్ బిష్ణోయ్ అన్నాడు. లారెన్స్ బిష్ణోయ్‌కుటుంబం సంపన్న కుటుంబమని, సొమ్ములకు దిగజారదని అన్నారు. లారెన్స్‌కు 110 ఎకరాలభూమి ఉందని, ఆతడికి భూస్వాములైన ఇద్దరు సోదరులున్నారని, సొమ్ములకోసమే అయితే ఈపనిచేసేవాడే కాదని అన్నారు. విద్యాపరంగా కూడా లారెన్స్ ప్రతిభ కలిగినవాడని, ఉపకార వేతనం కూడా ఉందని, రమేష్ చెప్పాడు. ఇప్పటికీ ఆతడు గ్యాంగ్‌స్టర్ అయ్యాడంటే నమ్మలేకుండా ఉన్నామన్నారు. గతంలో తాను ఆతడిని అబోహార్‌కోర్టులో కలిసామనని, కేవలం ఐదునిమిషాలే మాట్లాడానని ఈ మార్గం వీడాలని కోరానని, తనను కేసుల్లో ఇరికించారని, ఎవ్వరూ వినిపించుకోవడంలేదని చెప్పాడని రమేష్ బిష్ణోయ్ చెప్పాడు.

## మహారాష్ట్ర ఎన్సీపి అభ్యర్థుల

# మొదటి జాబితా విడుదల



**ముంబయి, అక్టోబరు 23:** త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) 38 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. పార్టీ అధినేత అజిత్ పవార్ అతడి కుటుంబానికి కంచుకోట అయిన బారామతి స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రకటించింది. భారతీయ జనతా పార్టీ, శివసేన ఎన్సీపిలతో కూడిన మహాయుతి కూటమి ఎన్నికల్లో పోటీ చేస్తోంది. కాగా శివసేన పార్టీ 45 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది.

ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కోప్రి, పచ్‌పఖాడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నట్లుగా పేర్కొంది. అయితే ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమిలో సీట్ల పంపకంపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబరు 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబరు 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది.

అయితే శివసేన, ఎన్సిపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపి ఏవో ప్రజలు తేల్చనున్నారు.

# గ్యాంగ్‌స్టర్ చోటా రాజన్‌కు బెయిల్ మంజూరు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 23:** ఒకప్పటి అండర్‌వరల్డ్ డాన్‌గా పేరొందిన చోటా రాజన్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2001లో హోటల్ యజమాని జయాశెట్టి హత్య కేసులో చోటా రాజన్ దోషిగా తేలడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఎంపిసివోసిఎ కోర్టు వెలువరించడంతో నాటినుంచి జైలుశిక్ష అనుభవిస్తున్నారు. తాజాగా ఆ శిక్షను రద్దు చేస్తూ బాంబే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. న్యాయమూర్తులు రేవతి మోహితేదేరే, పృథ్వీరాజ్ చవాన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ చోటారాజన్‌కు బెయిల్ ఇవ్వడం కోసం రూ.లక్ష బాండ్ ఇవ్వాలని ఆదేశించింది. అయితే అతడిపై ఉన్న ఇతర క్రిమినల్ కేసుల వల్ల ఆయన ప్రస్తుతం జైల్లోనే ఉంటారని పేర్కొంది.

కాగా దాదాపు 20 సంవత్సరాలుగా పరారీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ ప్రసాద్ పూజారిని ఈ యేడాది మార్చిలో ముంబయి క్రైం పోలీసులు ఎట్టకేలకు భారత్‌కు రప్పించారు. చైనా నుంచి ఢిల్లీకి అక్కడి నుంచి ముంబయికి తీసుకొచ్చి అరెస్టు చేశారు. సెంట్రల్ ముంబయిలోని గామ్‌దేవి ప్రాంతంలోఉన్న గోల్డెన్ క్రౌన్ హోటల్ యజమాని జయశెట్టిని కొందరు దుండగులు 2001న మే 4న హోటల్ మొదటి అంతస్తులో చోటా రాజన్ ముఠాలోని ఇద్దరు సభ్యులు కాల్చి చంపారు. చోటా రాజన్ గ్యాంగ్ సభ్యుడు హేమంత్ పూజారి డబ్బులు ఇవ్వాలని జయశెట్టిపై బెదిరింపులకు పాల్పడ్డారని, డబ్బులు చెల్లించేందుకు అతడు నిరాకరించడంతో ఆయనను హత్య చేసినట్లు విచారణలో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఈ హత్య కేసులో చోటా రాజన్‌తో పాటు మరికొందరిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. తన శిక్షను సస్పెండ్ చేసి మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని చోటారాజన్ బాంబే హైకోర్టులో అప్పీలు చేశారు. ప్రముఖ క్రైమ్ రిపోర్టర్ జే డే హత్య కేసులో ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్న రాజన్ ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్నారు.

# బిష్ణోయ్ సోదరునితో సిద్ధిఖీ హంతకుల చాట్..

**ముంబయి, అక్టోబర్ 23:** ఎన్సీపి సీనియనర్ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య మహారాష్ట్రతో పాటు బాలీవుడ్‌లోనూ సంచలనం రేపింది. కాగా ఈ కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. సిద్ధిఖీని హత్య చేయడానికి ముందు లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్‌తో షూటర్లు సంప్రదింపులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. స్నాప్‌చాట్ ద్వారా నిందితులు తరచూ అన్మోల్‌తో సంభాషణలు జరిపినట్లు గుర్తించామని తెలిపారు. స్నాప్‌చాట్‌లో 24 గంటల్లోపు చాట్ మాయమయ్యే ఆప్షన్‌ను ఉపయోగించి సంప్రదింపులు జరుపుకునేవారని, దానిద్వారానే అన్మోల్ వారికి సిద్ధిఖీ, అతడి కుమారుడి ఫొటోలు పంపాడని నిందితులు పేర్కొన్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఈ కేసులో 10మంది నిందితులను అరెస్టు చేశామని, మరో నిందితుడు శివకుమార్ గౌతమ్ పరారీలో ఉన్నాడని తెలిపారు. స్నాప్‌చాట్‌లో 24 గంటల తర్వాత మెసేజ్‌లు మాయమయ్యే ఆప్షన్ ఉండటం వల్ల వారి సంభాషణలను సేరించలేకపోయినట్లు పేర్కొన్నారు. సిద్ధిఖీని హత్య చేసేందుకు కాంట్రాక్ట్ తీసుకున్న షూటర్లు దాడికి ముందు అటవీ ప్రాంతంలో చెట్లను లక్ష్యంగా చేసుకుని షూటింగ్ ప్రాక్టీస్ చేసినట్లు పేర్కొన్నారన్నారు. దీనిపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు కీలక నిందితులు పరారీలో ఉన్నారు. వారికోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉన్న సిద్ధిఖీపై దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. వెంటనే ఆయన్ని లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. అనంతరం సిద్ధిఖీని చంపింది తామే అని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో ఎన్సీపి నేతకు సంబంధం ఉన్నందువల్లే ఆయనను హత్య చేసినట్లు పేర్కొంది. బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులకు పాల్పడింది. సిద్ధిఖీ కుమారుడు ఎమ్మెల్యే జిషన్ సిద్ధిఖీ కూడా బిష్ణోయ్‌గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.



# నోయిడాలో టయోటా ఫార్చ్యూనర్ దగ్ధం



## కారులోనే వ్యక్తి సజీవదహనం

**నోయిడా, అక్టోబరు 23:** గ్రేటర్ నోయిడాలోని దాద్రిపోలీస్ స్టేషన్‌పరిధి లోఒక టయోటా ఫార్చ్యూనర్ మంటల్లో చిక్కుకోగా ఆ కారులోనే ఒక వ్యక్తి సజీవదహనం అయ్యాడు. బుధవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. ఘజియాబాద్‌లోని నెహ్రూనగర్ నివాసి సంజయ్ యాదవ్‌గా మృతుడిని గుర్తించారు. స్థానికులు టయోటా మంటల్లో చిక్కుకుందని గుర్తించారు. కోట్‌పుల్ నాగ్లావద్ద ఈ ప్రమాదంజరగడంతో వెంటనే పోలీసులను అప్రమత్తంచేసారు. అంతేకాకుండా వారు ఆతడిని టయోటా కారు మంటలనుంచి బయటికి తెచ్చేందుకు విశ్వ ప్రయత్నంచేసారు. పోలీసులు అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సీన్‌లోకి వచ్చి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అడవిలో వందమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించారు. అయితే వ్యక్తిని హత్యచేసి కారులో ఉంచి దగ్ధంచేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించి మృతుడు కుటుంబీకులు దాద్రిపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులుచేసారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రేటర్ నోయిడా ఎడిసిపి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ముందురోజు అర్థరాత్రి ఈసంఘటన జరిగిందని మంటల్లో ఉన్న ఫార్చ్యూనర్‌ను గుర్తించి స్థానికులు ఫోన్‌చేసారని, వెళ్లిచూడదా అందులో యాదవ్ కాలిపోతున్నట్లు చూసామన్నారు. వెంటనే వెలికి తీసే ప్రయత్నంచేసామని, అప్పటికే పూర్తిగా దగ్ధం అయినట్లు చెపుతున్నారు. సంజయ్‌యాదవ్ తన ఇద్దరు స్నేహితులతోకలిసి బయటకు వెళ్లాని, ఈ సంఘటనకు ముందే ఇద్దరు స్నేహితులతో ఆభరణాలపరంగా వివాదం నడిచిందని కుటుంబీకులు ఆరోపించారు. దీనితో ఆతడితో ఉన్న ఇద్దరు అనుమానితులనుకూడా అదుపులోకి తీసుకున్నామని ఎడిసిపి తెలిపారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, ఫోరెన్సిక్ టీమ్‌లు క్రైమ్‌సీన్‌ను పరిశీలిస్తున్నారని, అన్ని కోణాల్లో సంజయ్ యాదవ్‌మృతిని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

# బాంబు బెదరింపుల హెచ్చరికలపై ఈ చర్యలేమిటి?

## సోషల్ మీడియా సంస్థలను ప్రశ్నించిన కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశీయంగా నడిచే, విదేశాలకు వెళ్లే పలు విమానాలకు బాంబు బెదిరింపు హెచ్చరికలు రావడం కలకలం సృష్టిస్తోంది. అయితే ఈ బెదిరింపులు ఎక్కువగా సామాజిక మాధ్యమాల వేదికగానే వస్తున్నట్లు ఇటీవల పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆయా మాధ్యమాల ప్రతినిధులతో వర్చువల్‌గా భేటీ అయింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సంకేత్ ఎస్.భోండ్వే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సామాజిక మాధ్యమాల పనితీరుపై ఆయన అసహనం వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ఎక్స్, మెటాతో సహా పలు సామాజిక మాధ్యమాల ప్రతినిధులు హాజరయ్యారు. ఎక్స్ తీరు నేరాలను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందంటూ కేంద్రం మండిపడినట్లు సమాచారం. అదేవిధంగా ఇటువంటి బెదిరింపులు మాధ్యమాల వేదికగా వ్యాప్తి చేస్తుంటే మీరు ఎలాంటి చర్యలు చేపట్టారో తెలియజేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇక, గత వారం రోజుల్లోనే దాదాపు 100 విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తుంది. ఇలా బాంబు బెదిరింపులకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హెచ్చరించారు. అదేవిధంగా వారిని నో ఫ్లై లిస్ట్‌లో చేర్చేలా భద్రత నిబంధనలను కఠినతరం చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత విమానయాన భద్రతా నిబంధనల సవరణకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.



## ఆ..కాలనీని మరచిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**నక్కపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఊరు గొప్ప..పేరు దిబ్బ.. అన్న చందంగా ఉంది.. ఆ కాలనీ పరిస్థితి...! నక్కపల్లికి అరకిలోమీటర్ దూరంలో ఉన్న రాజీవ్‌నగర్ కాలనీకి సమీపంలో ఉన్న జగనన్న కాలనీకి వెళ్లాలంటే సక్రమమైన రహదారి మార్గం లేక ఆ కాలనీవాసులు నానా అవస్థలు పడాల్సిందే...! ఇటువంటి పరిస్థితి ఆ రహదారి ప్రయాణంలో ఉన్నప్పటికీ అటు ప్రజాప్రతినిధులు గాని ఇక అధికారులు గానీ కన్నెత్తి చూడని పరిస్థితి ఇటువంటి పరిస్థితుల్లో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు అధికారులుప్రజాప్రతినిధులు చూడకపోవడం పట్టించుకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కూలి పనులకు వెళ్లి వారి ఇళ్ళకు వెళ్లాలంటే రాత్రి సమయాల్లో విద్యుత్ సౌకర్యం లేక ఒక పరిస్థితి ఎదురైతే మరో పక్క సక్రమమైన రహదారి లెక్క మట్టి రహదారిలో అటు ఇటు ఊగిసలాడుతూ వెళ్లాల్సిన దుస్థితి. వర్షం పడిందంటే చాలు ఆ కాలనీలో ఉన్న ప్రజలు వేదనరోధన ఇంత అంతకాదు. ఎవరికి ఎటువంటి అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా అపరాత్రేనా ఈ రహదారిలోనే పట్టణానికి చేరుకోవాలి అటువంటి పరిస్థితిల్లో ఈ కాలనీకి వెళ్లే రహదారి చూసే ప్రతి ఒక్కరు ముక్కు మీద వేళ్ళు వేసుకోవాల్సిందే జాతీయ రహదారి నానుకొని రెండు కలవట్లు దాటుకొని ఆ కాలనీవాసులు కాలనీలోకి రావాల్సిందే కానీ స్మశాన వాటిక వద్ద ఉన్న రెండు కలవట్లు సక్రమంగా లేకపోవడం ఆ రహదారిలో ఎప్పటికప్పుడు వర్షపు నీరు అధికంగా రావడంతో అది మరో ఇబ్బందిగా ఆకాలనీవాసులకు తయారైంది. ఈ జగనన్న కాలనీకి వెళ్లే రహదారి మట్టి రహదారి కావడం వారంరోజుల కురుస్తున్న వర్షాలకు వారి రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. అర్ధరాత్రి అయినా అపరాత్రి అయిన ఏదైన కష్టం వస్తే ఎక్కడికైనా వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సిందే... అటువంటి రహదారి నిర్మాణం చేపట్టాలని లేకపోతే మా గృహాలకు వెళ్లేందుకు ఏదో విధంగా పక్కా రహదారి అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎవరికైనా అనారోగ్యం వస్తే ఆ బురద రహదారిలో వెళ్లాలంటే చాలా ఇబ్బంది ఎదురుకోవాల్సిందే..! అటువంటి రహదారిని అధికారులు స్పందించి తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. బురద మైన రహదారి ఒకపక్క ఆందోళన గురి చేస్తుంటే మరో ప్రక్క రాత్రి సమయంలో కాలనీకి వెళ్లాలంటే విద్యుత్ సౌకర్యం లేక ఎక్కడ ఏటువంటి విష సర్పాలు మాపైకి వస్తాయని భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఈ రహదారికి మోక్షం కలుగుతుందని భావించిన కాలనీవాసులు ఆశలు ఆశలుగానే మిగిలి పోయే పరిస్థితి కనిపిస్తుంది. సక్రమమైన రహదారి లేక బురద మయమైన ఆ రహదారిలో రాత్రి సమయాల్లో ప్రయాణం చేసే వాహన దారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. మరి అధికారులు ప్రజా ప్రతి నిధులు పట్టించుకోని ఆ కాలనీవాసులు పనులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే విధంగా రహదారి నిర్మాణం చేపడ తారో లేక కాలనీవాసులకు ఉన్న ఇబ్బందులను తొలగిపోకుండా చూస్తూ కాలం గడిపేస్తారో వేచి చూడాల్సిందే...!

## విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్‌ని ..

**ఎలమంచిలి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి అభిజిత్ కంపెనీ లాకౌట్‌పై చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం...ఎలమంచిలీ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అమరావతి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని కలిసారు. ఈసందర్బంగా అచ్చుతాపురం లోని అభిజిత్ కంపెనీ లాక్ అవుట్‌పై చర్చించారు. ఈ కంపెనీలోసుమారు 3వేల కుంటుంబాలకు రోడ్డును పడతున్నాయని తక్షణమే తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ..

**అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసిన కనకదుర్గ అమ్మవారిని బుధవారం కూటమి నాయకులు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, విజయవాడ ఎం.పీ కేశినేని చిన్ని, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి తదితరులు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులుకు ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ఆలయంలో అర్చనలు, అభిషేకాలు, విశేష పూ.లు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనలు అందజేసి శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థప్రసాదములు అందజేశారు.

## ఏపీఐఐసీ భూములు పరిశీలన..

**నక్కపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని ఏపీఐఐసీ ద్వారా భూసేకరణ చేసిన గ్రామాల్లో భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి బుధవారం సాయంత్రం పరిశీలించారు. భూసేకరణలో ఇల్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించే కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ అనుకూలమైన భూములను మ్యాప్ ద్వారా పరిశీలించారు ఎంతమంది నిర్వాసితులు ఉన్నారు. ఎంత భూమి అవసరం ఏ ప్రాంతంలో సేకరిస్తున్నాం అనేది ఆర్డీవో వివి రమణ మ్యాప్ ద్వారా జాయింట్ కలెక్టర్ జాహ్నవికి వివరించారు. ప్రధానంగా మండలంలోని ఉద్దండపురం, పెద్ద బొదిగల్లం ప్రాంతాల్లో భూసేకరణ చేసే విధంగా అందుకు అవసరమైన భూములను మ్యాప్ ద్వారా ఆమె పరిశీలించారు మండలంలో ఉన్న భూములను వాటికి సంబందించిన మ్యాపులను ఆమె పరిశీలించారు ఆర్డిఓ వివి రమణ రెవెన్యూసదస్సులకు సంభందించిన వివరాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఉపతాహసిల్దార్ అన్నాజీరావు ఇంచార్జి ఆర్ఐ కన్నబాబు, వీఆర్వోలు ఏపీఐఐసీ, అధికారులు ఉన్నారు.

## అదరహో అనిపిస్తున్న అరకు అందాలు

**అరుకులోయి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయి ప్రస్తుతం కొత్త అందాలు సంతరించుకుని సందర్శికులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం అరకులోయిలో దట్టమైన పొగ మంచు కురుస్తుండడంతో పాటు ప్రకృతి సోయగాలు పర్యాటకులను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. దీనికి తోడు పాల సముద్రాన్ని తలపించే మాడగడ సన్‌రైజ్ పాయింట్, పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో ట్రియల్ రన్ జరుపుకున్న హాట్ ఎయిర్ బెలూన్ , పారా మోటర్ రైడింగ్ భూమికి పసుపు చీర కట్టినట్లుగా దర్శనమిచ్చే వలిసెల సొగసులు జలజలపారే జలపాతాలు ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, పదా మ్రపురం ఉద్యానవన కేంద్రం పర్యాటకుల మనసును దోచుకుంటున్నాయి. ఇలా ప్రస్తుత సీజన్లో అందాల అరుకులోయ ప్రకృతి అందాలతో సందర్శకులకు స్వాగతం పలుకుతూ తన అంద చందాలతో ఆకట్టుకుంటుంది. అరుకులోయకు విచ్చేస్తున్న పర్యాటకులు ఇక్కడి అందాలకు ముద్దుల అవుతూ తమ వెంట తెచ్చుకున్న కెమెరాలలో అద్భుత అందాలను బంధిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అక్టోబర్ నవంబర్, డిసెంబర్ నెలలో అరకు అందాలు అదరహో అనిపిస్తాయనడంలో సందేహం లేదు.

## పరీక్ష ఫీజు తగ్గించిన ఏయూ అధికారులు

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల వినతిని అధికారులు పరిశీలించి సత్వరమే వారికి పరీక్ష ఫీజు తగ్గించారు. ప్రస్తుతం ఉన్న సెమిస్టర్ పరీక్ష ఫీజులో రూ.450రూపాయలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం ఏయూ ఆర్ట్స్ కళాశాల చెందిన పలువురు విద్యార్థులు అధికారులను కలిసి లిఖిత పూర్వకంగా పరీక్ష ఫీజును తగ్గించాలని పరీక్ష ఫీజు చెల్లించే గడువును నవంబర్ 2వ తేదీ వరకు పొగించాలని ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు రిజిస్ట్రార్ ఆచార్య ఇ ఎన్ ధనంజయరావులకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల విజ్ఞాపన పరిశీలించి అధికారులు వెంటనే ఫీజును తగ్గిస్తూ నిర్ణయం తెలుసుకొని అక్కడికక్కడే సమస్యను అర్థం చేసుకొని పరీక్ష ఫీజును తగ్గించడం పట్ల విద్యార్థులంతా సంతోషం వ్యక్తం చేసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా వీసీ ఆచార్య జి శశిభూషణరావు మాట్లాడుతూ విదా ్యర్థులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావలన్నారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పించామన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతలు కల్పన పటిష్టమైన నాణ్యమైన బోధన కల్పిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని సూచించారు. త్వరలో ఏయూలో డ్యూయల్ డిగ్రీ విధానాన్ని సైతం అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తమ సమయాన్ని దృష్టిని కేవలం జ్ఞాన సంపాదనకు వెచ్చించాలని , ఉన్నత ఆశాయాలతో ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఆచార్య ఎన్ కిషోర్‌బాబు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర తుఫానుగా మారనున్న దానా

**విశాఖపట్నం , అక్టోబర్ 23 ప్రభాతవార్త**

తూర్పు బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాను గురువారం తీవ్రతంగా మారుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శుక్రవారం తెల్లవారుజాములోపు తీరం దాటే అవకాశముందని వెల్లడించారు. పూరీ ,సాగద ద్వీపం మద్య బితార్కానికా ,ధమ్రా సమీపంలో తీరం దాటనున్నట్లు పేర్కొంది. గడిచిన 6 గంటల్లో తుఫాను గంటకు 15 కిలోమీటర్లు వేగంతో ముందుకు కదులుతొందని తెలిపారు. ప్రస్తుతం పరదీప్ కి 520 కిలోమీటర్లు ,సాగర్ ద్వీపానికి 600 కిలోమీటర్లు ఖేపుపారా కి 610 కిలోమీటర్లు దూరంలో దానా తుఫాను కేంద్రీకృతమైనట్లు వెల్లడించారు. దీని ప్రభావంతో నేటి మధ్యాహ్నం నుంచి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని తీర ప్రాంతం వెంబడి గంటలకు 80-100 కిలోమీటర్లు వేగంతో ఈదురుగాలులు సముద్రం అలజడిగా ఉందటుందని మత్స్యకారులు వేటకు వెల్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ సూచించారు.

## కస్టమర్ కేర్ మహోత్సవ్ ను ప్రారంభించిన టాటా మోటర్స్

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

వాణిజ్య వాహన వినియోగదారుల కోసం సమగ్ర కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ అయిన కస్టమర్ కేర్ మహోత్సవ్ 2024ను ప్రారంభించినట్లు భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా టాటా మోటర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ మాట్లాడుతూ 2024 డిసెంబర్ 24వరకు నిర్వహించబడనుందన్నారు. ప్రత్యేకమైన విలువను పెంచే ఈకార్యక్రమం దేశవ్యాప్తంగా 2500కి పైగా అధీకృత సర్వీస్ అవుట్‌లెట్‌లలో నిర్వహించబడనుందన్నారు. ఫ్లీట్‌ఓనర్లు డ్రైవర్‌లను కలిసి వారితో సంభాషించేందుకు వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇది వీలు కల్పిస్తుందన్నారు. కస్టమర్లు శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులచే సంపూర్ణమైన వాహన తనిఖీలు చేయించుకోవచ్చునని విలువ ఆధారిత సేవలను పొందవచ్చునని చెప్పారు ఇంకా మరెన్నో ప్రయోజనాలను పొందవచ్చునని, అంతేకాకుండా డ్రైవర్లు సంస్థ సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం కింద తగిన ఆఫర్‌లతో సురక్షిత, ఇందన, సమర్థవంత డ్రైడవింగ్ పద్ధతులపై శిక్షన పొందుతున్నారు.

## భారీగా విదేశీ సిగరెట్లు

**విశాఖపట్నం/మాధవధార, అక్టోబర్ 23 ప్రభాతవార్త**

నగరంలో భారీగా విదేశీ సిగరెట్లు ముఠాగుట్టు రట్టు అయ్యింది. డైరెక్టర్ జనరల్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాలమేరకు అసాంఘీక కార్యక్రమాల పై అధికారులు తనిఖీలు నిర్వహించారు. దీంతో భారీగా సిగరెట్లు బయటనట్లు ప్రాంతీయ నిఘా అధికారులు తెలిపారు. బుధవారం మాధవధార ఉడాకోలనీలో చోడువాడ వరహాలు నాయుడు ఒక గుడౌన్ అద్దెకు తీసుకొని వ్యాపారం సాగిస్తూన్నారు. అయితే ప్రభుత్వ అధికారులకు పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించగా అనధికారికంగా సక్రమైన బిల్లులు లేకుండా అంకిత్ కెమికల్ , పాట్నా బీహార్ నుండి రెండు ఎయిచర్ వ్యాన్లలో బ్రాండ్ల సిగరెట్ (బాక్స్‌లు) సరుకును కనుగొన్నారు. ఈ సరుకు విలువ నాలుగు కోట్ల నాలుగు లక్షల ఇరవై వేల తొమ్మిది వందల ఇరువై రూపాయలు అని తెలిపారు. అయితే వాటితోపాటు 30 వేల రూపాయలు వ్యాన్ డ్రైవర్లు కు ఇస్తుండగా అధికారులు కొల్లి శ్రీనివాసరావు, డీఎస్పి ఎన్ మురళీకృష్ణ , ఇన్స్పెక్టర్ సిహెచ్ తిరుపతి రావు ,కమర్షియల్ టాక్స్ అధికారి రేవతి , రెవెన్యూ అధికారులు తోపాటు స్థానిక పోలీసులు పాల్గొని వీటిని సీజ్ చేసి తదుపరి చర్యకై స్టేట్ జీఎస్‌టి అధికారులకు తెలియపరచారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే..

పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా దర్బార్‌ను ప్రవేశపెట్టినట్టు ఆమె తెలిపారు.బుధవారం చింతూరులోని యంపిడివో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బారు కార్యక్రమానికి యంయల్ఎ శిరీష,ఆమె భర్త మటం భాస్కర్ ,ప్రత్యేక అధికారి లక్ష్మిపతి,అంభేద్కర్‌లు ముఖ్య అతిధిలుగా పాల్గోన్నారు.ఈ సందర్బంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి యంయల్ఎ మట్లాడుతూ అతిపెద్ద నియోజక వర్గం కావటంతో ప్రజలకు అందుబాటులో ఉండటం కష్టంగా మారిందని,అయినా ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో తమ సొంతూరు రాజవోమ్మంగి మండలం అనంతగిరి అయినా ప్రజలకు అందుబాటులో ఉండటం కోసం రంపచోడవరంలో ఉంటున్నామని,ప్రజలుఏదైనా అవసరం అయితె దూరం కావటంతో సాధ్యమైనంతవరకు ఫోనులో సంప్రదించాలని,తాను ఫోనుకు అందుబాటులోకి రాకుంటె విషయం పిఎ దృష్టికి తీసుకొని వెళ్ళలని ఆమె సూచించారు.ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తాను వెంటనే స్పందిస్తానని ఆమె తెలిపారు.అధికారులు కూటమి నాయకులు ఏ పనిమీద వచ్చినా వెంటనె స్పందించాలని ,సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ఆమె అధికారులకు సూచించారు.ఎడ్ల బండ్లు,ట్రాక్టర్లపై ఇసుక తరలించే వారిని అడ్డుకోవద్దని,ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.ప్రజా దర్బారకు వందల మంది ప్రజలు వివిధ సమస్యలపై ధరఖాస్తులు అందిస్తె వాటిని స్వీకరించిన ఆమె చిరునవ్వుతో వారిని పలకరించి,వారి సమస్యను అడిగి తెలుసుకోవటంతో పాటు ఆ సమస్య తక్షణం పరిష్కారం అయ్యేలా సంబంధిత అధికారులకు పిలిచి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని కోరారు.స్ధానిక అధికారుల పరిధిలో సమస్య పరిష్కారం అయ్యే అవకాశం లేకుంటె కనీసం ఉన్నత అధికారులకు కలిసి ,సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు మానవతదృక్పదంతో కృషిచేయాలని ఆమె కోరారు.దాదాపు 5గంటలపాటు వేదికపైనే ఉండి ప్రజల నుంచి అర్జిలు స్వీకరించి,వారిని ఆప్యాయంగా పలకరించి ,వారి సమస్య పరిష్కారానికి పెద్ద మనస్సుతో కృషి చేస్తున్న యంయల్ఎ శిరిషను అనేక మంది అభినందించారు.గతంలో ఏ యంయల్ఎ కూడా ఇలా తమను పలకరించిన దాఖలాలు లేవని అక్కడ దరఖాస్తులు ఇచ్చిన ప్రజలు చెప్పుకోవటం కోసమెరుపు. డియస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో చాలామంది డియస్సీ అభ్యర్దులు వేదిక వద్దకు వచ్చి యంయల్ఎ వద్దకు వచ్చి ప్రభుత్వం దృష్టిలో జివో నెంబర్ మూడును అమలుచేయాలని, నోటిఫివేషన్‌కు ముందే జోన్‌ల్‌వారిగా ఈ ప్రాంతాన్ని ఎలా విభజిస్తారో మంత్రితో మాట్లాడాలని,తమకు న్యాయం జరిగేలా చూడాలని ఆమెను అభ్యర్దించగా ఆమె సాఆనుకూలంగా స్పందించి మంత్రి నారా లోకేష్‌తో కలుద్దామని,తనతో పాటు 15 మంది అభ్యర్దులు వచ్చేలా ప్లాన్‌చేసు కోవాలని సూచించారు. ఇలా అనేక సమస్యలపై ఆమె స్పందించిన తీరు అక్కడ ఉన్న అధికారుల,ప్రజల మనస్సును దోచుకుంది.ఈ వేదికపై కూటమి నాయకులు మండల టిడిపి అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి,బిజేపి మండల అధ్యక్షులు డి.వి.రమణారెడ్డి,జనసేన నాయకులు మడివి నెహ్రూ,ఇన్‌చార్జ్ యంపిడివో మోహన్,బిజేపి జిల్లా నాయకులు పాయం వెంకయ్య,యస్.ఎ.ఆసీఫ్ వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## విశాఖలో రూఫ్‌టాప్ సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం : ఫ్రేయర్ ఎనర్జీ

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




అత్యాధునిక ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను ఫ్రేయర్‌ఎనర్జీ ప్రారంబించింది దీనిద్వారా సౌర విద్యుత్ పట్ల అవగాహన మెరుగు పర్చడం రూఫ్‌టాప్ సోలార్ ను స్వీకరించేలా ప్రోత్సహించటం కస్టమర్ అనుభవాన్ని మార్చడం రూఫ్‌టాప్ సోలార్ ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిరి మ్చడ్డం లక్ష్యంగా పెట్టుకుంది.బుధవారం విశాఖలో మొట్టమొదటి సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభించినట్లు వెల్లడించింది. సరికొత్త సాంకేతిక ప్యానెల్ ఇతర ముఖ్యమైన విడిఢాగాలైనటువంటి ఇన్వర్టర్‌లు , ఏసీడీబి డిసిడిబి బ్యాక్‌సలు ఎర్తింగ్ కేబుల్స్, ఏసీ/డిసి కేబుల్స్ లైట్నింగ్, అరెస్టర్‌లు వుంటాయ న్నారు. మాడ్యూల్స్ కోసం గాల్వనైజ్డ్ ఐరన్ ఆకృతులు గురించి తెలుసుకోవడానికి అనుమతిస్తుంది.ఈ ఓమ్ని ఛానల్ విధానం ఫ్రేయర్ ఎనర్జీయాప్‌ను సంపూర్ణం చేస్తుంది.ఈసందర్భంగా ఫ్రేయర్ ఎనర్జీ డైరెక్టర్ రాధిక చౌదరి మాట్లాడుతూ రాబోయే నెలల్లో మేము కార్యకలాపాలు నిర్వహించే త్రి నగరంలో అలాంటి ఒక కేంద్రాన్ని ప్రారంభించనున్నాము అన్నారు.ఈ నేపథ్యంలో మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్‌మర్దా మాట్లాడుతూ ఒక సోలార్ సిస్టం సాధారణంగా25సంవత్సరాలుకు పైగా ఉంటుంది. ఇది వినియోగదారులకు దీర్ఘకాలిక పెట్టుబడిగా నిలుస్తుంది. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు మాట్లాడుతూ విశాఖలో రూఫ్‌టాప్ సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో భాగం కావటంను ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఈకార్యక్రమం పర్యావరణ అనుకూల స్వచ్ఛమైన ఇందనాన్ని స్వీకరించడానికి ఒక ముఖ్యమైన ముందుడుగుగా నిలుస్తుంది. ఈకేం ద్రం మరి్త పర్యావరణ అనుకూల భవిష్యత్ కోసం ఉద్యమంలో చేరడానికి మరింత మందిని ప్రేరేపిస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

## 25న సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు,కోటి సినీ గీతాలు

### -పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

**జగదాంబ,అక్టోబర్ 23, ప్రభాతవార్త**



ప్రముఖ సినీ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని ఈనెల 25వ తేదీన సాలూరి రాజేశ్వరరావు, కోటి స్వరపరచిన చిత్రగీతాలతో 'ఏమని పాడెదనో ఈ వేళ' శీర్షికన సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్టు ఫ్యామిలీ మెలోడీస్ కన్వీనర్ టి.శివనారాయణ తెలిపారు. ఈ సందర్భంను పురస్కరించుకుని బుధవారం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు నివాసంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసారు. ఈనెల 25 సాయంత్రం 4 గంటలకు అక్కయ్యపాలెం దాలిరాజు మార్కెట్ సమీపంలో గల స్వరాలయ స్టూడియోస్‌లో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నామన్నారు.ప్రముఖ గాయనీ, గాయకులు పాల్గొని పాత కొత్త సినిమా పాటలు ఆలపిస్తారని కళాకారులు, కళాసంస్థల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నాతిరుమలరావు,గాయని తెలుగు మురళికోమలి తదితరులు పాల్గొన్నారు.


## నేడు జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం : జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి

**విశాఖపట్నం , అక్టోబర్ 22 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన స్ధానిక జడ్పి సమావేశ మందిరంలో గురువారం సర్వసభ్య సమావేశం జరగనుందని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి పి.నారాయణమూర్తి తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆయన కోరారు. సర్వసభ్య సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుంచి సమావేశం ప్రారంభం కానున్నదని సభ్యులు, అధికారులు, భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

## పిఎం విశ్వకర్మ యువజన పథకంను నాయిబ్రాహ్మణులు ఉపయోగించుకోవాలి

**జగదాంబ,అక్టోబర్ 23, ప్రభాతవార్త**




పిఎం విశ్వకర్మ యువజన పథకంను నాయిబ్రాహ్మణులు ఉపయోగించుకోవాలని దక్షిణ నియోజకవ్గం గ్రేటర్ విశాఖ నాయిబ్రాహ్మణ సేవా సంఘం వన్‌టౌన్ కొత్తరోడ్డు, అల్లిపురం, డాబాగార్డెన్స్, పూర్ణామార్కెట్ జోన్‌ల నాయిబ్రాహ్మణ సోదరులు ప్రదానమంత్రి విశ్వకర్మ లోన్స్‌పై వన్‌టౌన్ జోనల్ అధ్యక్షులు వీరేశపు త్రినాథ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా అధ్యక్షుడు నరవపైడిరాజు, సిటి నాయిబ్రాహ్మణ సేవా సంఘం అద్యక్షులు ఆతవ సుబ్బారావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు, రాష్ట్ర కార్యదర్శి కుదిరిల్ల వెంకట్రావు పాల్గొన్నారు. నరవపైడిరాజు మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ యువజన పథకంను ప్రధానమంత్రి చేతి వృత్తిదారులను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ఉన్న 400 మంది నాయిబ్రాహ్మణులంతా ఆన్లైన్లో పిఎం రుణాలకు దరఖాస్తుచేసుకున్నారు.నిరుపేదలు లక్ష రూపాయల వరకు రుణం పొందవచ్చని నరవపైడిరాజు తెలిపారు. ట్రైనింగ్‌లో మూడువేలు స్టయిఫండ్‌గా వస్తుందని, అలాగే 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.జిల్లాలో సుమారు 40జోన్లు ప్రతిజోన్‌లో ఆన్‌లైన్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో తుంపాల చిన్న ఉప్పుడి శ్రీనివాసరావు, ఉప్పుడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

**జగదాంబ,అక్టోబర్ 23, ప్రభాతవార్త**

గీత్ సంగీత్ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం హాల్లో సంస్థ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో 'చుక్కలతో చెప్పాలని ఉంది' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని ఆకట్టుకుంది. పెమ్మిరాజు రామ్, గంటి ఉషా పాడిన ఆ మబ్బుతెరలలోన దాగుంది...అప్పారావు,పావని పాడిన భలే భలే మగాడివో ...వెంకటేశ్వరరావు, రంజిత పాడిన ఝుమ్మా ఝుమ్మా కోమ్మల్లో, రంగారావు, లీల పాడిన జామురాతిరి కోయిలమ్మా, రామ్‌నారాయణ, శైలజామీరజ్ పాడిన ఏమో ఏమో ఇది, వీరేంద్ర పాడిన నమ్మవేమోగాని వంటి గీతాలను గాయనీ, గాయకులు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.మహ్మద్ ఖాన్,పావని ఆలపించిన 'చుక్కలతో చెప్పాలని ఉంది' టైటిల్‌సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.తొలుత సకల కళాకారుల సంఘంప్రధానకార్యదర్శి చెన్నాతిరుమలరావు,గీత్ సంగీత్ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మధురవాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

పుల్లాగలిపాలెం సబ్‌స్టేషన్ పెందుర్తికి సంబందించిన 11కేవి దుర్గనగర్ ఫీడర్ నిర్వహణ చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడింది. 33/11కేవీ కింద ప్రాంతాలైన జెన్నారమ్ కాలనీ సూర్య నగర్ మర్రిచెట్టు కాలనీ నల్లక్వారీ, సాయి దివ్య లేఅవుట్ వికలాంగుల కాలనీ కుమ్మరి కాలనీ ఏరియాలు మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు. కావున ప్రజలకు తెలియజేసి మాకు సహకరించవలసిందిగా ఆపరేషన్ జోన్ 3 విశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.

## హెచ్‌ఆర్‌సి నేషనల్ స్పోక్స్‌పర్సన్‌గా ఆల్ఫాకృష్ణ నియామకం




**జగదాంబ,అక్టోబర్ 23, ప్రభాతవార్త**

జాతీయ వినియోగదారుల కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు డా.వికాస్‌పాండే ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల కౌన్సిల్‌సభ్యుల సమావేశం నగరంలోని ఒ హోటల్లో జరిగింది.ఈ సమావేశంలో నేషనల్ స్పోక్స్ పర్సన్‌గా బి.సన్నికృష్ణ (ఆల్ఫాకృష్ణ)ని నియమించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు వికాస్‌పాండే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో టీమ్స్ ద్వారా అనేక కార్యక్రమాల ద్వారా వినియోగదారులకు వారి హక్కులపై అవగాహనా కార్యక్రమాలు చేపడు తున్నామన్నారు. అలాగే వారికి జరిగిన అన్యాయాలపై న్యాయస్థానాల ద్వారా వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.నేషనల్ స్పోక్స్ పర్సన్‌గా ఎన్నికైన ఆల్ఫాకృష్ణ మాట్లాడుతూ తనకు భాధ్యతాయుతమైన పదవికి ఎంపిక చేసిన వికాస్ పాండేకు కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులకు న్యాయంజరిగేలా తన వంతు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### 25న ది గాడ్ ఫాదర్ ఇంగ్లీష్ సినిమా ప్రదర్శన

**జగదాంబ,అక్టోబర్ 23, ప్రభాతవార్త**

వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వారాంతపు ఉచిత సినిమా ఉత్తమ ప్రపంచ సినిమా ప్రదర్శనలో భాగంగా ఈనెల 25వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు విశాఖ పౌరగ్రంధాలయం హాల్లో 1972 ఆస్కార్ అవార్డు పొందిన ది గాడ్ ఫాదర్ ఇంగ్లీష్ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నామని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవప్రకాశరావు తెలిపారు. ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

### గోదావరి బయోరిఫైనరీస్ ఐపీఓ విడుదలకి ప్రతిపాదన

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

గోదావరి బయోఫైనరీస్ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల ఆఫర్ ప్రారంబం పబ్లిక్ ఆఫర్‌ను ప్రారంభించాలని ప్రతిపాదించింది. రూ.3.250మిలియన్ల వరకు ఉన్న ఈక్విటీ షేర్‌ల తాజా ఇష్యూ , 6,526,983 ఈక్విటీ షేర్‌ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. గోదావరి బయోఫైనరీస్ లిమిటెడ్ ఆఫర్ ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ334నుంచి రూ352 వరకు నిర్ణయించబడింది. (ప్రైస్ బ్యాండ్) కనిష్టంగా 42ఈక్విటీ షేర్లు , ఆ తర్వాత 42ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు కంపెనీ ద్వారా పొందబడిన కొన్ని బకాయి రుణాలు పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి చెల్లింపు ముందస్తు చెల్లింపు కోసం నికర ఆదాయాన్ని ఉపయోగించాలని కంపెనీ భావిస్తోంది ఇది రూ2,400మిలియన్లుగా అంచనా వేయబడింది.

### హెచ్‌డిఎఫ్‌సి ట్రూని ఆవిష్కరించిన హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

హెచ్‌డిఎఫ్‌సి సెకూ ్యరిటీస్ ఈక్విటీ రీసెర్చ్, బ్రోకింగ్ ఫైనాన్షియల్ డిస్ట్రిబ్యూషన్‌లలో పెరుగాంచిన సంస్థ హెచ్‌డిఎఫ్‌సి ట్రూని తీసుకువచ్చిందన్నారు. తన కొత్త వెల్త్ అడ్వాజరీ ఆఫర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 20సంవత్సరాలకు పైగా స్టాకోబ్రోకర్‌గా , 5.7మిలియన్లకు పైగా క్లయింట్లు డిజిటల్‌గా దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 250కి పైగా శాఖలలో విస్తృతంగా చేరుకోవడంతో హెచ్‌డీఎఫ్‌సి సెక్యూరిటీస్ ఇప్పుడు హై-నెట్-వర్త్ కోసం సమగ్ర సంపద సలహా పరిష్కారాలను అందించడానికి తన సేవా పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోందన్నారు. వ్యక్తులు అల్ట్రా హై నెట్ వర్క్ వ్యక్తులు కుటుంబ కార్యాలయాలు కార్పొరేట్ ట్రెజరీలు ఈ కొత్త ఆఫర్‌తో హెచ్‌డీఎఫ్‌సి సెక్యూరిటీస్ వ్యక్తి గతీకరించిన ఆధునాతన ఆర్థిక పరిష్కారాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

## 24కె డిజిటల్ గోల్డ్‌పైన ఉత్సాహపూరిత క్యాష్‌బ్యాక్ ప్రకటించిన ఫోన్‌పే

### -పండుగ సీజన్ లో 2వేలకు పైగా గ్యారంటీడ్ క్యాష్‌బ్యాక

**విశాఖపట్నం అక్టోబర్ 23, ప్రభాతవార్త**

దీపావళి పండుగులను పురస్కరించుకుని 24కె డిజిటల్ గోల్డ్‌పైన ఉత్సాహపూరిత క్యాష్‌బ్యాక్ ఆఫర్లను ఫోన్ పే ప్రకటించింది ఫోన్‌పే నుంచి యూజర్లు కనీసం ఐఎన్ఆర్ 1500విలువ చేసే బంగారం కొనుగోలుపై రెండువేల వరకు గ్యారంటీడ్ క్యాష్‌బ్యాక్‌ను అందుకోవచ్చు. అక్టోబర్ 29నుంచి నవంబర్ 1 వరకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. తమ ఇంటినుంచే డిజిటల్ గోల్డ్‌ను 24.7వేళల్లో అందుకునే సౌకర్యాన్ని అందిస్తోంది. దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టడంలో కూడా కస్టమర్లకు సహాయం చేస్తోంది. కస్టమర్లు కు సహాయం చేస్తోంది. గోల్డ్ పెట్టుబడి పెట్టవచ్చు ఇలా సేకరించుకున్న గోల్డ్ యూజర్ అకౌంట్‌లో డిజిటల్ గా నిల్వ చేయబడి సురక్షితమైన ఖజానాలో భౌతిక రూపంలో గోల్డ్ నిల్వ చేయబడుతుంది. యూజర్లు ఫోన్‌పే ప్లాట్ ఫారంలో 99.99శాతం స్వచ్ఛమైనదిగా ధృవీకరించిన 24కె డిజిటల్ గోల్డ్‌ను ఎంఎంటీసీ పాంప్ సేఫ్ గోల్డ్ క్యారట్ లేన్ లాంటి డిజిటల్ గోల్డ్ రంగంలోని విశ్వసనీమైయిన సంస్థల నుంచి కోనుగోలు చేసుకోవచ్చు భారతదేశంలోని 19వేల పైగా పోస్టల్ కోడ్లలో నివసిస్తున్న 1.2కోట్లు మందికి పైగా కస్టమర్లు ఎలాంటి తయారీ ఖర్చులు లేకుండా పాదర్శకమైన ధరలతో ఫోన్‌పే ప్లాట్ ఫారంలో అత్యంత స్వచ్ఛమైన గోల్డ్‌ను కొనుగోలు చేశారు. అలానే వారికి సమాన అవకాశాలను అందించాలనే కంపెనీ లక్ష్యంతో అనుసంధానమైన బిజినెస్‌ల పోర్ట్ పోలియోను కలిగి ఉంది. మరిన్ని వివరాలకోసం మీడియాఅట్‌దిరేట్‌ఆఫ్ ఫోన్‌పే.కమ్ సంప్రదించాలని కోరారు.

## 25న చంద్రపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్తు సరఫరా నిలుపుదల

**మధురవాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

మధురవాడ సబ్‌స్టేషన్ నందు గల 11కెవి చంద్రపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును అని తెలిపారు. ఆప్రాంతాలు చంద్రంపాలెం మధురవాడ మెయిన్ రోడ్డు, దుర్గనగర్1, దుర్గనగర్-2, కృష్ణనగర్, పోర్ట్ కాలనీ, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు అని అన్నారు. విశాఖ ఆపరేషన్ జోన్-3 ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి.నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. ఫోన్: 8331036926

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ విశాఖపట్నం చినవాల్తేరు బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీ బొడ్డేపల్లి సూర్యనారాయణ మరియు హామీదారు: శ్రీ బొడ్డేపల్లి అమర్‌నాథ్ గార్లు తేది 28.02.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.9,72,895.60/- (అక్షరాల తొమ్మిది లక్షల డబ్బై రెండు వేల ఎనిమిది వందల తొంబై ఐదు రూపాయలు మరియు అరవై పైసలు) + వడ్డీను కలిపి మొత్తంను రాబట్టుకొనుటకు రీజనల్ ఆఫీస్-I, కెనరా బ్యాంక్, విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 27.11.2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 27.11.2024 మ॥ 12:00 గం.ల నుండి మ॥ 01:00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013582కు తేది: 25.11.2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ద్వారకానగర్ జాయింట్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, మాధవధార గ్రామం, రామాలయం వీధి, ఎస్. నెం. 31/3, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 100004/72585, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం. 1111281754 319315, డోర్ నెం. 39-19-53/4, మొత్తం 104 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 20 చ॥గ॥ లేదా 16.72 చ॥మీ॥ వాటాతో 1వ అంతస్తులో 660 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. F-2. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: అయ్యప్ప రెసిడెన్సీ, దక్షిణం: డోర్ నెం. 39-19-50 గల ఇల్లు, పడమర: డోర్ నెం. 39-19-34/1 గల ఇల్లు, ఉత్తరం: రోడ్డు. 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.2కు హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: మెట్లు, వరండా.

రిజర్వు ధర: రూ. 13,32,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,33,200/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 9902264766/8331019134.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 21.10.2024, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 24 అక్టోబర్, 2024




## కనకదుర్గమ్మను దర్శించుకున్న కూటమి నాయకులు



6లో


## నేడు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాక



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గురువారం విశాఖ విమానాశ్రయానికి రానున్నారు. ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుండి బయలుదేరి నేరుగా హెలికాప్టర్‌లో గుర్ల వెళ్ళ తారు. అక్కడ డయేరియా సోకి మృతి చెందిన కుంటుబాలను, చికిత్స పొందుతున్న బాధితులను పరా మర్శిస్తారు. అనంతరం హెలికాప్టర్‌లో విమానాశ్ర యంకు చేరుకుంటారు. అక్కడ నుండి విమానంలో బెంగుళూరు బయలుదేరి వెళ్ళతారు.

## తీవ్ర తుఫానుగా మారనున్న దానా



6లో

## పార్టీ కోసం కష్టపడే వాళ్లకు తగిన ప్రాధాన్యత

టీడీపీ సభ్యత్వం నమోదు విజయవంతంగా పూర్తి చేయాలి : రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

11లో



## పరీక్ష ఫీజు తగ్గించిన ఏయూ అధికారులు

పరీక్ష ఫీజులో రూ.450రూపాయలు తగ్గిస్తూ నిర్ణయం -హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు -వెంటనే స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

6లో



## ఏపీఐఐసీ భూములు పరిశీలన..

జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి




6లో

### విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్‌ని
## మర్యాదపూర్వకంగా కలిసిన సుందరపు విజయ్‌కుమార్



6లో






### అంటార్కిటిక్ ఖండంకు బయలుదేరే
## భారత శాస్త్రవేత్తల బృందం

### నాయకత్వం వహించిన గిరిజన వ్యక్తి పరదాని

పాడేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త

పర్యావరణ అధ్యయనం కొరకు అంటార్కిటిక్ ఖండంలో ప్రయాణిస్తున్న భారత శాస్త్ర వేత్తల బృందానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి పరదాని రమణమూర్తి, ఈయన్ హుకుంపేట మండలం తడిగిరి పంచాయితీ , ఉక్కుర్భ గ్రామం నిరుపేద కుటుంబంలో జన్మించి ఆంధ్రావిశ్వవిద్యాలయంలో మాస్టర్ డిగ్రీ బయోఫిజిక్స్ కోర్సు పూర్తి చేసి భారతీయ భూ అయస్కాంత పరిశోధనా కేంద్రం విశాఖలో శాస్త్రవేత్త గా విధులు నిర్వహిస్తూ ఈ సంవత్సరం 2024-25అంటార్కిటిక్ ఖండమునకు బయలుదేరి శాస్త్రవేత్తల బృందానికి లీడర్‌గా దరఖాస్తు చేసి , మినిస్టర్ ఆఫ్ హెల్త్ సైన్స్ ఢిల్లీలో నిర్వహించిన లీడర్ ఇంటర్యూలో సెలక్ట్ అయ్యి శాస్త్రవేత్తల బృందానికి ఢిల్లీలో ఎఐఐమ్స్ లో మెడికల్ ఎగ్జామి నేషన్ పూర్తి చేయించి పిజికల్ ఎగ్జామికేషన్ కోరకు ఐ టి బి పీ ఏయూలీ ఉత్తరాఖండ్ లో పూర్తి చేసి ఈ రోజు అంటార్కిటిక్ కు బయలు దేరుతున్నారు. ఎంతో ప్రతిష్టత్మ స్వయం కృషితో అంచలంచెలుగా ఎదిగి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిన మన గిరిజన బిడ్డ కు కుంటుంబ సభ్యులు సభ్యులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆ..కాలనీని మరచిన అధికారులు, ప్రజాప్రతినిధులు



6లో

ఆ రహదారికి వెళ్లాలంటే నరకమే...! -ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు



### భారీగా విదేశీ సిగరెట్లు
## ముఠా గుట్టు రట్టు

అధికారులు తనిఖీలు -భారీగా బయటపడ్డ సిగరెట్లు



6లో

## అదరహో అనిపిస్తున్న అరకు అందాలు

ప్రత్యేక ఆకర్షణగా హాట్ ఎయిర్ బెలూన్






6లో

### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే..
## ప్రజా దర్బార్

### రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి



చింతూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్టు రంపచోడ వరం యంయల్‌ఎ మిరియాల శిరీషాదేవి పెర్కొన్నారు.రాష్ట్రంలో పెరుకోని పోయిన ప్రజా సమస్యల మిగతా 6లో

## విజయవాడ తపాను బాధితులకు విడిఎ విద్యా సంస్థ రూ.50,0001 వితరణ



గాజువాక,అక్టోబర్ 23,ప్రభాతవార్త

విజయవాడ తుపాను భాధితుల సహాయార్థం గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల యాజమాన్యం, భోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు సంయుక్తంగా రూ.50వేల ఒక్క రూపాయి విరాళం ఇచ్చారు. ఆ మొత్తాన్ని సీఎం సహాయానిధి పేరులో డి.డి తీసి బుధవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు అందజేశారు. గాజువాక తెదేపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయం అందజేసిన విడిఏ సంస్థ యాజమాన్యానికి అభినందనలు అన్నారు. విశాఖ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం డిఎస్ఎస్ క్రిష్ణకుమార్ బండి శ్రీనివాసురావులు మాట్లాడతూ ఆపదలో ఉన్నవారికి ఆదు కోవడం మానవ ధర్మంగా భావించి విరాళం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ 1 సీతాలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తెదేపానాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయుస్మాన్ భారత్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి : గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్

గాజువాక,అక్టోబర్ 23,ప్రభాతవార్త



గాజువాక జివియంసి కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌ని, గవర్న మెంటు ఆసుపత్రిలో డాక్టర్లను సిబ్బందిని బిజెపి కన్వీనర్ కేఎన్ఆర్ బుధవారం కలి సారు. డబ్బై యేల్లు పైబడిన జివియంసి పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఉచిత వైద్య సదుపాయం గల "ఆయుస్మాన్ భారత్ హెల్త్ కార్డుల "మంజూరులో జరుగుతున్న జాప్యంపై వివరాలు అడిగి తెలుకున్నారు. ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య యోజన పథకంలో అర్హులైన డబ్బై యేల్లు పైబడిన జివియంసి సిబ్బంది కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికీ వెంటనే కార్డులు మంజూరు చేయాలని అన్నారు. బిజెపి తరపున ప్రత్యేక డ్రైవ్ లు పెట్టి కూటమి నాయుకలతో కలసి వారికి ఉచితంగా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టబడే వాళ్లకు తగిన ప్రాధాన్యత

### టీడీపీ సభ్యత్వం నమోదు విజయవంతంగా పూర్తి చేయాలి : రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు



గాజువాక,అక్టోబర్ 23,ప్రభాతవార్త

తెదేపా బలోపేతానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి పార్టీ తగిన ప్రాధాన్యతనిస్తుందని,తెదేపా సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర తెదేపా అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలిపునిచ్చారు. బుధవారం గాజువాక తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతున్నది అన్నారు. గాజువాక నియోజకవర్గంలో 80,000 వేలు సభ్యత్వం చేసి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు బహుమానం ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ దేశంలో తెలుగుదేశం పార్టీకి మంచిగుర్తింపుఉందని, దేశంలోనేకాకుండాఅంతర్జాతీయంగా అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారని అన్నారు. సభ్యత్వం ద్వారా వచ్చే నగదు కార్యకర్తలు సంక్షేమ నిధులకు తరలించి ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకి 5లక్షల బీమా కల్పిస్తామన్నారు. సాధారణ మరణం చెందిన కుటుంబాలకు పదివేల రూపాయలు సహాయం అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ఘనవిజయాన్ని అందించిన ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది అన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, నాయకులు గొర్ల వెంకయ్య నాయుడు, టిఎన్టియుసి నాయకులు విల్లా రామ్మోహన్, బీసీసెల్ నాయకులు తమరి శివ ప్రసాద్, టిడిపి వార్డు ఇన్చార్జిలు కర్రీ దసేంద్ర, గంతకోరు అప్పారావు, గోమాడ వాసు, సర్వశుద్ధి అనంత లక్ష్మి, అడిసిమిల్లి దీప్తి, మల్లెపూలు నిర్మలకుమారి, చెరుకూరు నాగేశ్వరరావు, కసిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి

### భూములు రీసర్వేకు సన్నద్ధంగా ఉండాలి -దేవస్థానం భూములపై డిసెంబర్‌లో సర్వే




ఆనందపురం అక్టోబర్ 22, ప్రభాతవార్త

వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ హరిందర్ ప్రసాద్ ఆదేశించారు. ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం భీమిలి డివిజన్‌లోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికార వికేంద్రీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయవలసి ఉంటుందన్నారు. వివిధ అవసరాల కోసం, సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలను గౌరవించాలని చెప్పారు. గతంలో రీ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆ సభలలో రైతులు ఇచ్చే ఫిర్యాదులను అధికారులు స్వీకరించి పరిష్కరించాలన్నారు. ఆనందపురం మండలంలోని, సిర్లపాలెం, ముచ్చర్ల గ్రామాలతో పాటు పద్మనాభం, భీమిలి మండలాల్లో ఉన్న ఇనాం భూముల సమస్య పరిష్కారం కోసం డిసెంబర్‌లో మరలా క్షేత్రస్థాయి పరిశీలన చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయా గ్రామాల రైతులకు పట్టాలు మంజూరు చేసే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉన్న దృష్ట్యా అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి పూర్తిస్థాయి వివరాలను సేకరించి నమోదు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డిఓ సంగీత్ మాథుర్, డిఆర్‌వో మోహన్‌కుమార్, ఆనందపురం తహశీల్దార్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల స్థలంలో అనధికార నిర్మాణాలు కూల్చివేత



ఆనందపురం అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆనందపురంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులు బుధవారం కూల్చి వేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సాయంతో భారీ బందోబస్తు మధ్య చర్యలు చేపట్టారు. ఆనందపురం మజ్జివలస కొండ సర్వే నంబరు 276లో రెండున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని జూనియర్ కళాశాల నిర్మాణానికి పదేళ్ళ క్రితం కేటాయించారు. భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కాక పోవడంతో స్థలం ఖాళీగా ఉంది. కళాశాలను మాత్రం తాత్కాలికంగా ఆనందపురం ఉన్నత పాఠశాల భవనాలలో నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ఖాళీగా ఉన్న స్థలాన్ని స్థానికంగా ఉన్న కొంత మంది ఆక్రమించి రేకుల షెడ్లు, పక్కా భవనాలు నిర్మించారు. దీంతో చాల స్థలం ఆక్రమణలు పాలవడంతో ఇటీవల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఆయన ఆదేశాలు మేరకు తహశీల్దార్ శ్యాం ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది యంత్రాల సహాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు. సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హెూం గార్డు భార్యకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అకాల మరణం చెందిన హెూంగార్డు మహమ్మద్ హసం కుటుంబాన్ని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదుకున్నారు. బుధవారం భార్య జరీనా కౌషర్‌కి పోలీస్ ప్రధాన కార్యాలయంలో కారుణ్య నియామకాల కింద హెూంగార్డ్ గా ఉద్యోగం ఇప్పించారు. ఉద్యోగ నియామక ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. అలాగే కాంట్రిబ్యూషన్ ఫండ్ నుండి ఆర్థిక సాయాన్ని చెక్ రూపంలో అందజేశారు.

## 3వ జోన్‌లో 25న పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

(విశాఖపట్నం - ప్రభాతవార్త):

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ లో 24, 26 వార్డుల పరిధిలోని 25 వ తేదీన పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగునని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు టి. యల్. సుధాకర్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జీవీఎంసీ సీతమ్మధార టి పి టి కాలనీ ప్రాంతంలో 400 ఎమ్. ఎమ్ వ్యాసం గల మంచినీటి సరఫరా చేయు పైపు లైను మరమ్మతులకు గురైనందున తేదీ 25.10.2024 (శుక్రవారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దిగువ తెలిపిన ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. మాధవ జోన్ 24వ వార్డు పరిధిలో టి. పి .టి .కాలనీ, పి అండ్ టి కాలనీ, నక్కవానిపాలెం, గాంధీనగర్, చైతన్య నగర్, క్రాంతి నగర్, శారద స్కూలు ప్రాంతం అలాగే 26వ వార్డు పరిధిలో రామకృష్ణ నగర్, లలితా నగర్, శంకర మఠం మెయిన్ రోడ్, చిన్నారు, మంగళ వీధి తదితర ప్రాంతాలలో తాగునీటికీ అంతరాయం కలుగుతుందన్నారు.కావున ప్రజలకు అత్యవసరమైన ప్రదేశాలలో తాగునీటికి అసౌకర్యం కలుగకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందని, కావున నగర ప్రజలు తాగునీటికి కలుగు అసౌకర్యానికి సహకరించవలసిందిగా జీవీఎంసీ కమిషనర్ వారి తరపున కోరడమైనదని కార్య నిర్వాహక ఇంజనీరు తెలిపారు.

## నిర్మాణంలో ఉన్న ఆలయాల పరిశీలన



ఆనందపురం అక్టోబర్ 22, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ నిధులతో మండలంలోని వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న దేవాలయాలను అధికారులు బుధవారం పరిశీలించారు. యర్రవానిపాలెంలో దుర్గాదేవి ఆలయం, గోరింటలో పరదేశమ్మ ఆలయం, అరిగిమెరకలో అభయ ఆంజనేయ స్వామి ఆలయం, సియ్యాద్రిమెరకలో భూలోక మాంబ ఆలయం, కనమాంలో రామాలయం, గొంతిన వానిపాలెంలో దుర్గాదేవి ఆలయం నీళ్ళ కుండీలలో రామాలయం నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ మేరకు పరిశీలించిన అధికారులు దేవాలయాలను త్వరిత గతిన పూర్తి చేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కణమాం సర్పంచ్ ఆబోతు అప్పల రాము, పినిశెట్టి చింహాచలం నాయుడు, యర్ర రాము సింహాచలం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస రాజు, సహాయకులు అప్పారావు, నవీన్, అజయ్ పాల్గొన్నారు.

## ఐఎఫ్ఎంఎల్ డిపోలో దళితులకు ఉపాధి కల్పించాలి

ఆనందపురం అక్టోబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని వేముల వలసలో ఉన్న ఐఎఫ్ఎంఎల్ డిపోలో దళితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం డిపో మేనేజర్‌కు ఓ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సుబ్బన్న, ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ స్థానికంగా చాలా మంది నిరుద్యోగ దళిత యువకులు ఉన్నారని వారిని లోడింగ్, అన్ లోడింగ్ పనుల కార్మికులుగా తీసుకొని ఉపాధి కల్పించాలని కోరారు.

## పోలమాంబ ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం

### హరి హరపుత్ర అయ్యప్ప స్వామి శబరిపీఠం ఆధ్వర్యంలో...



ఆరిలోవ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ పోలమాంబ ఆలయం వద్ద శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో బుధవారం నుంచి వచ్చేనెల నవంబర్ 30వ తేది వరకు అయ్యప్ప స్వామి, భవాని భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం బృందం తెలిపారు. స్వామి మాల, భవాని మాల ధరించిన భక్తులందరూ విచ్చేసి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

ఆనందపురం అక్టోబర్ 23, ప్రభాతవార్త

ఆనందపురం విద్యుత్ సబ్ స్టేషన్‌కు సమీపంలో సర్వీస్ రోడ్డుపై మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఐటీబీపి బెటాలియన్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానిక సిఐ వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పందలపాక వద్ద ఉన్న ఇండో టిబెటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీ బీపీ) బెటాలియన్‌లో చింతపల్లి లవరాజు కానిస్టేబుల్ గా విధులను నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి లవరాజు విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై తాను నివాసం ఉంటున్న వేములవలస గ్రామం వస్తుండగా విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు చేరుకునే సరికి పెందుర్తి నుంచి వస్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో లవరాజు తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. లావరాజు భార్య పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలియోకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోండి : డా.సాయి సునీల్ కిషోర్

ఆరిలోవ, అక్టోబర్ 23, ప్రభాతవార్త



భారతదేశంలోని మేఘాలయలో ఇటీవల బయట పడిన పోలియో కేసు నేపథ్యం లోహాఈ ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా, పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలాఅవసరమని, పోలియో ఒక తీవ్రమైన వైరల్‌హాఅంటువ్యాధి అని, ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుందని మెడికవర్ హాస్పిటల్‌లోని చీఫ్ నియోనాటాలజిస్ట్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ క్లినికల్ హెడ్ డాక్టర్ సాయి సునీల్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇనాక్టివేటెడ్ పోలియో వ్యాక్సిన్ పోలియో వైరస్ వ్యాప్తిని ఆపడానికి నిరూపితమైన, సమర్థవంతమైన సాధనం. 6 వారాలకు వ్యాక్సిన్‌ను ప్రారంభించడం వల్ల పిల్లలు జీవిత కాల రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని అన్నారు. భారతదేశంయొక్క 12-సంవత్సరాల పోలియో-రహిత విజయం ఒక అసాధారణ ప్రజారోగ్య విజయం, ఇది విస్తృతమైన రోగ నిరోధక ప్రయత్నాల ద్వారా సాధ్యమైందని తెలిపారు. "భారతదేశం యొక్క పోలియో రహిత స్థితి శాశ్వతమైన విజయం అని చాలామంది అనుకుంటారు, కానీ మనం వేగవంతమైన కదలికలు కలిగిన ప్రపంచంలో జీవిస్తున్నామని, ఒక్క బిడ్డకు టీకా వేయక పోయినా వైరస్ తిరిగి వచ్చే ప్రమాదం వుంది, ముఖ్యంగా ప్రపంచవ్యాప్త వ్యాప్తి ఇప్పటికీ సంభవించేఅవకాశాలు వున్నాయి అని అన్నారు.హాఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అడ్వైజరీ కమిటీ ఆన్ వ్యాక్సిన్స్‌హాఅండ్‌హాఇమ్యునైజేషన్ ప్రాక్టీసెస్‌హాసిఫార్సు చేయబడిన టీకా షెడ్యూల్‌ను ఖచ్చితంగా అనుసరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ఇందులో నోటిహాద్వారాహాపోలియో వ్యాక్సిన్, 6, 10%-14హావారాలలో నిష్క్రియాత్మక పోలియో వ్యాక్సిన్, 16-18%హానెలలలో, మళ్లీహా4-6హాసం.లో బూస్టర్‌లు వేయించాలన్నారు. అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటంటే, టీకా అనేది వ్యక్తిగత రక్షణమాత్రమే కాదు, ఇది సమాజ ఆరోగ్యానికి సంబంధించినది అని ప్రతి బిడ్డకు పోలియో టీకాలు వేయించడం అనేది కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, జాతీయ ఆవశ్యకత. ప్రతి ఒక్కరూ ఐపివితో రోగనిరోధక శక్తిని కలిగి ఉన్నారని నిర్ధారించుకోవడం కీలకం అని అన్నారు.

## పీరియాడికల్ థ్రిల్లర్ సినిమా 31న విడుదల

### హీరో కిరణ్ అబ్బవరం




విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

శ్రీ చక్రాస్ ఎంటర్ టైన్మెంట్స్, కేఏ ప్రొడక్షన్స్ సంయుక్త పతాకం మీద నిర్మించిన పాన్ ఇండియా సినిమా క చిత్ర యూనిట్ బుధవారం విశాఖలో సందడి చేసింది. సినిమా ప్రమోషన్ లో భాగంగా విశాఖలో గల ఒక హెూటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో కిరణ్ అబ్బ వరం మాట్లాడారు. తాను తొలి సారిగా పాన్ ఇండియా సినిమాతో అడుగు పెడుతున్నాను అన్నారు. ఈ సినిమా ఈ నెల 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుంది అన్నారు. ఇదే రోజు కాకినాడ, రాజ మండ్రి నగరాల్లో కూడా సినిమా ప్రమోషన్ కార్య క్రమాలు జరుగుతాయి అన్నారు. సుజిత్, సందీప్ రచన, దర్శకత్వంలో సినిమా బాగా వచ్చింది అన్నారు. సామ్ సి.ఎస్.వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయే రెంజ్‌లో వుంటుంది అన్నారు. నయన సారిక, తన్వి రామ్ ఇద్దరు హీరోయిన్లకు ప్రాధాన్యత వుంతుంది అన్నారు. తాను కొంచెం గ్యాప్ తరువాత చేసిన కంటెంట్ వున్న సినిమా ఇది. ఇదొక పీరియాడికల్ థ్రిల్లర్ సినిమా అన్నారు. చిత్రం ట్రైలర్ గురువారం విడుదల చేస్తున్నాం. తన కెరీర్‌లో ఇదొక మంచి సినిమా అవుతుంది అన్నారు. ఇదొక కొత్త ప్రయత్నం అని ఆయన తెలిపారు. విశాఖ సిటీ తనకు ఎంతో సెంటిమెంట్ అన్నారు. సెంటిమెంట్ ఎస్ ఆర్ కళ్యాణ మండపం స్టోరీ ఆర్ కే బీచ్‌లో రాడుకున్న రోజులు మరచి పోలేదు అన్నారు. పాన్ ఇండియా కథ అనిపించింది అన్నారు. సినిమా మీద చాలా నమ్మకం మీద వున్నము. కొంచెం చెన్జ్ ఓవర్ కావాలి అని చేసిన సినిమా ఇది అని స్పష్టం చేశారు. అభినవ్ వాసు దేవ్ పాత్ర జర్నీ ఒక ఊరులో ఎలా జరిగింది అన్నది 1977లో బ్యాక్ డ్రాప్‌లో కథ నడుస్తుంది అని చెప్పారు. సినిమా టైటిల్ క ఎందుకు అనేది సినిమా క్లయిమాక్స ట్విస్ట్. ఇది పూర్తిగా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు. శరణ్య, అన్నపూర్ణ వంటి సీనియర్ నటులు నటించారు అని చెప్పారు. ఇందులో వింటెజ్ లుక్‌తో కొత్త గెటప్ లో కనిపిస్తాను అన్నారు. నిర్మాత గోపాల కృష్ణ రెడ్డి అభిరుచి ఉన్న నిర్మాత అని కొనియాడారు. కర్నాటకలో 25 రోజులు షూటింగ్, ఇంకా రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరిగింది. పోస్ట్ మేన్ పాత్రలో రిఫ్రెషింగ్‌గా వుంటుంది. నెగిటివ్ షేడ్స్ కూడా వున్నాయి. జాతర సాంగ్‌కి మంచి స్పందన వచ్చింది అని శంతోషం వ్యక్తం చేశారు.

### జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన

## హెూంగార్డ్‌ను అభినందించిన సీపీ బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



జాతీయ స్టాయి కిక్ బాక్సింగ్ ఛాం పియన్ షిప్ పోటిలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి విద్యార్థుల ప్రతిభ గుర్తిం చిన హెూంగార్డ్ నూకరాజును సీపీ శంఖబ్రత బాగ్చి అభినందించారు. సెప్టెంబర్‌లో డెహ్రాడున్, ఉత్తరాఖండ్ నందు జరిగిన 17 సీనియర్, 16 జూనియర్, 15 సబ్ జూనియర్, జాతీ య స్టాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటిలనందు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్న విద్యార్థులు 2వ స్టానం కైవసం చేసుకున్నారు. ఈ మేరకు హెూంగార్డ్ నూకరాజును బుధవారం సీపీ కార్యాలయంలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్‌పెక్టర్ హెూంగార్డ్స్, పాల్గొన్నారు.

## పట్టపగలు ఆలయంలో చోరీకి ప్రయత్నించిన పాత నేరస్తుని అరెస్ట్



(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త )

పట్టపగలు కంచరపాలెం పరిధిలోని ఓ ఆలయంలో చోరీకి ప్రయత్నించిన పాత నేరస్తుదుని క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం క్రైమ్ పోలీసులు అందించిన వివరాల మేరకు, ఈనెల 16న కైలాసపురంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలోకి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి, గుడి వెనుక వైపు తలుపు తాళాలు బద్దలుగొట్టి లోపలికి ప్రవేశించాడు. అక్కడే ఉన్న హుండీ తాళలను విరగగొట్టి తలుపు తెరవడానికి ప్రయత్నించగా, ఇంతలో గుడి వద్ద పనిచేస్తున్న ఓ మహిళ గట్టిగా కేకలు వేయడంతో అక్కడ నుండి దొంగ పారిపోయాడు. ఈ మేరకు అందిన ఫిర్యాదుతో కంచరపాలెం క్రైమ్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు నేతృతంలో బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. దీంతో కంచరపాలెం, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ దగ్గర పాత నేరస్తుడు అయిన యెజ్జల నాగరాజు(20)ను అదుపులోకి తీసుకొని విచారించగా ఆలయంలో చోరీకి ప్రయత్నించినట్టు ఒప్పుకున్నట్టు ఎస్ఐ సుదర్శన్ రావు తెలిపారు. నాగరాజు బర్మా కాలనీ, మస్జిద్ జంక్షన్ లో నివాస ఉంటున్నాడని మద్యం త్రాగటానికి డబ్బులు లేక చిన్న, చిన్న స్క్రాప్ దొంగతనాలు, తాళాలు వేసి ఉన్న ఆలయాలలో చోరీలు చేస్తూ ఆ వచ్చే డబ్బులతో జల్సా చేస్తున్నట్టు తెలిపారు. నాగరాజును గోపాలపట్నం సాయిబాబా గుడిలో దొంగతనం కేసులో 2023లో అరెస్ట్ అయ్యారని, ఇతనిపై పోలీస్ స్టేషన్లో 8 కేసులు ఉన్నట్టు ఎస్ఐ వెల్లడించారు. కేసు దర్యాప్తులో చెరుగ్గా పనిచేసిన సీఐ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావును, ఎస్సై సుదర్శనరావును, ఏఎస్ఐ రమణను క్రైమ్ డిసిపి లతా మాధురి, ఏ సి పి ఏ వెంకట్రావు అభినందించారు.

## దళిత యువకుడి హత్య కేసుపై ముమ్మర దర్యాప్తు చేయాలి: దళిత సేన డిమాండ్

( విశాఖ క్రైమ్- ప్రభాతవార్త ):



రెండేళ్ల క్రితం జరిగిన దళిత యువకుడు హత్య కేసులో ఎంతటి వారు ఉన్నా శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళితసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు డిమాండ్ చేశారు. కంచరపాలెం ఎన్ హెచ్ ఫైవ్ రోడ్డు దళిత సేన కార్యాలయం వద్ద బుధవారం ఉదయం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కేసు నమోదు అయ్యి రెండేళ్లు దాటినప్పటికీ ఆనాడు వైసీపీ ప్రభుత్వంలో పురోగతి లేదన్నారు. ఈ హత్య కేసు వెనుక మాజీ మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ ఉన్నాడని పోలీసులు గుర్తించినట్లు వార్తలు వెలువడినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వాలంటరీగా చేస్తున్న దళిత యువకుడిని ప్లాన్ ప్రకారం హత్య చేసి తప్పించుకున్న ప్రధాన నిందితుడి మాజీ మంత్రి తనయుడు శ్రీకాంత్ ని అరెస్టు చేసి దళిత యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అమలాపురంలో ఇద్దరు చిన్నపిల్లలతో చిరు ఉద్యోగంతో జీవనం సాగిస్తున్న దళిత యువకుడు కుటుంబం పూర్తిగా అన్యాయం అయిపోయిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని, ప్రధాన నిందితుడు శ్రీకాంత్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సేన నగర అధ్యక్షుడు పుచ్చా కామేశ్వరరావు, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, సిటీ సెక్రెటరీ పట్నాల ఝాన్సీ, లంకా రామారావు, సీతారాం, రాంజీ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఉచిత వైద్య శిబిరం

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త




పెందుర్తి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో " క్లోవ్ డెంటల్ క్యాంప్ " వైద్యులు డాక్టర్ ఆరతి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి వివిధ రకాల దంత సమస్యలపై అవగాహన కల్పిస్తూ దంత పరీక్షలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పి. తారకేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతినెల నిర్వహించే "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం "లో ఈ నెల హెల్తీ ఇండియాలో భాగంగా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, పోషకాహారంతో కూడిన ఆహారపు ఆ లవాట్లు ఉండాలని సూచించారు. డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే దంత పరిరక్షణ ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందానికి ఉత్తరాంధ్ర పాఠశాల ఎ జి ఎం. ఎమ్.వి సురేష్, పాఠశాల రీజినల్ ఇన్చార్జ్ మహమ్మద్ అలీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఎస్ వి గోవిందరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం ఆర్ వి శేషగిరి, అసిస్టెంట్ డీన్ హాఫసా, ప్రైమరీ ఇన్చార్జ్ వి. ధనలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ టి. శోభ ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్‌కు కారణమవుతున్న కర్రీ పాయింట్లు, టీ స్టాళ్ళు

### - వేడి టీ, వేడి వంటకాలు కవర్లలో ప్యాకింగ్ -జనం ప్రాణాలను తోడేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి

వి.ఆర్.పురం,అక్టోబర్ 23,ప్రభాతవార్త



క్యాన్సర్ ఈ పేరు ఇప్పుడు తెలియని, వినని వారంటూ ఎవరు ఉండరని చెప్పవచ్చు. ఒకప్పుడు వందకు ఒక్కరు లేక ఇద్దరు మాత్రమే, క్యాన్సర్ బారిన పడి మృత్యువాత పడేవారు. మారిన మనిషి జీవనశైలి క్యాన్సర్ కు స్వాగతం పలుకుతుందంటే, నమ్మలేకున్న ఇది నిజం. నేడు పట్టణాల నుండి మొదలుకొని, పల్లెటూర్లలో నివసించే ప్రజల వరకు, ప్రతీ ఒక్కరు బిజీ,బిజీ జీవితానికి అలవాటు పడ్డారు. సమయాభావంతో కొందరు, సౌకర్యాలు లేమితో మరికొందరు,నేడు ఉదయం నిద్రలేచి ఉదయం టీ,కాఫీ, టిఫిన్, మధ్యహ్నం భోజనం, రాత్రి టిఫిన్ లేదా భోజనం వరకు అన్ని తినుబండారాలు ప్లాస్టిక్ కవర్లలోనే తెచ్చి తింటు,తమకు తెలియకుండానే క్యాన్సర్ రేణువులను కడుపులోకి పంపిస్తున్నారు.

### ఆహార పదార్థాల మాటున ప్లాస్టిక్ తో క్యాన్సర్ సోకుతుంది ఇలా......


ఆహార పదార్థాల మాటున, ప్లాస్టిక్ తో ప్రజలకు సులభంగా క్యాన్సర్ చేరువ అవుతుందని వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ గ్లాసుల్లో వేడి వేడి టీ,కాఫీ తాగినా, ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసిన వేడి వేడి కూరలు, భోజనాలు, బిర్యానిలు తరచూ తిన్నా,క్యాన్సర్ బారిన పడతారని వైద్యులు చెప్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు,వస్తువుల ద్వారా తరచు చల్లని ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకునే వారి పై క్యాన్సర్ ప్రభావం 5% పడుతుంటే, అదే ప్లాస్టిక్ కవర్లు, వస్తువుల ద్వారా వేడి వేడి పానియాలు, ఆహార పదార్థాలు తీసుకునే వారి పై క్యాన్సర్ ప్రభావం 90% శాతం ఉంటుందంటున్నారు. దీన్ని బట్టి పరిశీలిస్తే, కర్రీ పాయింట్లు,టీ స్టాళ్ళు మనకు తెలియకుండా క్యాన్సర్ కు కారణమవుతున్నాయని స్పష్టంగా చెప్పవచ్చు.



### విద్యార్దులు, దినసరి కూలీల పై ప్లాస్టిక్ విపరీత ప్రభావం........

పట్టణాల్లోని హాస్టళ్ళలో ఉండి చదువుకునే విద్యార్దులు, పొలం పనులు, ఇతరత్ర పనులు చేసుకునే దినసరి కూలీలు ఎక్కువగా ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసే టీ,కాఫీ, భోజనాలు తీసుకుంటున్నట్లు కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. పై క్యాటగిరిలకు చెందినవారే తమకు అవగాహన లేక, ఏడాది లో నెలల తరబడి వేడి ఆహారపదార్థాలను ప్లాస్టిక్ కవర్ల ద్వారా తీసుకుంటున్నారు. ఇదే విధంగా హైద్రాబాద్ లో నివాసం ఉండే ఒక జంట, ఉదయం టీ,కాఫీ,మధ్యహ్నం భోజనం, రాత్రికి చపాతి లాంటి తినుబండారాలను ప్లాస్టిక్ కవర్ల ప్యాకింగ్ ద్వారా తీసుకోగా, మూడేళ్ళకే భర్త క్యాన్సర్ బారినపడి చనిపోయాడు.

### పర్యావరణంతో పాటు ప్రజల ప్రాణాలను తొడేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి........



ప్రజలు ఇంతకాలం ప్లాస్టిక్ ద్వారా పర్యావరణానికే ప్రమాదమని భావించారు. అదే ప్లాస్టిక్ మనిషిని క్యాన్సర్ కొరల్లోకి నెడుతుందని చాలా మంది గుర్తించలేకపో తున్నారు. ప్లాస్టిక్ నీటిని కలుషితం చేస్తుంది. భూమి పొం లను దెబ్బతీస్తుంది. మనిషిని క్యాన్సర్ కు గురిచేస్తుంది. భూ మిపై సహజంగా మొల కెత్తాల్సిన మొక్కలను మొక్క దశలోనే అంతం చేస్తుంది. అనేక జీవరాసుల సంతానోత్పత్తి జరగ కుండా నివారించగల్గుతుంది. ఎన్నో అరుదైన జీవరాసుల మనుగడే లేకుండ చేయగలుగు తుంది. చివరకు ప్రకృతి వినాశనానికి సైతం ప్లాస్టిక్ కారణమవుతుంది. ఇంతటి ప్రమాదకరమైన ప్లాస్టిక్ వినియోగం పై అదికారుల్లోనే కాదు, సామాన్య ప్రజలు,పౌరుల్లో సైతం చైతన్యం రాకుంటే,రాను రాను మనిషి మనుగడకే ప్రమాదం లేకపోలేదు.

## ఉపాధి హామీ పనుల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు: ఎండిఓ "దెందుకూరి"



నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

మండలంలోని చేపడుతున్న ఉపాధి హామీ పనులు విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఏ ఒక్కరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు తోపాటు సిబ్బందితో పలువురు సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు చేసిన పనులు భవిష్యత్తులో చేయబోయే పనులు వివరించారు ఏపీవో భాగ్యవతి ఉన్నారు.

## తొమ్మిది గిరిజన గ్రామాలకు వెళ్లే రహదారి గండ్లను పూడ్పించిన ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి అక్టోబర్, 23, ప్రభాతవార్త



మండలంలో వాతంగి గ్రామం నుండి తొమ్మిది గ్రామాలకు వెళ్లేందుకు 18 సం. క్రితం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణ లో ఏర్పాటు చేసిన బి.టి.రహదారి నేడు ఓగిపాలెం గ్రామసమీపంలో ప్రమాదకరంగా మారింది. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తాత్కాలికంగా గండ్లను లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, వాతంగి సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్ బుధవారం పూడ్పించారు. ఓగిపాలెం, ఒకుర్తి, బట్టావారివీధి, లోదొడ్డి, పూదేడు, కొత్తపూదేడు, పాకవేల్తి, కేశవరం, కిండంగి గ్రామాల వారి ఇదే రహదారిని నిత్యం వినియోగిస్తుంటారు. రహదారి సమస్య పూర్తిగా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పట్టించుకోవాలని రామారావు, సుబ్బలక్ష్మి, అర్జున్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ పోతురాజు., సచివాలయం సెక్రటరీ శ్రీనివాస్ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజ, గ్రామస్తులు కుదుముల రాజబాబు, రెడ్డి.రమణ, ఎల్లెం గోవింద్. శెట్టిపల్లి చంద్రమౌళి, యం రవి పాల్గొన్నారు

## భూమి సర్వే భవిష్యత్ తరాలకు చాలా ఉపయోగం..



### తహసీల్దారు కె.సూర్యారావు

రాజవొమ్మంగి అక్టోబర్, 23, ప్రభాతవార్త

సమగ్ర భూ సర్వే భవిష్యత్ తరాలకు చాలా ఉపయోగకరమని తహసీల్దారు కె.సూర్యారావు అన్నారు. సర్వేలో నమోదు చేసి వివరాలలో తప్పులు ఉంటే తెలిపి సరిచేయించుకోవడానికి గ్రామసభలని గిరిజన రైతులకు ఆయన వివరించారు. బుధవారం మిరియాలవీధిలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు జరిగింది. భూసర్వేలో రైతులు వివరాలను సర్వేయర్లు సభలో వెల్లడించారు. తహసీల్దారు కె.సూర్యారావు ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో సంపతి నాగేశ్వరరావు, సర్వేయర్లు శివ, అప్పన్నబాబు, రాంబాబు, అప్పన్నరెడ్డి , గ్రామపెద్ద కుంజం అబ్బాయిదొర, రైతులు పాల్గొన్నారు.

#### రాజవొమ్మంగి పంచాయితీ కార్యదర్శిగా శ్రీనివాసరావు

రాజవొమ్మంగి పంచాయితీ కార్యదర్శిగా శ్రీనివాసరావు శంఖవరం మండలం నుండి బదిలీపై వచ్చి విధుల్లో చేరినట్లు ఎంపీడీఓ.లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. జడ్డంగి పంచాయితీ కార్యదర్శి పావని రాజమండ్రి బదిలీపై వెళ్లారన్నారు. జడ్డంగి కార్యదర్శిగా ఎవరూ రాలేదు. అమినాబాద్ సచివాలయ వ్యవసాయ సహాయకులుగా పనిచేసిన గంగాభవాని ఏ. ఇ.ఓ గా ప్రమోషన్ రావడంతో ఇదే మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో విధుల్లోకి చేరారని ఎంపీడీఓ తెలిపారు. శరభవరం సచివాలయ సర్వేయరుగా నీలిజ విధుల్లోకి చేరారు. ఎల్లవరం నుండి బదిలీ పై నీలిజ రావడం జరిగిందని ఎంపీడీఓ అన్నారు.

## ప్రశ్నల వర్షం కురిపించిన ప్రజాప్రతినిధులు

### నీళ్లు నమిలిన అధికారులు


మాకవరపాలెం అక్టోబర్, 23, ప్రభాతవార్త



మాకవరపాలెం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో గౌరవ ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. ఈ మేరకు బుధవారం మాకవరపాలెం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రుత్తల ఎర్రాపాత్రుడు అధ్యక్షతన ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. మండల వ్యవసాయ అధికారి చిరంజీవి శాఖ పరంగా జరుగుతున్న నివేదికను వినిపిస్తున్న సమయంలో సభలో ప్రజాప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఇటీవల ప్రభుత్వం రైతులకు అందజేసిన వరి విత్తనాలు కేలీలు,నాణ్యత లేకపోవడం రైతులు భారీ స్థాయిలో నష్టపోయారని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను నిలదీశారు. ప్రభుత్వమే నేరుగా నాణ్యతలేని విత్తనాలు సరఫరా చేస్తే రైతులు ఎవరికి చెప్పుకోవాలంటూ కొండల అగ్రహారం సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియమ్మ ఆరోపించారు. సేంద్రియ వ్యవసాయం పేరుతో జీవామృతం తయారు చేస్తున్నారని చెబుతున్న అధికారులు కనీసం సర్పంచిగా నేనెప్పుడూ చూడలేదు అన్నారు. కార్యక్రమంలో గ్రామీణ మంచినీటి విభాగం ఇంజనీర్ శివకుమార్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పలు గ్రామాల్లో పనులు పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఈ సమయంలో మాకవరపాలెం ఎంపీటీసీ సభ్యులు రుత్తల సర్వేశ్వరరావు (సర్రావు) కొండల అగ్రహారం గ్రామ సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ మామిడిపాలెం సర్పంచ్ బుద్ధా రమణ గ్రామాల్లో త్రాగునీటి సరఫరా సరిగా జరగలేదని ప్రజలు నానా అవస్థలతో పడుతున్నారని ఆరోపించారు. లచ్చన్న పాలెం వాటర్ స్కీమ్ నిర్మాణం చేపట్టి చేపట్టే వారు ఎవరో ఆ కాంట్రాక్టు ప్రజాప్రతి నిధులు ఎవరికీ తెలియదని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఎందుకు మాకు పరిచయం చేయలేదంటూ ఆరోపించారు. గత కొన్ని రోజులుగా మంచినీటి సరఫరా సరిగా లేదని దీనిపై ఇంజనీర్ శివ కుమార్ సమాధానం చెప్పాలంటే సభలో ప్రజా ప్రతినిధులు పట్టుపట్టారు. సమావేశంలో బూరుగుపాలెం ఎంపీటీసీ సభ్యులు రుత్తల ఎర్రపాత్రుడు మాట్లాడుతూ అన్–రాక్ భూ నిర్వాసితుల గ్రామంలో భూములు కోల్పోయిన రైతులు నివాసం ఏర్పాటు చేసుకుంటే కంపెనీవారు దౌర్జన్యం చేసి ఇల్లు కూలగొట్టిన సంఘటనపై ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. దీనిపై స్పందించిన స్థానిక ఎస్సై దామోదరావు సమాధానం చెబుతూ ఇచ్చిన ఫిర్యాదు పై 18 మందిని గుర్తించినట్లు తెలిపారు. వీరిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని సభలో ఎస్ఐ సమాధానం ఇచ్చారు. భూనిర్వాసితుల ఇల్లు నిర్మాణం పై కంపెనీ సిబ్బంది దాడి చేసిన విషయమై డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ నిర్వాసితులకు నిర్మాణం చేపట్టే భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని దీనిపై ఎవరికీ ఎటువంటి హక్కులు కల్పించలేదని తెలియజేశారు. భూమి ప్రభుత్వాన్ని అయినప్పుడు కంపెనీ సిబ్బంది ఎలా దాడి చేస్తారు అంటూ ఎలా పాత్రుడు ప్రశ్నించారు. అనంతరం కొంతమంది ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కంపెనీ పునరావాస గ్రామంలో కొంతమంది బినామీ పేర్లతో స్థలాలు కాజేసారంటూ ఆరోపించారు. దీనిపై అధికారులు స్పందించి విచారణ చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న సేవలను వైద్యాధికారి సీతాలక్ష్మి విద్యుత్ శాఖ ఇంజనీర్ బాలకృష్ణ గృహ నిర్మాణ ఇంజనీర్ శేఖరాపరమైన నివేదిక చదివి వినిపించారు. రాచపల్లి ఎంపీటీసీ సభ్యులు ఆర్ వై పాత్రుడు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు కొత్త తోటపాలెం సర్పంచ్ గవిరెడ్డి ప్రసాద్ మామిడిపాలెం సర్పంచ్ బుద్ధా రమణ పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖమంత్రి రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

ఎలమంచిలి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి అభి జిత్ కంపెనీ లాకౌట్ పై చర్చించారు దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం.ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమరావతి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలిశారు సందర్భంగా అచ్యుతాపురం లోని అభిజిత్ కంపెనీ లాక్ అవుట్ పై చర్చించారు ఈ కంపెనీ లో సుమారు 3000 కుటుంబాలకు రోడ్డున పడుతున్నాయని తక్షణమే తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామసభలతోని సమస్యలు పరిష్కారం : వీఆర్వో శెట్టి రవి



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 23, ప్రభాతవార్త

గ్రామ సభలతోనే సమస్యలు పరిష్కారం అవుతుందని సోవ్వా పంచాయతీ వీఆర్వో శెట్టి రవి అన్నారు. బుధవారం ఒడియా వలస గ్రామంలో జాయింట్ కలెక్టర్, తాసిల్దార్ వారి ఆదేశాల మేరకు ఆ గ్రామ గిరిజనులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాట్ ల్యాండ్ రిజిస్ట్రేషన్, నోటిఫికేషన్ కోసం రీ సర్వే పూర్తి అయిన గ్రామాలకు గ్రామసభలతో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఆ రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. రీ సర్వేలో ఇటువంటి అభ్యంతరాలు ఉన్న రైతులందరూ దరఖాస్తు చేసుకుంటే వాటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సంజిత, రైతులు పాల్గొన్నారు.

## అనాధికారికంగా తరలిస్తే చర్యలు తప్పవు

### అరుకు అటవీ శాఖ రేంజ్ అధికారి పి. శ్రీనివాసరావు





దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 23, ప్రభాతవార్త

మండలంలోని ఒడిస్సా- ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలైన సోవ్వా పంచాయతీ కాంగువలస, మాలివలస, పనస వలస, ఒడియా వలస, గొప్పల వలస తదితర గ్రామాల్లో సిల్వర్ ఓక్,నీలగిరి, అకేసియా అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా కలప తరలిస్తే చర్యలు తప్పవని అటవీ శాఖ అరకు రేంజ్ అధికారి పి. శ్రీనివాసరావు హెచ్చరించారు. బుధవారం ఒడిశా రాష్ట్రానికి తరలి వెళు న్నట్లుగా, అందులో ఫారెస్ట్ సిబ్బంది హస్తము ఉన్నట్లుగా వచ్చిన ఆరోపణల కారణంగా బుధవారం పంచాయతీలో సందర్శించి అనధికారికంగా నరుకుతున్న చెట్లను ఒడిస్సా రాష్ట్రానికి తరలి వెళ్తున్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలగిరి, అకేసియా చెట్లును నరికి స్టాక్ ఉంచడం జరిగింది. అవి అనాధారికంగా ఉంచినట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. దీనిపై వాస్తవాలను వెలుగు తీసి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

## సర్వసిద్ధి డాక్టర్ ప్రసాద్‌కు 'భారత్‌శ్రీ' జాతీయ అవార్డు..

### పలువురు అభినందనలు

నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



ఎస్ రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ కు జాతీయ అవార్డు "భారత్ శ్రీ" దక్కింది . బుధవారం స్థానిక విలేకర్లకు ఇచ్చిన సమాచారం మేరకు వైద్య ఆరోగ్య సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని జాతీయ అంతర్జాతీయ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా సులభ రీతిలో చెప్పి ప్రజల్ని చైతన్య వంతులుగా చేయటానికి చేసిన కృషికి గుర్తింపుగా సౌత్ ఇండియా మొత్తానికి ఏకైక వ్యక్తిగా డాక్టర్ ప్రసాద్ ను భారత్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ అవార్డు వచ్చే నెల 10 వ తేదీన న్యూ ఢిల్లీలో కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్ హాలులో ప్రదానం చేస్తామని హరియాణాకు చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఫౌండర్ గుంజన్ మెహతా నుంచి ఉత్తర్వులు అందాయి. గతంలోనూ డాక్టర్ ప్రసాద్ చేసిన సేవలకు మదర్ థెరిస్సా సేవ రత్న రాష్ట్రస్థాయి అవార్డు, ఆంధ్ర రత్న రాష్ట్రస్థాయి అవార్డు, డాక్టరేట్ అవార్డు దక్కాయి. 'భారత్ ' జాతీయ అవార్డుకు ఎంపిక కావడంపై జిల్లా మలేరియా అధికారి కె.వరహాలు దొర, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి పి.జె.ఎం.అర్.పి.నాయుడు, సర్వసిద్ధి పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఎస్వి శక్తిప్రియ, డాక్టర్ ఎస్ వాసంతి, శ్రీరాంపురం పీహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ పి. కావ్య, డాక్టర్ వై. తులసి నవీన అభినందనలు తెలిపారు.

## జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హాకీ జట్ల ఎంపిక..!

నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త





అనకాపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహణలో ఉమ్మడి విశాఖ జిల్లాల అంతర్ పాఠశాలల అండర్ 14 హాకీ బాలబాలికల జట్ల ఎంపిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని హెట్టిరో క్రీడమైజనులు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. వి. నాగేశ్వరరావు క్రీడా జట్టుల ఎంపిక విషయాలను ముందుగా వివరించారు. మండల కేంద్రం హాకీ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన ఎంపిక కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు ఏనుగుపల్లి రత్నం, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాణి లలిత జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పోలునాటి నానాజీ ల చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ ఎంపిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 360 మంది క్రీడాకారులు తరలిరాగ ఇక్కడ జట్ల ఎంపిక చేసిన వారు నవంబర్ 8,9,10 తేదీలలో నక్కపల్లి లో నిర్వహించే 68వ స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అండర్ 14 హాకీ పోటీలలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలోబియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, గాజులు రామచంద్ర రావు. కొల్నాటి నానాజీ.హై స్కూల్ చైర్మన్ అడ్దూరి శ్రీను, పట్టణ టీడీపీ అధ్యక్షుడు అడ్దూరి లోవరాజు.. కొప్పిశెట్టి వీరబాబు,అనకాపల్లి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సిహెచ్ వెంకట్రావు, కేఎం నాయుడు ,వ్యాయామ ఉపాధ్యాయులు, బిబి, లక్ష్మి,ఎల్ రమణ, జి రాజు,ఎస్ శ్రీనివాసరావు, నరసింహమూర్తి, కోచ్ రాంబాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ




నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

మండలంలోని చిన్నదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రవీంద్ర నాథ్ ఠాగూర్ ఇంగ్లీషు క్లబ్ వ్యవస్థాపకుడు వై.వెంకట రమణ ఆధ్వర్యంలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా బుధవారం అందజేశారు. ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న వారికి స్టడీ మెటీరియల్ ఎంత ఉపయోగపడుతుందని ఏడిది వెంకట్రావు చెప్పారు. ఈ క్లబ్ విద్యార్థులకు పరీక్షలు ప్రోత్సహించేందుకు , ఆర్థిక ప్రయోజనం పొందుటకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్ష లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రతీ సంవత్సరం 12000 వేలు నగదు నాలుగు సంవత్సరాలు పాటు అందజేస్తారని ఏడిద చెప్పారు. గత సంవత్సరం కూడా మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత మాట్లాడుతూ వెంకట్రావు మాస్టర్ సేవలను కొనియాడారు.

## టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి 'బోడపాటి'

నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



విజయవాడలో బుధవారం జరిగిన టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ వేములపాటి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్ తో పాటు పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ వేములపాటిని ఘనంగా సత్కరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి స్పైరాక్స్ కంపెనీ విరాళం

అనకాపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.2,50,000/- చెక్కును బుధవారం జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ కు అందజేసారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రాంబిల్లి మండలం గురజాపాలెంలోగల స్పైరాక్స్ లైఫ్ సైన్స్ప్రై లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం ఉద్యోగులు నుండి సేకరించిన రూ.2,50,000/-(రెండు లక్షల యాబదివేల రూపాయలు) చెక్కును కంపెనీ మేనేజింగు డైరెక్టరు ఎస్.వి. రావు తరపున డిప్యూటీ జనరల్ మేనేజరు సిహెచ్.వి. రాంప్రసాద్ జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ కు కలెక్టరేట్ చాంబరు లో కలిసి అందజేసారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోలు ఇఇ పి.ముకుందరావు, ఇంజనీరింగు డిపార్టుమెంటు జె. జగదీష్, హెచ్.ఆర్. వి.వాసు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వెలుగు సిసి మృతి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 23, ప్రభాతవార్త

అనారోగ్యంతో వెలుగు సిసి మృతి చెందినట్లు కుటుంబికులు తెలిపారు. కుటుంబీలుకులు అందించిన వివరాల ప్రకారం తూటంగి పంచాయితీ దాతూరు గ్రామానికి చెందిన కొర్ర రామ్ చందర్ వెలుగు పథకంలో సిసిగా ఉద్యోగం చేస్తున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ చనిపోయారు. బుధవారం ఆయన స్వగ్రామంలో అంతక్రియలు నిర్వహించారు. వెలుగు సిసి మృతి పట్ల బంధువులు, తోటి ఉద్యోగులు హాజరై సంతకం వ్యక్తం చేశారు.

## ఘనంగా రాయి రమేష్ పుట్టినరోజు వేడుకలు



నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

విశ్రాంతి ఉపాధ్యాయులు, యుటిఎఫ్ రాష్ట్రస్థాయి మాజీ నాయకులు, సమతా గ్యాస్ ఏజెన్సీ డైరెక్టర్ రాయ రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలను అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. రమేష్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్, వైఎస్ఆర్సిపి నాయకులు గుటూరు శ్రీను, జగతా శ్రీను, రామకృష్ణ తోపాటు ఇందుకూరి రవిరాజు ,సుధా రాజు, దండు బలరామరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ తోపాటు పలువురు ఉన్నారు.

## కంటి ఆపరేషన్లకు 30 మంది తరలింపు

రాజవొమ్మంగి అక్టోబర్, 23, ప్రభాతవార్త



జిల్లా అంధత్వ నివారణ సంస్థ డి.పి.యం వారి ఆధ్వర్యంలో మండలంలో గల మూడు పి.హెచ్.సిల నుండి 30 మందిని కంటి అపురేషన్లకు విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి బుధవారం పంపించడం జరిగిందని జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి కంటి వైద్యులు డా.అరవింద ఫణికుమార్ తెలిపారు. జడ్డంగి పీహెచ్ సి నుండి 20 మంది, రాజవొమ్మంగి 8 మంది, లాగరాయి నుండి ఇద్దరు వెళ్లారన్నారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, డా.నాగార్జున, డా.సుస్మ, డా. ముఖర్జీ, డా.ఉషశ్రీ, డా.నాగార్జున, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొలంబడి ద్వారా మేలైన యాజమాన్య పద్ధతులు ఆచరించాలి




### వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్.

నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం గ్రామము లో ఇండ్ గ్యాప్ పొలం బడి కార్యక్రమము బుధవారం నిర్వహించారు. చీడపీడలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో సమగ్ర సస్యరక్షణ చర్యలే కీలకమని బిసిటీ – కృషి విజ్ఞాన కేంద్రం, సస్యరక్షణ శాస్త్రవేత్త, బండి నాగేంద్రప్రసాద్ వివరించారు. ఇందులో ప్రధానం గా సిఫార్సు మేర ఎరువులు యాజమాన్యం, తెగుళ్ళు పురుగులు ఉధృతి దృశ్యా యాజమాన్యం చేపట్టడం ముఖ్యం గా మేలైన యాజమాన్య పద్ధతులు గట్లు శుభ్రము గా ఉంచుకోవడం, పక్షి స్థావరాలు ,వేప నూనె వాడటం ద్వారా పంటలో విష వ్యర్థాలు ,అవశేషాలు నివారించవచ్చు అని వివరించారు. పొలం గట్లపై బంతిపూల మొక్కలను నాటుకోవడం ద్వారా దోమను తగ్గించడంతోపాటు, తెగుళ్లను రాకుండా చేయవచ్చని అన్నారు. ఇలా మేలైన యాజమాన్య పద్ధతులు ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమము లో ఏ ఈ ఓ సత్యనారాయణ, వి ఏ ఏ రాకేష్ ,గ్రామ పెద్దలు , రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు

అనకాపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



తెలుగు సినిమా మార్కెట్ ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు స్థానిక రామచంద్ర థియేటర్ లో పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ డివివి గోపాల్ రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా మార్కెట్ ని పెంచిన ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు మా థియేటర్లో అభిమానులు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అభిమానుల హర్షద్వానాల మధ్య పుట్టినరోజు కేకు కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. అలాగే థియేటర్ స్టాఫ్ కి దుప్పట్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీవీఎల్ యన్ రాజు, గౌరవాధ్యక్షులు ఆళ్ళ ప్రవీణ్ కుమార్ సెక్రెటరీ కాండ్రేగుల జోగేంద్ర, కోశాధికారి కొణతాల అరవింద్, అశోక్, నారి, ఆళ్ల ప్రసాద్, వుమ్మలాడ కార్తీక్, ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పాలు బ్రెడ్స్ పంపిణీ చేశారు. అలాగే స్థానిక సత్యా థియేటర్లో స్టాఫ్ కి దుప్పట్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ అల్లూరి జిల్లా ప్రథమ మహాసభ

### నూతన జిల్లా సమితి ఎన్నిక

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వి. కృష్ణరావు, కె. రా అనిజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక




పాడేరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) జిల్లా ప్రథమ మహాసభబుదవారం ఘనంగా నిర్వహించారు. అన్ని మండలాల నుంచి విద్యార్థి నాయకులు కదలి వచ్చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సందర్భంగా ర్యాలీ చేసి, మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫణింద్ర ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులుగా వి. కృష్ణరావు, ప్రధాన కార్యదర్శి గా కె రాజశేఖర్ లతో 23 మందితో కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫణింద్ర గారు విద్యార్థులులతో ప్రసంగిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఒక్క ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు విద్యార్థులను ఏకం చేసి పోరాటాలు నిర్వహించారని కోరారు. విద్యార్థుల గుండెచప్పుడు ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలకు శ్రీకారం చుడతామని, విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి తోడుగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో జరగబోయే పోరాటాలకి విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాబ్జి ,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ , ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాజుబాబు,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు రాధకృష్ణ, అమర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ రైతులకు గిట్టుబాటు ధర అందించండి..

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త

అరకు కాఫీకి గిట్టుబాటు ధర అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఐటిసి కంపెనీ అధికారులు, కాఫీ అధికారులతో కాఫీ విక్రయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు కాఫీని గిరిజన రైతులు ఆర్గానిక్ విధానంలో సాగు చేస్తున్నారని కాఫీ రైతులకు మంచి ధర చెల్లించాలని స్పష్టం చేసారు. చింతపల్లి మాక్స్ సంస్థ సేకరిస్తున్న కాఫీని బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తామన్నారు. కాఫీ సేకరణలో తగిన నాణ్యతలు పాటించాలని సూచించారు. కాఫీ రైతుకు జియో ట్యాగింగ్ చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాఫీ నాణ్యతలపై లైజాన్ వర్కర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు. చింతపల్లి మాక్స్ సంస్థ ఈ ఏడాది 600 టన్నుల పార్చిమెంట్ కాఫీని ఉత్పత్తి చేస్తోందన్నారు. గిరిజన కాఫీని బహిరంగ వేలంలో విక్రయిస్తామన్నారు. గత రెండు సంవత్సరాలను అరకు కాఫీ ఫైన్ కప్ అవార్డును పొందుతోందన్నారు. ఐటిసి అధికారులు వాసు దేవ మూర్తి, కిరీట్ పాండే మాట్లాడుతూ మాక్స్ కాఫీ వేలంలో పాల్గొంటామని చెప్పారు. కాఫీ విక్రయాలు, వేలం సమయంలో సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కాఫీ బోర్డు డి. డి. ఎస్. రమేష్, ఐటిడి ఏ కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, ఐటిడి ఏ ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు ఇకనైనా అందించండి

అనకాపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



నాగులాపల్లి గ్రోయిన్ కు మరమ్మతులు చేసి రైతులకు ఇకనైనా సాగునీరు అందించాలని మునగపాక మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. అనకాపల్లి విజయరామరాజుపేట జీవీఎంసీ పరిధిలో గల. నాగులపల్లి గ్రోయిన్ ను ఇరిగేషన్ ఏఈ. పి. ప్రవీణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులపల్లి గ్రోయిన్ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా డ్యామేజ్ అయిందని అన్నారు. అలాగే అనకాపల్లి జీవీఎంసీ చెత్తాచెదరంతో పంట కాలువ పూర్తిగా నిండిపోయినందున మునగపాక మండలంలో ఎనిమిది గ్రామాలకు సంబంధించిన రైతులకు పంట పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. రైతులు ఈ సమస్యపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు ఫిర్యాదు చేయగా, అసంపూర్తిగా ఉన్న పనులను ఐడెంటిఫై చేసి ఎస్టిమేషన్ తయారుచేసి రైతులు పంట పొలాలకు పుష్కలంగా నీరు అందేలా చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారని అన్నారు.

# కొయ్యూరు ఇంచార్జి ఎంపీడీవోగా ఎస్కేవీ ప్రసాద్



కొయ్యూరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త

ఇన్చార్జి ఎంపీడీవోగా ప్రస్తుతం ఇక్కడ ఈఓపిఆర్డి గా విధులు నిర్వహిస్తున్న ఎస్ కె వి ప్రసాద్ నియమితులయ్యారు. అయితే ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కొయ్యూరు ఎంపీడీవోగా బి. రమేష్ నాయుడును ఉన్నతాధికారులు నియమించారు. ఆయన ఎంపీడీవో గా జాయినై, వెను వెంటనే సెలవుపై వెళ్లడంతో, ప్రస్తుతం ఈవోఆర్డీగా విధులు నిర్వహిస్తున్న ఎస్కేవీ ప్రసాద్ ను ఇన్చార్జి ఎంపీడీవోగా నియమించి, పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

# జిల్లా ఎస్పీని కలిసిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం

అనకాపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండు సీతారాం జిల్లా పోలీస్ కార్యాలయం లో కలిసి బాలల హక్కుల పరిరక్షణకై కమిషన్ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనకాపల్లి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ నిమిత్తం తీసుకోవలసిన చర్యలు, వివిధ శాఖల సమన్వయంతో అనకాపల్లి జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కి తెలియజేశారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టాలని, బాలల పై జరిగే అకృత్యాలు అరికట్టేందుకు పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, నిందితులకు శిక్షలు పడే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు సేవించ కుండా ఉండేందుకు అవగాహన కల్పించాలని తెలిపారు. బాల కార్మికులు నిర్మూలించేందుకు జిల్లా పోలీసులు సహకరించాలని సీతారాం కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కె. అనంతలక్ష్మి, బాలల సంరక్షణ అధికారి ఎం. రమేష్, పి.ఓ.ఎన్.ఐ.సి కే.ఎల్. మనోహర్, పి.ఓ.ఐ.సి.పి. లక్ష్మి లు పాల్గొన్నారు.

# అంటార్కిటిక్ ఖండంకు బయలుదేరే భారత శాస్త్రవేత్తల బృందానికి గిరిజన వ్యక్తి నాయకత్వం





పాడేరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త

పర్యావరణ అధ్యయనం కొరకు అంటార్కిటిక్ ఖండంలో ప్రయాణిస్తున్న భారత శాస్త్ర వేత్తల బృందానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి పరదాని రమణ మూర్తి. ఈయన హుకుంపేట మండలం తడిగిరి పంచాయితీ, ఉక్కుర్బ గ్రామం. నిరు పేద కుటుంబం లో జన్మించి ఆంధ్ర విశ్వ విద్య కళాశాలలో మాస్టర్ డిగ్రీ బయో ఫిజిక్స్ కోర్సు పూర్తి చేసి భారతీయ భూ అయస్కాంత పరిశోధనా కేంద్రం విశాఖపట్నం లో శాస్త్రవేత్త గా విధులు నిర్వహిస్తూ ,ఈ సంవత్సరం 2024-25, అంటార్కిటిక్ ఖండమునకు బయలు దేరి శాస్త్రవేత్తల బృందానికి లీడర్ గా దరఖాస్తు చేసి, మినిస్టర్ ఆఫ్ హెల్త్ సైన్స్ డిల్లీలో నిర్వ హించిన లీడర్ ఇంటర్వ్యూ లో సెలక్ట్ అయ్యి శాస్త్ర వేత్తల బృందానికి డిల్లి ఎఐఐమ్స్‌లోమెడికల్ ఎగ్జామి నేషన్ పూర్తి చేయించి పిజికల్ ఎగ్జామికేశన్ కొరకు ఐ టి బి పీ auli ఉత్తరాఖండ్ లో పూర్తి చేసి ఈ రోజు అంటార్కిటిక్ కు బయలు దేరుతున్నారు. ఎంతో ప్రతిష్టత్మ స్వయం కృషితో అంచలంచెలుగా ఎదిగి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిన మన గిరిజన బిడ్డ కు కుటుంబ సబ్యులు సభ్యులు,స్నేహితులు,శుభాకాంక్షలు తెలియ జేసారు.

# గుండెపోటుతో సిపిఎం సీనియర్ నేత సత్యనారాయణ మృతి

**- పార్టీలకు అతీతంగా ప్రజల నివాళి**

వి.ఆర్.పురం, అక్టోబర్, 23, ప్రభాతవార్త



సిపిఎం సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పూనెం.సత్యనారాయణ (54) బుధవారం గుండెపోటుకు గురై హఠాన్మరణం చెందారు. సత్యనారాయణ పొలంలో మినుము విత్తనాలు వేపిస్తు, గుండెపోటుకు గురై కుప్పకూలి పడిపోయారు. సత్యనారాయణ సతీమణి సరోజిని, కూలీలు క్షతగాత్రుడిని హుటా హుటీన రేఖపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుండి అంబులెన్స్ సహాయంతో,కూనవరం మండలం లోని, కొతులగుట్ట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించి,సత్యనారాయణ మృత్యువాత పడినట్లు వైద్యులు వెల్లడించారు. సత్యనారాయణ కు భార్య సరోజిని, కిరణ్, ప్రతీప్ కుమార్ అనే ఇద్దరు కుమారులు, సుజాత అనే కుమార్తె ఉన్నారు.

**పార్టీలకు అతీతంగా సత్యనారాయణ కు ప్రజల నివాళులు....**

సత్యనారాయణ అకాల మరణం వార్త విన్న స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పార్టీలకు అతీతంగా సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళి అర్పించారు. బాధిత కుటుంభ సభ్యులను పరామర్శించారు.

**సత్యనారాయణ రాజకీయ ప్రస్థానం ఇలా.......**

మృతుడు సత్యనారాయణ సిపిఎం మండల కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేశారు. పెద్దమట్టపల్లి సర్పంచ్ గా ఒకసారి ప్రజలకు తన సేవలందించారు. సత్యనారాయణ భార్య సరోజిని సర్పంచ్ గాను, ఆయన చిన్న కుమారుడు ప్రతీఫ్ కుమార్ ఎంపిటిసి గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన సిపిఎం జిల్లా కమిటి సభ్యుడిగా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. మృతుడు పి.ఎస్.ఆర్ భద్రాచలం మాజీ ఎంపి డాక్టర్ మిడియం.బాబురావు,మాజీ ఎమ్మెల్యేలు కీర్తిశేషులు కుంజా.బొజ్జి, సున్నం రాజయ్య లకు అనంగ శిష్యుడు. సుమారు 40.ఏళ్ళ క్రితం సిపిఎం జండాను చేత భూనిన సత్యనారాయణ పార్టీ జండా నీడలోనే కడవరకు కొనసాగారు. ప్రజా సమస్యల పై సాగిన ప్రతీ పోరాటంలో ముందు ఆయన వరసన నడిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను గెలిపించుకోవడంలో సిసలైన వ్యూహ కర్తగా పేరుమోశారు. అటు పార్టీలో, ఇటు ప్రజల్లో అత్యంత ప్రజాదరణ కల్గిన సత్యనారాయణ అకాల మరణం వారి కుటుంభ సభ్యులతోపాటు, సిపిఎం దాని అనుబంధ ప్రజా సంఘాలకు తీరనిలోటు.

# ఎన్ఏవోబీ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశమైన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

వాకపాడులో నావికా ప్రత్యామ్నాయ స్థావరం కు అప్పగించనున్న భూముల సర్వేను బంగారమ్మపాలెం గ్రామ మత్స్యకారులు అడ్డగించిన సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జిల్లా పోలీస్ కార్యాలయంలో పరవాడ, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బంగారమ్మపాలెం మత్స్యకారుల సమస్యలు సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల గూర్చి అధికారులకు సూచనలు చేశారు. ఈ సమస్యకు సంబంధించి జిల్లా కలెక్టర్ కు నివేదిస్తానన్నారు. ఈ సమావేశం లో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, పరవాడ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, రాంబిల్లి ఇన్స్పెక్టర్ నరసింగరావు, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ, నక్కపల్లి ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సై విభీషణ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం రాకమునుపే హక్కు పత్రాలు కలిగి ఉన్నా.. నేటికీ ఆన్ లైన్ మోదు కాలేదు

## మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్

గొలుగొండ అక్టోబర్, 23 ప్రభాతవార్త



గిరిజనేతర రైతులు సాగు చేసుకుంటున్న భూములకు ఆన్ లైన్ నమోదు చేయాలని మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు స్థానిక అల్లూరి పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్రం రాకమునుపు నుండి కలిగి ఉండి షాపు చేసుకుంటున్న భూములకు ఆన్ లైన్ లో పొందుపరచాలన్నారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకోవడమే తప్ప ప్రభుత్వం రాయితీలు పొందక ఇబ్బంది పడుతున్న రైతన్నల ఆవేదన దృష్టిలో పెట్టుకొని ఇకనైనా నమోదు చేసి రాయితీ సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను కొంతమంది రైతులకు అమలుపరిచారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే 149 మంది రైతులకు ఆన్లైన్ సౌకర్యం కల్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలు అందజేస్తున్నారన్నారు. గతంలో పాడేరు కలెక్టర్ గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేసినప్పటికీ కొంతమంది వీటిని వక్రీకరించి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తాత తండ్రుల నుండి వారసత్వంగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ భూహక్కు లో నమోదు కాలేదు అన్నారు. ఇకనైనా గిరిజన రైతుల భూములు రికార్డు పరంగా నమోదు చేసి రాయితీలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ, బొడ్డు జమీలు, చిటికెల చిట్టిబాబు పాల్గొన్నారు.

# తహసిల్దార్, ఎస్ఐలకు బిజెపి నేతల సన్మానం

కొయ్యూరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త



నూతనం తాసిల్దారుగా నియమితులైన కొయ్యూరు తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్, అలాగే కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ, మంప ఎస్ఐ శంకర్రావులను మండల బిజెపి నేతలు బుధవారం వేర్వేరుగా కలిసి దుస్సాలువలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు,బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ రీమల చంద్రరావు , ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేడిబోయిన చక్రరావు(చిన్న ), మండల కోశాధికారి సంపరి శివకుమార్, వివిధ మోర్చా మండల అధ్యక్షులు, గడుతూరి గోవిందు, నెల్లి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు కొర్ర త్రినాథ్, కొర్ర నూకరాజు, సెగ్గే సనేశ్వరరావు, సెగ్గే సిద్దు, ఎల్లంకి నారాయణమూర్తి, నడిగట్ల దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్స్ కేసులో నిందితుడు 24 గంటల్లో అదుపులోకి తీసుకున్నాం. డీఎస్పీ కేవీ సత్యనారాయణ..

ఎలమంచిలి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



పట్టణంలోని పవన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి కేవీ సత్యనారాయణ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఎలమంచిలి ధర్మవరం సిపి పేట నివాసముంటున్న బంగారు అనే వ్యక్తి మైనర్ బాలికపై శారీరకంగా జరుపుకున్నట్లు బాలిక తల్లిదండ్రులు మంగళవారం ఫిర్యాదు చేయగా నిందితున్ని 24 గంటల్లోపు అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు పెద్దల సమక్షంలో అతని ఇంటి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాలు ప్రకారం నిందితుడు భార్య చెల్లెల్ని బెదిరించి లోబరుచుకున్నట్లు మైనర్ బాలిక విచారణలో తెలిపినట్లు తెలిపారు మైనర్ బాలికను బెదిరించి నీ అక్కను చంపివేస్తానంటూ నిందితులు వరుసకు బావ బెదిరించడంతో కొంతకాలం ఏమీ చేయలేకపోయానని ధైర్యంతో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపిందని తెలిపారు. ఈ కేసులో 24 గంటల్లోపు నిందితున్ని అదుపులోకి తీసుకున్నందుకు సీఐ ధనంజయరావు , టౌన్ ఎస్ఐ సావిత్రిని అభినందించారు

# శరభన్నపాలెం, వెలగలపాలెంలలో 'పొలం పిలుస్తుంది'

కొయ్యూరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త





బుధవారం మండలంలోని శరభన్నపాలెం, వెలగలపాలెం లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. శరవన్నపాలెం, వెలగల పాలెం, నడింపాలెం గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు వల్ల క్రింద పడిపోయిన వరి పొలాలును 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ,మండల వ్యవసాయ అధికారి బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. డిఎటిసిసి శాస్త్రవేత్త డాక్టర్ పిబి ప్రదీప్ కుమార్ క్షేత్ర సందర్శన చేసిన తర్వాత పడిపోయిన వరి పొలాలను కట్టలుగా కట్టి నిలబెట్టాలని, నీరు ఏమైనా ఉంటే తీసేయాలని సూచించారు. ఆర్ ఎన్ ఆర్ అనే రకం కోతకు దగ్గరగా ఉండటం వలన ఏ రకమైన మందులు పిచికారి చేయనవసరం లేదని సూచించారు.. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం పాడేరు వ్యవసాయ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ -వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. నవంబరు 15న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మండల వ్యవసాయ అధికారి ఉమాదేవి తెలిపారు. రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, విఏఎలు, విహెచ్ఎలు, ఎన్జీవోలు పాల్గొన్నారు

# చీడిగుమ్మలలో.. రీసర్వే భూ సమస్యల పరిష్కార వేదిక

గొలుగొండ అక్టోబర్, 23 ప్రభాతవార్త





రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ సమస్యల పరిష్కార వేదిక సమావేశం చీడిగుమ్మల రెవిన్యూ లో తహశీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రీ సర్వేలో నమోదైన భూ రికార్డుల వివరాలపై అభ్యంతరాలు ఉంటే తెలియపరచవచ్చని అన్నారు. మంజూరు చేసిన పాస్ పుస్తకాల్లో భూ హెచ్చుతగ్గులు, పట్టాదారు రైతు వివరాలు సరిచేసుకునే అవకాశం కూడా ఈ పరిష్కార వేదిక ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తహశీల్దార్ తెలిపారు. రైతుల నుండి వివిధ భూ సమస్యలు పరిష్కారం కోసం 22 దరఖాస్తులు అందాయని డిప్యూటీ తాహశీల్దార్ చైన్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ లు కొండబాబు, నాగరాజు, వీఆర్వో బంగారు మణికంత, తో పాటు రెవెన్యూ సిబ్బంది, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆకాంక్షల మేరకు జిల్లా అభివృద్ధికి కృషి

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త



గిరిజనుల ఆకాంక్షల మేరకు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు గిరిజన సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్య, ఉద్యోగ అవకాశాలు, వైద్య సేవలు, రహదారుల అభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధిని సమర్ధవంతంగా అమలు చేయడానికి గిరిజన సంఘాల నేతల తగు సలహాలు సూచనలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రా 2047 కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలమని తెలియ జేసారు.పాఠశాల భవనాలు లేని చోట తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడానికి ఒక డిజైన్ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములు, క్వార్టర్లను ఆక్రమిస్తే తనదృష్టికి తీసుకుని వస్తే తగిన చర్యలు చేపడతామని చెప్పారు. గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమిస్తే సమాచారం అందించాలని అన్నారు. మూడు, నాలుగేల్లో ప్రతి గ్రామానికి కనీస రహదారి సదుపాయం కల్పిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఎ సి నేతలు రామారావు దొర, మొట్టడం రాజాబాబు, కొర్ర బలరాం, డా.రామకృష్ణ, ఎస్.వరలక్ష్మి తది తరులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. డిప్యూటీ వార్డెన్ల పోస్టులు నిర్వహణకు ఉపాధ్యాయులు పైరవీలు చేస్తుంటారని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న 4,5 తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎంపిపి పాఠశాలల ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని అన్నారు. కొయ్యూరు ప్రాంతంలో జీడి తోటలు అధికంగా ఉన్నాయని జీడి పిక్కల పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని సూచించారు. జాఫ్రా, రబ్బరు పరిశ్రమలు, అటవీ ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పితే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మారేడు మిల్లి నుండి రాజమండ్రికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. గిరిజన యువతకు శిక్షణ అందించి స్వయం ఉపాధి పథకాలు నెలకొల్పడానికి తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు సక్రమంగా నిర్వహించడం లేదని చెప్పారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. నకిలీ కులధృవీ కరణ పత్రాలుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థ కార్య కలాపాలు సక్రమంగా జరగపోవడం వలన రక్త కొరత ఏర్పడుతుందని చెప్పారు. జిల్లాలో ముఖ్యంగా చింతూరు డివిజన్లో వరద సహాయ చర్యలు చేపట్టి నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ సేవలును అందరూ ప్రశంసించారు. ఈ సమావేశంలో 22 మండలాల నుండి గిరిజన సంఘాల ప్రతినిధులు కె. ఆనందరావు, గోపాల్, ఎస్. అశోక్, డా.పి.రా కుమార్, కె. సన్యాసిరెడ్డి , గిరిజన విద్యార్థి సంఘం ప్రతినిదులు కిరసాని కిషోర్, ఎం.బాబూజీ తది తరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి ఎవరు తయారుచేసిన కఠినమైన చర్యలు..

## డిఎస్పి సత్యనారాయణ...

ఎలమంచిలి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పి సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా మందు గుడి సామానం తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా మందు గుండు సామాగ్రి అమ్మిన, తయారుచేసిన తమ దృష్టికి తీసుకురావాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు...మైనర్లు వాహనాలు నడపరాదు అట్ల నడిపిన చోటు వాహనం ఇచ్చిన వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని డిఎస్పీ తెలియజేశారు. పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో గాని ఎవరైనా మైనర్లకు వాహనం ఇచ్చినచో ఆ వాహన యజమాని మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు డిఎస్పి తెలియజేశారు. మైనర్లకు వాహనం ఇచ్చినచో వాహన యజమాని తల్లిదండ్రులకు కూడా భాగస్వాములు అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ధనంజయరావు, టౌన్ ఎస్సై సావిత్రి పాల్గొన్నారు

# అనారోగ్యంతో వెలుగు సిసి మృతి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 23, ప్రభాతవార్త



అనారోగ్యంతో వెలుగు సిసి మృతి చెందినట్లు కుటుంబికులు తెలిపారు. కుటుంబీలుకులు అందించిన వివరాల ప్రకారం తూటంగి పంచాయితీ దాతూరు గ్రామానికి చెందిన కొర్ర రామ్ చందర్ వెలుగు పథకంలో సిసిగా ఉద్యోగం చేస్తున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ చనిపోయారు. బుధవారం ఆయన స్వగ్రామంలో అంతక్రియలు నిర్వహించారు. వెలుగు సిసి మృతి పట్ల బంధువులు, తోటి ఉద్యోగులు హాజరై సంతపం వ్యక్తం చేశారు. గుంటసీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు మృతదేహాన్ని నివాళు లర్పించిన అనంతరం భుజాన మోసుకొని స్మశాన వాటికలు తీసుకెళ్లి అంతక్రియలు చేపట్టారు.

# 25న ముంచంగిపుట్టు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త

ఈ నెల 25 వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు 33%ఖజ% పెదబయలు ఫీడర్ మరమ్మతులు నిమిత్తం ముంచింగిపుట్టు మండలంలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని కావునా వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి ఎన్ ఏం అప్పారావు బుదవారం ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా.. విద్యాదీవెన, వసతి దీవన వెంటనే విడుదల చేయాలి...



ఎలమంచిలి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

పట్టణంలో కాలేజీల నుండి విద్యార్థులు స్వచ్ఛందంగా కాలేజీలను బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం బాలాజీ డివిజన్ సెక్రెటరీ కె మణికంఠ డివిజన్ ప్రెసిడెంట్ కే కేశవ మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వవలసిన విద్యా దీవెన వసతి దీవెన అమ్మబడి ఇంకా బకాయిలు పెండింగ్ ఉండడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కాలేజీల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అదేవిధంగా కాలేజీలో ఎగ్జామ్ ఫీస్ కట్టేందుకు విద్యార్థులు వెళితే కాలేజీ ఫీజు చెల్లిస్తే తప్ప మేము కట్టించుకోమని యాజమాన్యం అంటుందని వీటిపైన ప్రభుత్వ వెంటనే స్పందించి వెంటనే బకాయిలు చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చెప్పడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేయకపోతే మేము పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శరణ్య జాహ్నవి సంధ్య రత్నం భవాని రవి రాము లక్ష్మణ్ బాలు గని దాసు కృపానంద మహేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితునికి మూడేళ్ల శిక్ష



అనకాపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

మైనర్, దివ్యాంగురాలు అయిన బాలిక పై ల్కెంగిక దాడికి పాల్పిడిన కేసులో నిందితుడికి విశాఖపట్నం ఫోక్సో కోర్టు 3 సం., కారాగార శిక్ష, రూ.30,000/- జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా ఎస్పీ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ ఏడాది జూలై 6న అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, జే.పీ.అగ్రహారం గ్రామంలో మైనర్, దివ్యాంగురాలు అయిన బాలికను అదే గ్రామానికి చెందిన నిందితుడు కాకర దాసు తన ఇంటిలోనికి తీసుకొని వెళ్లి మైనర్ బాలికపై ల్కెంగిక దాడికి పాల్పడిన అభియోగం. బాలిక ఏడుస్తూ ఇంటికి వచ్చి మంచం మీద పడుకుని కడుపులో నొప్పి వస్తుందని ఏడుస్తూ సైగలతో అమ్మమ్మకి చెప్పింది. దీంతో బాధితురాలు తల్లి పోలీసుల్ని ఆశ్రయించగా, జూలై 7న పోక్సో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగిన ఆధారాల్ని కోర్టు ముందుంచారు. దీంతో నేరం రుజువు కావడంతో నిందితుడు కాకర దాసు కు 3 సం.,లు కారాగార శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనందిని బుధవారం తీర్పు ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆ సొమ్ము చెల్లించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు మహిళలు, బాలికలపై జరిగిన నేరాలను ప్రయారిటీ కేసులో భాగంగా ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి, కోర్టులో నేరాభియోగపత్రం సమర్పించి, కోర్టులో విచారణ త్వరగా వచ్చే విధంగా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యల తీసుకోవడం జరిగిందన్నారు.

## ప్రతి పంచాయితీల్లోనూ ఇంకుడు గుంటలు నిర్మాణాలు జరగాలి.. ఏ. పి.డి రాంబాబు

రాజవొమ్మంగి అక్టోబర్, 23, ప్రభాతవార్త




ప్రతీ పంచాయితీలో 50 దాటి ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయించాలని అడ్డతీగల క్లస్టర్ ఏ. పి.డి రాంబాబు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ కు సూచించారు. బుధవారం ఉపాధిహామీ కార్యాలయంలో వారాంతపు ఉపాధి హామీ పనులు ప్రగతిపై సమీక్షా సమావేశం ఏ. పి.ఓ సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ వేతనదారులు సంఖ్యను పెంచాలని, మినీ అమృత సరోవర్ ల పనులు పూర్తి చేయాలన్నారు. ఏడు రిజిస్టర్లులో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈసమావేశంలో ఏ. పి.డి రాంబాబు, ఏ. పి..ఓ సురేష్ కుమార్, జె. ఇ.రాజబాబు, టి.ఏ. లు దుర్గా శ్రీను, తులసి తేజస్విని, రామ శ్రీను, వీర వరలక్ష్మి, లోవ కుమారి, రామలక్ష్మి, రాజబాబు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

**సిపిఎం సీనియర్ నేత సత్యనారాయణ మృతికి సంతాపం.**

సిపిఎం సీనియర్ నేత, సిఐటియు జిల్లా నాయకులు గుండెపోటుతో పూనెం సత్యనారాయణ(54) హఠాన్మరణం నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు సిపిఎం సిఐటియు మండల నాయకులు పి రామరాజు, టి శ్రీను,కె వెంకటలక్ష్మి,కె జగన్నాథం,కె సూరిబాబు బుధవారం సంతాపం తెలిపారు. విలీన మండలాల్లో విశేష సేవలు అందించారని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిని పార్టీ కోల్పోయిందని రామారావు అన్నారు.

## 26 నుంచి యుద్ధ ప్రాతిపదికన సభ్యత్వ నమోదు..

### టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



కొయ్యూరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త

పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఈ నెల 26 నుంచి మండలంలో యుద్ధ ప్రాతిపదికన పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్టు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ ఆదేశాలు మేరకు ఈ నెల 26 నుండి మండలంలోని 33పంచాయతీల్లో ఆయా గ్రామ.పార్టీ ఇన్చార్జి లు, బూత్ ప్రతినిధుల ఆద్వర్యంలో ఈ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం చేస్తున్నట్టు ఆయన వివరించారు.కొండగోకిరి లో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల కార్యదర్శి దొరబాబు మాట్లాడుతూ-బూత్, గ్రామ ఇంచర్జిలు భాద్యతగా సభ్యత్వ నమోదు లో పాల్గొనాలని కోరారు..సభ్యత్వం తీసుకున్న కార్యకర్త సభ్యత్వ రుసుము రూ. వంద చెల్లించాలని తెలిపారు.కార్యకర్త ఏ కారణం చేతనైనా చనిపోతే, రూ.10 లక్షలు ఇన్స్యూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి లు లోతా సింహాచలం,ఏలూరి రత్నం , పి.వెంకటేశ్వర్లు,ఆర్. అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే ప్రజా గొంతుకను కోల్పోయాం

### - జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి

వి.ఆర్.పురం, అక్టోబర్, 23, ప్రభాతవార్త



ప్రజలకు ఎప్పుడు ఎ సమస్య ఎదురైనా, తానున్నానని ప్రజల పక్షాన పోరాడిన ప్రజల మనిషి , ప్రజా గొంతుకను కోల్పోయామని జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ల రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుండెపోటుతో మరణించిన సిపిఎం సీనియర్ నేత పూనెం సత్యనారాయణ అకాల మరణం పట్ల రంగారెడ్డి స్పందించారు. ప్రభాతవార్తతో రంగారెడ్డి మాట్లాడారు. సత్యనారాయణ మరణం వారి కుటుంభానికి, సిపిఎం పార్టీకే కాక మండల ప్రజలకు తీరనిలోటని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పట్ల అంత పోరాటస్ఫూర్తి కలిగిన వ్యక్తులు అరుదుగా ఉంటారని,అలాంటి వారిలో సత్యనారాయణ ఒకరని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**మంచి మిత్రుడిని కోల్పోయాను: వైసిపి నేత మాదిరెడ్డి.సత్తిబాబు.....**

సిపిఎం జిల్లా నాయకుడు పూనెం. సత్యనారాయణ మృతి పట్ల, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వినర్ మాదిరెడ్డి. సత్తిబాబు స్పందించారు. మంచి మిత్రుడు ని కోల్పోయానని ఆయన అన్నారు. సత్యనారాయణ తో తనకు ఉన్న మిత్ర బంధాన్ని ఆయన గుర్తుచేసుకొని, ఆ జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. బాధిత కుటుంభ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### సభ్యత్వ నమోదు పై పార్టీ నాయకులందరూ

## దృష్టి సారించాలి : ఎమ్మెల్యే శిరీష దేవి

చింతూరు, అక్టోబర్, 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదుపై పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ దృష్టి సారించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని, గతం కు భిన్నంగా పార్టీ సభ్యత్వాలు చేయాలని, టిడిపి పార్టీ ప్రతి కార్యకర్తకు రూ 5 లక్షల రూపాయల బీమా తో పాటు, మట్టి ఖర్చుల కింద తక్షణం పదివేల రూపాయలు చెల్లిస్తారని, ఈ అవకాశం ఏ పార్టీలో కూడా లేదని, కాబట్టి నాయకులు కార్యకర్తలు సభ్యత్వాల నమోదుపై దృష్టి సారించి, గ్రామాల్లో తిరిగి సభ్యత్వాలు చేయాలని ఆమె సూచించారు, నియోజవర్గ పార్టీ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి పెట్టి పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు, వారితోపాటు సభ్యత్వంలో నమోదు పై దృష్టి సారించాలని కోరారు, ఐ టి డి పి కోఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ సభ్యత్వాల నమోదు ప్రక్రియను మొబైల్ ఫోన్లో ఎలా చేసుకోవాలో కార్యకర్తలు, నాయకులకు వివరించారు, అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని ఏ విధంగా చేపట్టాలో కూడా ఆయన సూచించారు, గతం కు భిన్నంగా పార్టీ సభ్యత్వాలు చేపట్టాలని, రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గం రంపచోడవరం కావడంతో, నాయకులు కార్యకర్తలు సభ్యత్వలపై దృష్టి సారించి అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించాలని కోరారు. తెలుగు యువత అధ్యక్షులు మటన్ భాస్కర్ తో పాటు విఆర్ పురం జడ్పీసీలు వాళ్ళ రంగారెడ్డి,యాటపాక అధ్యక్షులు పుట్టి రమేష్, వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, చింతూరు మండల అధ్యక్షులు ఎల్లా చెన్నారెడ్డి,అసిఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే

## కఠిన చర్యలు తప్పవు: సీఐ కుమారస్వామి

నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త



సర్కిల్ పరిధిలో అనుమతి లేకుండా ఏ ఒక్కరు బాణాసంచా షాపులు ఏర్పాటు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. కుమార స్వామి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దీపావళి సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో షాపులు ఏర్పాటు చేయకూడదని గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతి తీసుకోవాలని తప్ప అనుమతి లేకుండా ఏ ఒక్కరు ఏర్పాటు చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దీపావళి సందర్భంగా ప్రజలు కూడా పండగ జరుపుకునే సందర్భంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అరకు అందాలు .. అదరహో

### ప్రత్యేక ఆకర్షణగా హాట్ ఎయిర్ బెలూన్

### ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్న

### మాడగడ సన్ రైజ్ పాయింట్

అరకులోయ, అక్టోబర్, 23 ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయ ప్రస్తుతం కొత్త అందాలు సంతరించుకుని సందర్శికులును ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం అరకులోయలో దట్టమైన పొగ మంచు కురుస్తుండడంతోపాటు తో పాటు, ప్రకృతి సోయగాలు పర్యాటకలను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. దీనికి తోడు పాల సముద్రాన్ని తలపించే మాడగడ సన్ రైజ్ పాయింట్, పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో ట్రయిల్ రన్ జరుపుకున్న హాట్ ఎయిర్ బెలూన్, పారా మోటర్ రైడింగ్ , భూమికి పసుపు చీర కట్టినట్లుగా దర్శనమిచ్చే వలిసెల సొగసులు, జలజల పారే జలపాతాలు , ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం , పద్మాపురం ఉద్యానవన కేంద్రం పర్యాటకుల మనసును దోచుకుంటున్నాయి. ఇలా ప్రస్తుత సీజన్లో అందాల అరకులోయ ప్రకృతి అందాలతో సందర్శ కులకు స్వాగతం పలుకుతూ తన అంద చందాలతో ఆకట్టుకుంటుంది . అరకులోయ కు విచ్చేస్తున్న పర్యాటకులు ఇక్కడి అందాలకు ముద్దుల అవుతూ తమ వెంట తెచ్చుకున్న కెమెరాలలో అద్భుత అందాలను బంధిస్తున్నారు. ఏది



ఏమైనప్పటికీ అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలో అరకు అందాలు అదరహెూ అనిపిస్తాయనడంలో సందేహం లేదు.







## కోటవురట్ల మండలం అన్నవరం కర్రలు మిల్లులో తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ డీఎఫ్వో



నర్సీపట్నం అక్టోబర్, 23 ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలోని అన్నవరం గ్రామం లోగల శ్రీదుర్గా భవానీ సామిల్ లో విశాఖ జిల్లా విజిలెన్స్ డీఎఫ్ ఓ ధర్మారక్షిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సామిల్లో అనుమతులతో కూడిన కలప ఉన్నదా లేదని మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు క్షుణ్ణంగా పరిశీలించారు రికార్డుల్లో ఉన్న కలప హెచ్చు తగ్గులను పరిశీ లించారు.ఈ విషయంపై విజిలెన్స్ అధికారులును వివరణ కోరగా తరచూ ఇక్కడ అక్రమ కలపతో వ్యాపారం జరుగుతున్నాయని ఫిర్యాదులు అందడంతో తనిఖీలు చేపట్టామన్నారు ఇక్కడ నిల్వ ఉంచిన కర్రలకు రికార్డుకు ఎక్కడ వ్యత్యాసం కనిపించలేదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ. నర్సీపట్నం చోడవరం అనకాపల్లి ప్రాంతాల్లో సుమారు 35 కర్రలు మిల్లు వరకు ఉన్నాయని,గుర్తుతెలియని అజ్ఞాత వ్యక్తులు రాజకీయ కక్షలు పేరుతో తరచూ సామిల్లు పై ఫిర్యాదులు చేయడం కరెక్ట్ కాదని, మా అధికారులు విలువైన సమయాన్ని వృధా చేయడం వలన విధులు పై దృష్టి పెట్టలేకపోతున్నామని వాపోయారు.ముఖ్యంగా మీ నర్సీపట్నంలో ఉన్న పది మిల్లులు ఉన్నాయిని, వారిలో కొంత మంది వ్యాపారులు ఈ ఫిర్యాదులకు పాల్పడు తున్నారనన్నారు.ఆయన వెంట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసరు శంకరయ్య, ఫారెస్ట్సెక్షన్ ఆఫీసర్ ప్రసాద్, స్థానిక ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీఐల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




నర్సీపట్నం అక్టోబర్, 23 ప్రభాతవార్త

జిల్లాలో ఐటీఐల్లో మిగుల సీట్ల భర్తీకి ఐదో విడత ఆన్ లైన్ కౌన్సిలింగ్కు ఈ నెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ డీ. శ్రీనివాసాచారి తెలిపారు. ఇప్పటికే నాలుగు విడతల్లో కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. మిగులు సీట్లు భర్తీకి ఈ నెల 28న ప్రభుత్వ ఐటీఐలకు, 30న ప్రైవేటు ఐటీఐలకు కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఎక్కడ దరఖాస్తు చేశారో అక్కడే కౌన్సిలింగ్ కు హాజరు కావాలని సూచించారు.

## విద్యార్థులకు విద్య దీవెన వసతి దీవెన వెంటనే చెల్లించాలి

మాకవరపాలెం అక్టోబర్, 23, ప్రభాతవార్త

విద్యార్థులకు బకాయి ఉన్న విద్యా దీవెన వసతి దీవెన ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ మేరకు మండలకేంద్రం మాకవరపాలెంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీప మెయిన్ రోడ్డులో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మండల సముదాయం వరకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు, ప్రభుత్వం వెంటనే స్పందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల కార్యదర్శి ఏ అభిషేక్ మాట్లాడుతూ మాకవరపాలెం మండలం చెందిన విద్యార్థిని విద్యార్థులు నర్సీపట్నం అనకాపల్లి ప్రాంతాల్లో ఎంతోమంది పాఠశాల కళాశాలలకు వెళ్లి చదువుతున్నట్లు తెలిపారు. ప్రైవేటు కళాశాలలో చదివే వేల మంది విద్య%ౌ

## పాకలపాడు మాజీ సర్పంచ్ బెన్నయ్యనాయుడు మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ అక్టోబర్, 23 ప్రభాతవార్త



పాకలపాడు మాజీ సర్పంచ్ మేడిశెట్టి బెన్నియ్యనాయుడు మృతదేహాన్ని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుదవారం రాత్రి ఇంటికి వెళ్లి నివాళు లు అర్పించారు. అనారోగ్యంతో బెన్నియ్యనాయుడు బుదవారం మద్యాహ్నం విశాఖపట్నం కేజీహెచ్ లో మృతి చెందడంతో బుధవారం రాత్రి మృతదేహాన్ని పాకలపాడుకు తీసుకువచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తో పాటు పలువురు వైఎస్సార్సీపీ నేతలు ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. బెన్నియ్యనాయుడు సీనియర్ నాయుకుడుగా ప్రజలతో నిత్యం కలిసి ప్రజా సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని ఆయన మృతి వైఎస్సార్సీపికి తీరని లోటుని గణేష్ తెలిపారు. బెన్నియ్యనాయుడు కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన వెంట జడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఏకా శివతో పాటు పలువురు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు...

## పచ్చని చెట్లపై గొడ్డలి వేటు..

### పట్టణంలో కొన్నేళ్లక్రితం లక్షల రూపాయలతో చెట్లు నాటారు నేడు ఆ చెట్లను నరికేస్తున్నారు...



ఎలమంచిలి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

పట్టణంలోని మునిసిపాలిటీ అధికారులు లక్షల వెచ్చించి కొన్ని సంవత్సరాలు క్రితం ప్రతి వీధిలోను మొక్కలను నాటారు అవి పెరిగి పెద్దదయ్యి బాటసారిగా ఎండను తీవ్రతను తట్టుకునే విధంగా బాటసారిలు చెట్లు కింద సేదతీరుతున్నారు నేడు కొంతమంది ఆ చెట్లను అర్ధాంతరంగా నరికి వేస్తున్నారు ఎక్కడ చూసినా చెట్లు కొమ్ములను నిర్వివేసి చెట్లు మొండాలు గా దర్శనమిస్తున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్కరు మొక్కను నాటి పెంచాలని చెబుతున్నారు కానీ ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో దీనికి విరుద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ప్రతి నెల కరెంటు తీగలకు అడ్డుకొస్తున్నాయని చెట్టు కొమ్మలు నరికేస్తున్నారు దీనికి తోడు ఇప్పుడు వీధుల్లో భారీ వృక్షాలుగా మారిన చెట్లను నరకవేత్త ప్రారంభించారు దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రమాదబరితంగా మారిన

## విద్యుత్ ట్రాన్స్ పార్మర్‌ను మార్పు చెయ్యండి

**మిరియాలవీధి సమీపంలో వెదురు బొంగే విద్యుత్ స్తంభం**



రాజవొమ్మంగి అక్టోబర్, 23, ప్రభాతవార్త

దూసరపాము గ్రామంలో బల్లిపాటి పాపాయ్యమ్మ ఇంటివద్ద విద్యుత్ ట్రాన్స్ పార్మర్ తక్కువ ఎత్తులో విద్యుత్ స్తంబానికి ఏర్పాటు చేసారు. ప్రతీ రోజు భయపడుతూ ఉన్నామని పాపాయ్యమ్మ అన్నారు. వేరొక ప్రాంతానికి ట్రాన్స్ పార్మర్ ను మార్చాలని అధికారులను పాపాయ్యమ్మ కోరుతున్నారు. స్మశాన వాటిక కు వెళ్లే రహదారిలో ఈ ట్రాన్స్ పార్మర్ ను మార్పు చేయించాలని కలవలపల్లి రాంబాబు కోరుతున్నారు. చెరుకుంపాలెం పంచాయితీ మిరియాల వీధి సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న పొలాల మీదుగా వెళ్లే 11 కె.వి విద్యుత్ లైన్ లో వెదురు బొంగును విద్యుత్ స్తంభంగా ఏర్పాటు చేశారు. నూతనంగా స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు.. మృతి




నక్కపల్లి, అక్టోబర్, 23, ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం నామవరం జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం మూలపేట గ్రామానికి చెందిన రామకృష్ణ అనే యువకుడు విశాఖపట్నంలో జరిగిన ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. ఇంటర్వ్యూ ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా నామవరం వద్దకు వచ్చేసరికి విశాఖ నుంచి తుని వైపు వస్తున్న లారీ అదుపుతప్పి ఢీ కొట్టిన ప్రమాదంలో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువులు ఫిర్యాదు మేరకు సీఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి : మంత్రి

సాలూరు ప్రభాతవార్త



బంగాళాఖాతంలో వాయుగుండ తీవ్ర ప్రభావం ఉత్తరాం ధ్రకు ఎక్కువగా ఉందని రాబోయో తుఫాన్ కు జిల్లా అ ధికారులంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సంధ్యా రాణి ఆదేశించారు. బుధవారం ఆమె చరవాణి ద్వారా పత్రికా ప్రకటన విడుదల చేశారు అందులో వివరాలు ప్రకారం. మన్యం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తుఫాన్ ఎదుర్కొనేందుకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచనలు చేసారు. అంతేకాకుండా జిల్లావాసులు, విద్యార్థులు, రైతులు, వేటకు వెళ్లే మత్స్యకారులు తగు జాగ్రత్తలు వహించాలని ఆ ప్రకటణలో కోరారు.

## వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు..
### ఇంటింటి సర్వేతో అప్రమత్తం చేస్తున్న అధికారులు..

చీపురుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

డయేరియా వ్యాధి ప్రబలకుండా ప్రతి ఒక్కరు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. బుధవారం చీపురుపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఒకరికి డయేరియా సోకడంతోమండల అధికారుల యంత్రాంగం అప్రమత్తమయ్యారు. డయేరియా సోకిన వారింటికి వైద్య బృందంతో పాటు వెళ్లి త్రాగునీటిని పరిసరాలను పరిశీలించి చర్యలు చేపట్టారు. చీపురుపల్లి ఆర్డీవో రాజేశ్వరి, తహశీల్దార్ ఎన్.రాజారావు, ఎంపీడీవో జి.సరళ, ఈవోపీఆర్డి సురేష్ తదితర అధికారుల బృందం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ప్రతి ఒక్కరూ వేడి చేసి వడపోసిన నీటిని తాగాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడివేడి ఆహారాన్ని తినాలని, కలుషిత నీటిని త్రాగకుండా శుద్ధమైన నీటిని తాగాలని సూచించారు,ప్రత్యేకించి మాంసాహార భోజనాలకు దూరంగా ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే సమీపంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తోనే డయేరియా వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోగలమన్నారు. త్రాగునీటి సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారుల బృందం కోరారు.స్థానిక అంబేద్కర్ కాలనీ పాఠశాలలో ప్రత్యేకించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నీటిన మోనాలు రక్త నమూనాలు సేకరించి పరిశీలన జరిపారు. పంచాయతీ ఈవో వై ఝాన్సీ రాణి, చీపురుపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్, సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

## పాడిరైతులకు తుపాను హెచ్చరిక చేసిన డాక్టర్ గాయత్రీ

లక్కవరపూకోట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరిక ప్రకారం అక్టోబర్ 24,25,26 తేదీలలో తుఫాను సూచన ఉన్న కారణంగా. పాడి రైతులు పశువుల సంరక్షణ విషయములో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్.కోట వెటర్నరీ డా.కె.గాయత్రి తెలిపారు తుఫాన్ కారణంగా ఈదురు గాలులు భారీ వర్షం పడే సమయంలోపశువులను లోతట్టు ప్రాంతాలలో కట్టి వేయ రాదని ఈదురు గాలులకు కరెంటు తీగలు తెగి పడే అవకాశం ఉన్నందున..పశువులను కరెంటు స్తంభాలకు కట్టకూడదు అన్నారు వర్షం పడుతున్న సమయంలో పశువులను పాకలో గాని, షెడ్లో గాని కట్టవలెను.అని షెడ్/ పాకలలోకి చల్ల గాలి లేదా వర్షం వలుపురు రాకుండా గోనె పరదాలను కట్టుకోవాలని సూచించారు 6 మాసాల లోపు పెయ్యలుకు చల్ల గాలి వాటి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. గొర్రెల కాపరులు రాత్రి తమ గొర్రెలను చలిగాలులు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గొర్రె పిల్లలకు చలిగాలి తగలకుండా బుట్టలలో కప్పి ఉంచాలని పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువులను చెట్ల కింద కట్టేయకూడదని పశువులకు సరైన మేత మరియు నీటి సౌకర్యం ఎల్లవేళలా అందేలా చూసుకోవాలి అన్నారు ఏదైనా పశువు తుఫాను ప్రభావం వల్ల చనిపోయినట్లయితే సంబంధిత రైతు సేవా కేంద్రాలలో గల పశుసంవర్ధక శాఖ సహాయకులకు వెంటనే తెలియచేయాలిఅని సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : జె.సి మాధవన్

తెర్లాం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను, పరిశుభ్రంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ సెదు మాధవన్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని కూసుమూరు గ్రామాన్ని సందర్శించి, అక్కడ గల కాలువలు, పరిసరాల ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మలేరియా వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటి వనరలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వేగవతి నది లో గల ఇసుక రీచ్ ను పరిశీలించి, హెవీ వెహికల్ వచ్చేటప్పుడు తీసుకోవలసిన జగ త్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్డిఓ జెవిఎస్ఎస్ రామ్ మోహనరావు, తహసీల్దార్ హేమంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు రోడ్లపైకి వచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి : డీఈఓ ప్రేమ్ కుమార్

లక్కవరపుకోట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



విద్యార్థులు పాటశాలకు వచ్చి వెళ్ళేటప్పుడు రోడ్ల పై వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా ఉండాలని జిల్లా విద్యా శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సూచించారు. బుధవారం ఎల్ కోట వచ్చిన ఆయన ఎల్ కోట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు బయట రోడ్లను దాటేటప్పుడు అజాగ్రత్తగా వ్యహరించడాన్ని గమనించిన ఆయన స్కూల్ హెచ్ ఎం వేణుగోపాల్ ని పిలిపించి తగు సూచనలు చేశారు. విద్యార్థులు స్కూల్ టైంలో బయట తిరగరాదు అని రోడ్ను క్రాస్ చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలపాల్సన్నారు స్కూల్కి వచ్చి వారు క్షేమంగా ఇంటికి వెళ్లేలా చూడాలి అన్నారు ఉపాధ్యాయులు స్కూల్ టైంలో ఎటూ వెళ్లకుండా చూడాలని ఒకసారి స్కూల్కి వచ్చే స్కూల్ మూసే వరకు స్కూల్లో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఏ ఒక్క ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం వహించిన తరువాత జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి వుంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కూర్మారావు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో పలువురి చేరిక
### కండువాలతో పార్టీలోకి ఆహ్వానించిన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు

చీపురుపల్లి,అక్టోబర్ 23,ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలో గల చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం నందు బుధవారం పలువురు చీపురుపల్లి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన సేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గరివిడి పట్టణం నుండి యడ్ల రమణ, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి జనసేన పార్టీలో చేరారు. ఎడ్ల రమణను కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి జనసేన ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గరివిడి మండలంలో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని అన్నారు. త్వరలో మరింత మంది పార్టీలో జాయిన్ అవుతారని తెలియజేశారు. అనంతరం యడ్ల రమణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. గరివిడి టౌన్ లో పార్టీ బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని ఎడ్ల రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్ల మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ ఎడ్ల సంతోష్ జనసేన నాయకులు ఎర్నెల్ల లక్ష్మనాయుడు సిగ తవిటి నాయుడు జనసేన శంకర్ సిదగం రామచంద్రుడు కింతల వాసు సప్పి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పర్యటన జయతి గ్రామంలో..

మెంటాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని జయతి గ్రామములో ఎంపీడీవో తమ సిబ్బందితో డయేరియా కేసులు నమోదయ్య అవకాశం ఉండేమో అని జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మండలంలో ప్రతి గ్రామంలో పర్యటన ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో పర్యటించారు పారిశుద్ధ్యం మంచినీరు తదితర విషయాలను గ్రామస్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల కొరకు బాడాంలో భూమి పూజ

మెరకముడిదాం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మండలంలో కొండలావేరు పంచాయతి మధుర గ్రామమైన బాదాంలో పల్లె పండుగలో భాగం గా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో సిసి రోడ్లకు డ్రైనేజులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ అజు రఫీ జాన్, పంచాయితీ కార్యదర్శి రాం బాబు, వీఆర్వో తిరుపతిరావు, మాజీ సర్పంచ్ చోడవరపు బంగారు నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అరసాడ చిన్న,విజినిగిరి సీతం నాయుడు, యువ నాయకులు సంగం రెడ్డి రామకృష్ణ, అరసాడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

పార్వతిపురం, అక్టోబర్23, ప్రభాతవార్త:



జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీస్ మల్టీ ఫంక్షన్ హాల్ ఆవరణలోలో "ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై, 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు స్కూల్స్/కళాశాల విద్యార్థులు తరలిరాగా ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు 'ఓపెన్ హౌస్'లోని, విద్యార్థులతో మమేకమై, అప్యాయంగా మాట్లాడారు. అనంతరం ఎస్పీ, ఏఆర్ అధికారులు, సిబ్బంది పోలీసుశాఖ విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తి నింపారు. ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తీవ్రవాదులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సంస్మరణార్ధం ఈ రోజున "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ 'ఓపెన్ హౌస్'లో పోలీసుశాఖ ఉపయోగించే సాంకేతికత,క్లూస్ టీం, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ వివిధ ఆయుధాలును విద్యార్థులకు చూపించి వాటిగురించి వివరించారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి విద్యార్థులకు గంజాయి వంటి మత్తు మత్తుపదార్ధాలకు బానిస కాకూడదని వాటివల్ల జీవితం నాశనం అవుతుందని తెలియజేసారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని, గంజాయి వాడకం వళ్ళ మెదడు అదీనంలో వుండదు దానివల్ల నేరాలకు పాల్పడి జీవితం నాశనం అవుతుందని, తక్కువ వయస్సులో ఈ గంజాయికి అలవాటు పడడం వలన నేర ప్రవృత్తికి దోహదం చేస్తుందని మరియు సమాజంలో, కుటుంబంలో అప్రదిష్ట పాలవుతారని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను వివరించి అలాగే మీ చుట్టుపక్కల తెలిసిన వ్యక్తులు గాని,స్నేహితులు గాని ఎవరైనా మత్తుపదార్ధాలకు బానిస అయినట్టు తెలిసిన లేదా రవాణా, అమ్మకం, వినియోగం గురించి ఎటు వంటి సమాచారం వున్నా దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్లలో గాని లేదా 1972 కు గాని,100, 112కు సమాచారం అందించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.ఓ.దిలీప్ కిరణ్,పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన,ఐపిఎస్, ఏఆర్ డిఎస్పీ ఎస్.వి.అప్పారావు, ఎఆర్ ఆర్ఐలు శ్రీరాములు, శ్రీనివాస రావు, ఏఆర్ ఆర్ఎస్ఐలు సిబ్బంది, కమ్యూనికేషన్, క్లూస్ టీం సిబ్బంది శ్రీజన్, ఏకలవ్య పాఠశాలల, భాస్కర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో

దత్తిరాజేరు , అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని పెదకాద గ్రామంలో పారిశుధ్య పనులను ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ బుధవారం గ్రామానికి వెళ్లి పరిశీలించారు. డయేరియా కేసులు వస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బందికి సలహాలు సూచనలు తెలియజేశారు గ్రామంలో కాలువలను పరిశుభ్రం చేసి ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పాలన్నారు బ్లీచింగ్ క్లోరిడేషన్ ప్రతిరోజు చేయించాలని కార్యదర్శికి తెలియజేశారు. ఎస్సీ కాలనీలో ఉన్న ప్రజలకి గెడ్డ నీరు త్రాగ వద్దని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్కు ఓపెన్ హౌస్ ప్రోగ్రామింగ్ : టౌన్ సీఐ

సాలూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త



సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఉదయం పోలీసుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా సీఐ బి.అప్పలనాయుడు ఓపెన్ హౌస్ ప్రోగ్రామింగ్పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలన, పరికరాల పనితీరు అలాగే పోలీసుల విధుల గురించి వివరించారు. అంతేకాకుండా చట్టాలపై ఇంకా సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులకు సమాచారం ఎలాఅం దించాలో అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమావేశంలో సమస్యలు పరిష్కారానికి ఉపయోగపడాలి : ఎంపీపీ పద్మావతి

కురుపాం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మండల సమావేశంలో చర్చించిన సమస్యలు వెంటనే పరిష్కారానికి దోహత పడాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశము జరిగింది. సమావేశం అధ్యక్ష వహించిన ఎంపీపీ మాట్లాడుతూ సభ్యులు అధికారులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం కన్నా సమస్యలు పరిష్కారానికి అధికారులు మార్గం చూపాలని ఆమె అన్నారు మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సమావేశంలో సర్పంచులు ఎంపిటిసిలు తీసుకువచ్చిన సమస్యలను పరిష్కార మార్గానికి అధికారులు కృషి చేయాలని ఏమన్నారు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేటప్పుడు అక్కడ ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా సమాచార అందివ్వాలని ఆమె అన్నారు. వ్యవసాయ అధికారి పనితీరు మార్చుకో లేకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. సర్పంచులు సంతకాలు లేకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రతిపాదనలు ఎలా పంపిస్తున్నారు అని ఆమె అన్నారు. పనితీరు మార్చుకోకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని వ్యవసాయాధికారిపై ఎంపీపీ శెట్టి పద్మావతి, ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో వ్యవసాయ శాఖకు సంబంధించి జరిగినటువంటి కార్యక్రమాలు వ్యవసాయ అధికారి ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం అందించకుండాతనకు నచ్చినట్టు వ్యవహరించడం సమంజసం కాదని గత మూడు సర్వసభ సమావేశాల నుండి చెబుతున్నప్పటికీ ఇదే తంతుగా వ్యవహరిస్తున్నారని మండలంలో ఎంత వ్యవసాయము ఉంది ఎంత మది రైతులు ఉన్నారో సమాచారం ఆయన దగ్గర ఉన్నప్పటికీ వారికి కావలసినటువంటి పనిముట్లు, టార్ఫ నులు, ఎరువులు తదితర ప్రతిపాదనలో పై అధికారులకు పంపించడంలో విఫలమవడం వలన రైతులు నష్టపోతున్నారని ఇప్పటికైనా పని తీరు మార్చుకోకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పంచాయతీలో ప్రథమ పౌరుడైన సర్పంచికే సమాచారం లేకున్నా అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు పంపించడం ఎంతవరకు సమంజసం అధికారులకు ప్రశ్నించారు. అనంతరం గుజ్జువాయి సర్పంచ్ నాగేశ్వరరావు, పెదగోత్తిలి సర్పంచ్ లోకనాథం మాట్లాడుతూ మండలంలో 330 గ్రామాలు ఉంటే కేవలం 150 టార్ఫన్లు వస్తే ఎలా అని ఇప్పుడు వ్యవసాయ పనులు నిమిత్తం ప్రతి ఒక్క రైతుకు టార్ఫణ అవసరమని అలాంటిదే ప్రతిపాదనలే మీరు సక్రమంగా పంపించకపోతే రైతులకు మీరేమి సబ్సిడీ పథకాలు అందిస్తారని ఏవోను ప్రశ్నించారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్.సత్యనారాయణ మాట్లాడినప్పుడు మొండెంఖల్ సర్పంచ్ ఐ.గౌరీ శంకర్ తమ గ్రామంలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు వసతి సదుపాయం కల్పించాలని కోరారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ పంచాయతీలో ఎటువంటి అభివృద్ధి పని జరగాలన్న సర్పంచ్ ప్రతిపాదన తప్పనిసరిగా ఉండాలని అందరూ సర్పంచులు అక్షరాసులు కారుని కొందరు నిరక్షరాశులు ఉన్నారని కొందరు సర్పంచులు ప్రతిపాదన లేకుంటే కనీసం సర్పంచులకు సమాచారం తెలియకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని ఈవోపీఆర్డి దృష్టికి తీసుకురాగా ఈవోపీఆర్డి జి. రమేష్ బాబు స్పందించి పంచాయతీ నుంచి ఎటువంటి ప్రతివాదన పంపించాలన్న సర్పంచ్లకు తెలియకుండా చేయడానికి వీలులేదని అందరు కార్యదర్శులకు చెప్పిసమస్యను పరిష్కరిస్తానని సర్పంచ్లకు హామీ ఇచ్చారు. ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ మండలంలో 110 అంగన్వాడి బిల్డింగులు మంజూరయ్యావని సర్పంచులు వాటికి స్థలం కేటాయిస్తే ప్రతిపాదన పంపిస్తే నిర్మాణ పనులు చేయడం జరుగుతుందని అన్నారు. పంచాయతీలో అంగన్వాడి కేంద్రాలు కొన్ని పాడై పెచ్చులు ఊడుతూ మరమ్మతులకు గురయ్యావని వాటిని మరమ్మతులు చేపట్టాలని పలువురు ప్రజా ప్రతినిధులు ఐసిడిఎస్ అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు.ఇతర మండల అధికారులు మాట్లాడినప్పుడు పలువురు ప్రజా ప్రతినిధులు తమ పంచాయతీ పరిధిలో గల సమస్యలు తెలియజేసి పరిష్కారము అయ్యేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవో జె. ఉమామహేశ్వరి, తహిసిల్దార్ ఎం. రవణమ్మ, జడ్పిటిసి జి, సుజాత, వైస్ ఎంపీపీలు అన్నాజీరావు, రంగారావు వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచ్లు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## రీ సర్వే భూ సమస్యల పరిష్కార గ్రామసభ

గరుగుబిల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



రీ సర్వే అయిన శివ్వాము గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామంలో భూములు ఎటువంటి తప్పులు దొర్లిన వాటిని పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా ఎ.డి.పి. లక్ష్మణరావు (సర్వే విభాగం )అన్నారు. అలాగే గ్రామ సభలో రైతులను ఉద్దేశించి ఏడిపి లక్ష్మణరావు మాట్లాడుతూ భూములలో కొరిలేషన్ సవరణ కొరకు దరఖాస్తు, జాయింట్ ఫీల్డ్ విభజన కొరకు అర్జీ, పట్టాదారు పేరు నమోదు కొరకు అర్జీ, జాయింట్ ఫీల్డ్( మోటేషన్ సమస్య) విభజన కొరకు అర్జీ, విస్తీర్ణం నందు వ్యత్యాసం కొరకు అర్జీ మొత్తం ఐదు అంశాలపై అర్జీలు పెట్టుకోవచ్చు అని రైతులకు తెలియజేశారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరణ చేసుకొని సకాలంలో అన్ని దరఖాస్తులను పరిశీలించాలన్నారు. అలాగే కొంతమంది రైతులు మాట్లాడుతూ జాయింట్ ఫీల్డ్ విడుదల వలన రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని వన్ బిలు రాక బ్యాంకులో పంట రుణాలు పొందలేకపోతున్నామన్నారు దీనివలన వడ్డీలు పెరిగిపోతున్నాయి అన్నారు. డ్రోన్ సిస్టంలో తేడాలు ఉంటే పాత ఎఫ్ఎంబి ప్రకారం సర్వే చేసి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని ఏడి లక్ష్మణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్టిటి భూరాడ సుందర్రావు ఆర్ఐఎస్ శ్రీనివాసరావు మండల సర్వే పూస గాంధీ విఆర్ఓ యూ కరుణాకర్, విలేజ్ సర్వేర్లు పి రామ్మోహన్రావు, వి ప్రదీప్ కుమార్తో పాటు గ్రామ రైతులు హాజరయ్యారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అబ్జర్వర్గా శ్రీరాములు

శృంగవరపుకోట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



ఎస్.కోటకు చెందిన డాక్టర్ పొట్నూరు శ్రీరాములు ఈనెల 28,29,30 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా మల్కిపురంలో జరగబోవు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ అందర్-14,17 పోటీలకు అబ్జర్వర్గా ఎంపికైనట్లు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు తెలిపారని శ్రీరాములు ప్రస్తుతం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరాములు భారత బ్యాడ్మింటన్ అసోసియేషన్హూ గ్రేడ్-1 అంపైర్గా, అనేక రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ పోటీలకు న్యాయ నిర్నేతగా వ్యవహరించారు. 2010లో న్యూఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ క్రీడలకు టెక్నికల్ అఫీషియల్గా వ్యవహరించారు. అటు క్రీడాకారుడిగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరిచి, మూడు పర్యాయాలు విజయనగరం జిల్లా బ్యాడ్మింటన్ కార్య దర్శిగా సేవలందించి, ఎంతోమంది భావి భారత క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్న క్రీడా ఖర్మాగారాన్ని సృష్టించిన ఒక కోచ్గా, ప్రస్తుతం రాష్ట్ర, జాతీయ, బ్యాడ్మింటన్ న్యాయ నిర్నేతగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరాములు ఎంపికహూ పట్ల జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కే.కృష్ణంరాజు, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు, గౌరవ అధ్యక్షులుహూ ద్వారపురెడ్డి జగదీష్, అధ్యక్షులు డా.కే ఏ నాయుడు, సహకార్యదర్శులు డాక్టర్ వి ఎస్ ప్రసాద్, ఎంకే బి శ్రీను, అట్లూరి శ్రీ వెంకట్రావు, కార్యదర్శి నున్న సురేష్, ఎస్.కోట గ్రామ పెద్దలు డాక్టర్ ఎస్వి సత్య శేఖర్, ఆనల మోహన్, ఆనల రమేష్, మంత సుబ్బారావు, కోచ్ ఎండి. ఖలీలుల్లా, గ్రామ క్రీడాకారులు శ్రీరాములును అభినందించారు.

## డయేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు : మండల ప్రత్యేక అధికారి శాంత కుమారి

దత్తిరాజేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త



గ్రామాల్లో డయేరియా ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శాంతి కుమారి తెలిపారు. మండలంలోని గుచ్చిమి గ్రామాన్ని బుధవారం పంచాయతీ వైద్య ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సందర్శించారు గ్రామంలో ఒక్క డయేరియా కేసు లేదన్నారు ప్రతిరోజు బ్లీచింగ్ చల్లాలని వాటర్ ట్యాంక్.ను క్లోరినేషన్ చేయాలని త్రాగే మంచి నీరుని టెస్టింగ్ చేయాలని వర్షాల కారణంగా ప్రజలం దరూ వేడి చేసి చల్లార్చిన నీరు త్రాగాలని శుభ్రమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ పి విజయభాస్కర్. సిడిపిఓ నాగమణి వైద్యాధికారి ఆనంద్ సూపర్వైజర్ శ్యామలత వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా గంజాయిపై గట్టి నిఘా : ఎక్సైజ్ సీఐ సీహెచ్ రాజేష్

శృంగవరపుకోట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



అక్రమ నాటుసారా గంజాయిపై గట్టి నిఘా ఉంచామని ఎక్సైజ్ సీఐ సీహెచ్ రాజేష్ తెలిపారు.ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ 2022 జనవరి నుంచి 2024 అక్టోబర్ వరకు ఎస్.కోట ఎక్సైజ్ పరిధిలో ఉన్న ఎస్.కోట,జామి మండలాలకు సంభందించి పట్టుకున్న కేసుల వివరాలను తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న 369లీటర్ల నాటుసారాను పట్టుకుని 28మందిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశామని తెలి పారు. ఒక వెహికిల్ను సీజ్ చేశామన్నారు. అలాగే అక్రమంగా తరలిస్తున్న 342లీటర్ల మధ్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకునిహూ159మందిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశామన్నారు.ఎనిమిది వెహికిల్స్ను సీజ్ చేశామని తెలిపారు. ఇక అక్రమంగా తరలిస్తున్న 808కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఎనిమిది మందిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశామన్నారు. రెండు వెహికిల్స్ను సీజ్ చేశామని ఆయన తెలిపారు.ఎవరైనా అక్రమంగా నాటుసారా రవాణా,తయారు చేసినా అలాగే గంజాయి రవాణాకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రాజేష్ హెచ్చరించారు.

## అంతిమ యాత్ర రథాన్ని సమకూర్చిన వాకాడ సోదరులు
### మహాప్రస్థానం రథాన్ని ప్రారంభించిన జెడ్పిటిసి శ్రీనివాసరావు

గరివిడి, అక్టోబర్,23 ప్రభాతవార్త



సహాయ్ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం గరివిడిలో అంతిమయాత్ర వాహ నాన్ని గరివిడి మండల జెడ్పిటిసి సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎస్ ఎం.ఎస్. డైరెక్టర్ వాకాడ గోపిలు సొంత నిధులతో సమకూర్చారు. స్వర్గీయ ఉప్పు పార్వతి జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మహాప్రస్థానం వాహనాన్ని జెడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు లాంఛనంగా ప్రారంభించారు. సహాయ సంస్థ సేవాకార్యక్రమాలల్లో భాగంగా అంతిమ యాత్రవాహన ఏర్పాటుకి గోపి, శ్రీనివాసరావులు నిధులు అందివ్వడం పట్ల గరివిడి ప్రజలు వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎస్.ఎం.ఎస్ పరిశ్రమ యూనిట్ హెడ్ గోపి, ఫేకర్ భద్రతా అధికారి రామకృష్ణ, పూర్వ శ్రీరాం విద్యాపీఠ్ రెక్టార్ టి.కమలాకర్ రావు,సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీను,సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, మాజీ డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో పది మందికి డయేరియా
### ప్రత్యేక క్యాంపు ఏర్పాటు.. అదుపులోకి డయేరియా -శిబిరాన్ని సందర్శించిన జేసీ, డీఎం అండ్ హెచ్.ఓ.

గరివిడి,అక్టోబర్,23 ప్రభాతవార్త



మండలంలోని రేగటి అగ్రహారం పంచాయతీ పరిధి జగన్నాథపురంలో డయేరియా విజృంభించింది. పదిమంది డయేరియాతో ఆసుపత్రి పాలయ్యారు. వాంతులు, విరోచనాలతో ఒక్కసారిగా అస్వస్థతకు లోనైన గ్రామస్తులు తక్షణమే గరివిడి, చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యం పొందారు.పరిస్థితి గమనించిన వైద్యాధికారులు గ్రామంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం కోసం జాయిన్ అయిన డయేరియా రోగులు ఆరోగ్యం కుదుట పడటంతో డిశ్చార్జ్ అయ్యారు. నాసరి రేవతి, నాసరి గంగమ్మ చీపురుపల్లి లో వైద్యం పొందుతున్నారు. మిగతా వారు డిశ్చార్జ్ అయ్యారు. గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కె.రాజ్యలక్ష్మి, ఆరోగ్య అధికారి సత్యం నాయుడు లు ఆధ్వర్యంలో జగన్నాథ్ పురంలో ఏర్పాటైన ప్రత్యేక వైద్య శిబిరం లో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు. కోటతవుడు, కోట రామయ్య, పాముల దుర్గా ప్రసాద్, వెంకట లక్ష్మీ, రాజమ్మ,గంగులు,తవుడమ్మ, గంగమ్మ,పైడయ్యలు డయేరియాకి గురయ్యారు. వీరు ఆరోగ్యం కుదుట పడింది. ప్రస్తుతం డయేరియా అదుపులో ఉంది.

**వైద్య శిబిరాన్ని సందర్శించిన జేసీ, డి.ఎం.అండ్.హెచ్.ఓ.**

జగన్నాథ పురం లో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ మాధవన్ ,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి భాస్కరరావులు బుధవారం సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యం పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందివ్వాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యము మెరుగ్గా ఉండాలన్నారు.కార్యక్రమంలో చీపురుపల్లి ఆర్డీవో సత్య వాణి, గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత నేడు జిల్లాకు రాక
### కలెక్టరేట్లో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం -హాజరు కానున్న ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు

విజయనగరం, అక్టోబరు 23, ప్రభాతవార్త

రాష్ట్ర హెూంశాఖ మంత్రి, జిల్లా ఇన్ఛార్జి మంత్రి వంగలపూడి అనిత గురువారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. జిల్లా ఇన్ఛార్జి మంత్రి 24న మధ్యాహ్నం 3గంటలకు కలెక్టర్ కార్యాలయం చేరుకొని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో పలు అంశాలపై సమీక్ష చేస్తారని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. సమావేశ మందిరంలో నిర్వహించే యీ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, ప్రజారోగ్యశాఖ, గ్రామీణ నీటిసరఫరా, ఉపాధిహామీ, విద్య, రోడ్లు, మౌలికవసతులపై పంచాయతీరాజ్, రోడ్లు భవనాలశాఖ అధికారులతో సమీక్ష చేస్తారని పేర్కొన్నారు.

## నేడు జగన్ జిల్లా పర్యటన

విజయనగరం, అక్టోబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఉదయం సుమారు పన్నెండు గంటలకు ఆయన ఎస్ ఎస్ ఆర్ పేటకు వస్తారు. అక్కడి నుంచి ఆయన గుర్ల గ్రామానికి వెళతారు.. డయేరియా బాధితుల కుటుంబాలను పరామర్శిస్తారు. అనంతరం ఆయన తిరిగి విశాఖ వెళతారు.

## బ్రహ్మాస్త్రసం, నీమాస్త్రసం, జిల్లేడు ద్రావణంలపై రైతులకు శిక్షణ



కంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

కంచిలి మండలం అంపురం యూనిట్‌లో గల బలియాపుట్టుగ గ్రామంలో ప్రకృతి వనరుల విక్రయ కేంద్రం వద్ద బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, జిల్లేడు ద్రావణం గురించి రైతులకు శిక్షణ ఇస్తూ తయారు చేయడం జరిగింది. పెద్దపురుగుల నివారణ కోసం కోసం బ్రహ్మాస్త్రం తయారుచేయడమైంది. దీన్ని పంటపై సాయంత్రం పూట ఒక ట్యాంకు నీటికి అరలీటర్ బ్రహ్మాస్త్రం వేసి ఒక ఆవు మూత్రం వేసి స్ప్రే చేయాలని మండల యాంకర్ టి.శివానందం రైతులకు చెప్పారు. దీన్ని తయారు చేయడానికి ఒక ఎకరానికి మూడు కేజీల వేపాకు, రెండు కేజీల బొప్పాయి ఆకు, రెండు కేజీల మారేడు ఆకు, రెండు కేజీల వావిలాకు రెండు కేజీల జిల్లేడు ఆకు ఈ ఐదు రకాలను బాగా వేర్వేరుగా మిక్సీ చేసి ఆ పేస్టును ఒక పాత్రలో 10నుంచి 15 లీటర్ల నీటిలో మరిగించి ముందుగా వేపాకు ముద్దను వేయాలి. ఆ తర్వాత మిగిలిన నాలుగు రకాలు ఆకుల ముద్దను వేసి ఐదు పొంగులు వచ్చే వరకు మరగబెట్టవలెను. దాన్ని 48 గంటల వరకు చల్లారబెట్టాలి. ఆ తర్వాత దీన్ని శుభ్రంగా వడగట్టి తర్వాత ఒక ఎకరానికి మూడు లీటర్ల నుంచి నాలుగు లీటర్ల వరకు పంటకు పురుగు ఉధృతి బట్టి పిచికారి చేసేటప్పుడు 5 లీటర్లు మూత్రం కలిపి పంటపై పిచికారి చేయవలెను. ఐసిఆర్‌పి బి.పుష్పలత, బి.రోహిణి, జి.భవానీ, జి.మీనా, లీడ్ ఫార్మర్స్ గ్రామంలో వున్న రైతులు హాజరయ్యారు.

## విద్యార్థుల ప్రతిభా పాటవాలు గుర్తింపు

కంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త



కంచిలి మండలంలోని చొట్రాయిపురం గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థుల యొక్క ప్రతిభా పాటవాలు గుర్తించి, రికార్డింగ్ చేసి ప్రచారం చేయుటకు బిగ్ టివి న్యూస్ ఛానల్ ప్రతినిధులు వచ్చారని ప్రధానోపాధ్యాయులు మద్దు తిరుపతిరావు తెలిపారు. 4వ తరగతి చదువుతున్న ఉలాల నందు గణితంలో వారగణన, అంకెలతో ఆటలు, గణిత వైకుంఠపాళీ, మనో సంకలనం, మనో గుణకారంపైన అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పగా 2వ తరగతి చదువుతున్న దుబ్బ తిరుమల మేధా సంపత్తి ప్రదర్శనలో జిల్లాల పేర్లు,రాష్ట్రాలు, వాటి రాజధానులు, ముఖ్యమైన కొన్ని దేశాలు రాజధానులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గం, తెలుగు సంవత్సరాలు, తదితర అంశాలపై నిర్వహించిన ప్రదర్శన కార్యక్రమం అబ్బురపర్చింది. ఈ కార్యక్రమంలో చల్ల లింగమూర్తి, స్టాఫ్ రిపోర్టర్ రాము, స్థానిక రిపోర్టర్ కృష్ణతేజ, సర్పంచ్ డొక్కరి బ్రహ్మానందం, ఎస్ఎంసి మాజీ చైర్మన్ కర్రి సుందరరావు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి సన్మానం



కవిటి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

జగతి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సేవలు అందించి బుధవారం బదిలీపై వెళ్తున్న విజయకుమార్‌ను సర్పంచ్ పూడి వరప్రసాద్, కవిటి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పూడి నేతాజీల ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. అలాగే నూతనంగా జగతి సచివాలయానికి కార్యదర్శిగా నియమించబడిన రవికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఇందుమతి, భావన నారాయణమ్మ, పూడి రాజ్యలక్ష్మి, గ్రామ పెద్దలు పూడి హరినారాయణ, భావన భాస్కర్, పూడి వంశీ, పూడి కళ్యాణ్, భావన తేజేశ్వరరావు, మార్పు ధనుంజయం సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా తయారీలో కురుడు యువకుడు

కోటబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త



విజయవాడలో గత రెండు రోజులుగా జరిగిన దేశస్థాయి డ్రోన్ కెమెరా తయారీలో మండలం దంత గ్రామానికి చెందిన శిమ్మ అజయ్‌కుమార్ మూడవ స్థానం సాధించారు. ఈయనకి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు చేతుల మీదుగా లక్ష రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. అజయ్‌కుమార్ తల్లిదండ్రులు జగన్నాధరావు, లక్ష్మీలు వ్యవసాయ కూలీలు కావడంతో ఆయన 10వ తరగతి వరకు కురుడు జిల్లా పరిషత్ పాఠశాలలో చదివానని, పాలిటెక్నికల్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి 2019 నుంచి డ్రోన్ తయారీలో నైపుణ్యం సంపాదించి ఆర్థికంగా, సాంకేతికంగా ఎలాంటి మద్దతు లేకపోయినా సుమారు రూ.10లక్షలు ఖర్చుతో 40 కేజీల బరువున్న 100 మీటర్లు దూరం ప్రయాణం చేసే భారతదేశంలో మొదటి డ్రోన్ హెలికాప్టర్ 3డి ప్రింటెడ్ టెక్నాలజీ ఉపయోగించి తయారు చేశానని తెలిపారు. ఈ డ్రోన్ హెలికాప్టర్ వ్యవసాయంలోను, యుద్ధాల్లోను, మెడికల్ విపత్తుల సమయంలో అత్యంత ఉపయోగకర మని ఆయన తెలిపారు. అజయ్‌కుమార్‌కు కోటబొమ్మాళి మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## టొయోటా రూమియన్ లిమిటెడ్ ఫెస్టివల్ ఎడిషన్ పరిచయం చేసిన టీకేఎం

టెక్కలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

కార్ల కొనుగోలుదారులు కోసం ఈ పండుగ సీజన్‌ను ప్రత్యేకంగా మలుస్తూ టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికేఎం) ఈ రోజు టొయోటా రూమియన్ యొక్క ఫెస్టివ్ ఎడిషన్‌ను పరిచయం చేసింది. ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీ ప్యాకేజీలను కలిగి ఉన్న ఈ లిమిటెడ్ ఎడిషన్ సీజన్‌ను చక్కగా మరియు ఆకర్షణీయమైన శైలిలో జరుపుకోవడానికి సరైన మొబిలిటీ ఎంపికగా నిలుస్తుందని టీకేఎం ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. రూమియన్ యొక్క ఈ పండుగ ఎడిషన్, అన్ని గ్రేడ్‌లలో అందుబాటులో ఉంది. కస్టమర్‌లు ప్రీమియం అనుభవాన్ని ఆస్వాదిస్తున్నారని నిర్ధారిస్తూ రూ.20,608 విలువైన డీలర్ ఫిట్టెడ్ టిజిఎ ప్యాకేజీతో వస్తుందన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో హ్యాట్రిక్ సాధించాలి

### పాలకొండ ఇన్‌చార్జ్ పడాల భూదేవి




వీరఘట్టం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

టీడీపీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే పాలకొండ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచి హ్యాట్రిక్ సాధించాలని తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జి పడాల భూదేవి పిలుపునిచ్చారు. మండలంలోని తూడి గ్రామంలో సభ్యత్వ నమోదుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఇందుకోసం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ లెవల్ నాయకులు చొరవ తీసుకుని గ్రామంలో క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రతి కుటుంబాన్ని టీడీపీ సభ్యత్వం చేయించి వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధిలో సహకారం అందేటట్లు చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని, కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు, మాజీ జెడ్పీటీసీ సామంతుల దామోదరరావు, జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ ప్రతినిధి ఖండాపు వెంకటరమణ, పాలకొండ టీడీపీ మాజీ శాఖ పట్టణ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరఘట్టం, పాలకొండ మండలాల సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటనాయుడు, జంపు శేఖర్, డి.లక్ష్మణరావు, సిర్లాపు సుదర్శనరావు, కర్నెన గణేష్, అన్నంనాయుడు, చుక్కా శ్రీను, పిన్నింటి వెంకటరమణ, పక్కి రవి, గర్భాన శ్రీను, కార్యకర్తలు, క్లస్టర్, బూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ టెస్ట్ కోసం స్టడీ మెటీరియల్ పంపిణీ

కొత్తూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త



యేటా కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ కోసం ఎనిమిదో తరగతి విద్యార్థులకు నిర్వహించే స్కాలర్‌షిప్ టెస్ట్ గురించి అందరికీ తెల్సిన విషయమే. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో యూత్‌ఫర్ సేవా సంస్థ సహకారంతో సమాజ్ పరివర్తన్ సంస్థ ఆధ్వర్యంలో ఎనిమిదో తరగతి చదువుతున్న 34 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ టెస్ట్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా సమాజ్ పరివర్తన్ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.నరేష్ మాట్లాడుతూ సంస్థ అందించే ఈ స్టడీ మెటీరియల్‌ని సక్రమంగా వినియోగించి ఒక ప్రణాళిక ప్రకారం చదివి ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి స్కాలర్‌షిప్‌కి అర్హత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ పరివర్తన్ స్టీరింగ్ కమిటీ మెంబర్ బి.చంద్రరావు, కొత్తూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.ఎల్.వెంకటరావు, ఎన్ఎంఎంఎస్ కోఆర్డినేటర్ తిరుపతిరావులతో పాటు 34 మంది ఎనిమిదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భూసవరణలకు మరో అవకాశం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులు యొక్క ముఖ్య ఉద్దేశం గతంలో జరిగిన సర్వేలో ఎటువంటి తప్పులు ఉన్నా మార్పులు చేర్పులు చేయాలన్నా ఈ సమావేశంలో పరిష్కరించుకోవచ్చని ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎస్.కిరణ్ అన్నారు. కేశుపురం, సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ గ్రామాల్లో గల రైతులు యొక్క మన భూమి రికార్డు తప్పులు ఉంటే సరి చేసుకోవలని మీ యొక్క వివరాలు ఇచ్చి సరి చేసుకుని ప్రభుత్వం యొక్కలబ్ధి రైతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దక్కత ఢిల్లీరావు, మండల సర్వేయర్ దామోదర్‌పాత్రో, విఆర్వో దున్న శంకర్, దున్న గోపి, డి.కామేశ్వరరావు, బి.శ్యామ్, గుజ్జు భీమరాజు, పి.పురుషోత్తం, ఎం.జోగారావు, పి.జగ్గయ్య, పి.తిమ్మరాజు, ఎం.నీలాద్రి, ఎస్.హేమ సుందర్, బి.తిరుపతి, రైతులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



ఆముదాలవలస, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఆముదాలవలసద మండలం గాజులపల్లివలస వద్ద జగనన్న కాలనీలో పని చేస్తున్న కార్మికుడు కర్రి లక్ష్మణ్ (24) బుధవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఇళ్ల పనులు చేస్తుండగా మోటార్ వేసేందుకు వెళ్లి ప్లగ్‌లో వైర్లు పెట్టే సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తోటి కార్మికులు చెబుతున్నారు. అప్పటి వరకు అందరితో కలిసి మెలిసి ఉండి ఒక్కసారి మృతి చెందడంతో తోటి కార్మికులు కన్నీరు పెట్టారు. కుమారుడు మృతి చెందాడని తెలుసుకున్న తల్లిదండ్రులు రోధన అంతా ఇంతా కాదు. మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై సత్యనారాయణ తెలిపారు. మృతుడు లక్ష్మణ్‌ది పొన్నంపేట గ్రామం. తల్లిదండ్రులు ఆదిలక్ష్మి, సమ్మయ్య. మృతుడికి రాము, రమేష్ అనే ఇద్దరు అన్నదమ్ములు ఉన్నారు.

## విద్యార్థులకు అపార్ కార్డులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త



విద్యార్థులకు ఆధార్ తరహాలో అపార్ కార్డులు జారీ చేస్తామని ఎంఈఓ అప్పారావు చెప్పారు. మండల విద్యాశాఖ కేంద్రంలో మండల ఉన్నత మరియు ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులకు మరియు ఎంఆర్‌సి సిబ్బందికి స్టేట్ వెబ్స్ నిర్వహించడం జరిగింది. కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయరామరాజు మరియు ఎస్‌పిడి గిరి శ్రీనివాస్ పాల్గొని ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ తదితర విషయాలు గురించి ముఖాముఖిగా మాట్లాడటం జరిగింది. ఇందులో ముఖ్యంగా యూడైస్ అప్డేషన్, ఆపర్‌లో 9,10 మరియు ఇంటర్ విద్యార్థుల యొక్క ఐడిని క్రియేట్ చేయవల్సిందిగా సూచించారు. బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించమన్నారు. డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి నేరుగా వారిని బడిలో చేర్పించి యూడైస్‌లో అప్డేట్ చేయవల్సిందిగా సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ వి ఆర్గనైజేషన్‌లో భాగంగా ఈ నెల నుంచి స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ రీ ఆర్గనైజేషన్ చేసినటువంటి కాంప్లెక్స్ పరిధిలో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. పేరెంట్ టీచర్స్ మెగా మీటింగ్‌ను ప్రతి మండలంలోనూ, ప్రతి పాఠశాలలోనూ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది మరియు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సహాయం

కోటబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త



మండలం సీతన్నపేట గ్రామానికి చెందిన ఇప్పిలి త్రినాధ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన మంచాన పడ్డాడు. దీంతో అతని పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మండలం కొత్తపేటకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంఘం సభ్యులు బుధవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి బాగులేని త్రినాధ్‌కు ఆర్థిక సహాయం అందించాలని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఇరానీ టీ రాజు, రవి, సంతు, తదితరులు పాల్గొన్నారు.

## వీరఘట్టం డీసీసీబీ మేనేజర్‌కు ప్రశంసాపత్రం



వీరఘట్టం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

వీరఘట్టం డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ ఎస్.పార్వతికి ఉన్నతాధికారులు అభినందనలు తెలుపుతూ ప్రశంసాపత్రాన్ని బుధవారం హైదరాబాద్‌లో అందజేశారు. ఆప్కాబ్‌లో మూడు రోజుల పాటు ఎన్‌పిఎ రికవరీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చిన అనంతరం వారు నిర్వహించిన పరీక్షలో అత్యధిక మార్కులు కనబర్చడంతో ఈమెకు ఉన్నతాధికారి నుంచి ప్రశంసలు లభించాయి. ఈమె వీరఘట్టం బ్రాంచ్‌లో జాయిన్ అయినప్పటి నుంచి బ్యాంక్ లావాదేవీలు జరగడంలో గాని, రికవరీలో గాని ముందంజలో ఉండడంతో పాటు ఖాతాదారుల నుంచి కూడా అనేక ప్రశంసలు అందుకుని ఉత్తమ మేనేజర్‌గా మండలంలో పేరు గాంచారు. మేనేజర్ పార్వతికి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందడంతో మండలంలోని అన్ని వర్గాల ప్రజలు అభినందనలతో ముంచెత్తారు.

## సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి : ఏఓ

ఆముదాలవలస, అక్టోబర్ 23 ప్రభాతవార్త




సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు అన్నారు. బుధవారం కొరపాం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులతో చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు మాట్లాడుతూ వరిలో పురుగు, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని, పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని రైతులకు సూచించారు. ఆకు ముడత పురుగు నివారణ కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు, దోమపోటుకు ఎనపెట్ మందు 300మిల్లీలీటర్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. పంటల యాజమాన్య పద్ధతుల గురించి, ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఏఏఓ రాజశేఖర్, మాజీ సర్పంచ్ మట్ట జగ్గారావు, రైతులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి



కోటబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

డయేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ టి.శ్రీకాంత్ అన్నారు. ఆయన బుధవారం మండలం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డ్రగ్ స్టోర్స్, లేబరేటరీ, లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సంబంధిత అధికారులు శానిటేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రెండు రోజుల్లో తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో వైద్య సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని, ఎటువంటి సెలవులు ఇవ్వరాదని వైద్యాధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారి వాన సురేష్‌కుమార్, సిహెచ్ఓ మేరీ, హెల్త్ ఎడ్యుకేటర్ చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్‌పై శిక్షణ

సంతకవిటి, అక్టోబర్ 23 ప్రభాతవార్త



మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు విశాఖపట్నంలో ఉన్న రైల్వే హైస్కూల్ గణిత ఉపాధ్యాయిని కర్రి సాయి విమలకుమారి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఎలా ప్రిపేర్ కావాలి, ఎక్కువ మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలతో పాటు గణితం, అర్థమెటిక్, రీజనింగ్‌లపై మెలకు వలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి రవిశంకర్, ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, పల్లి గౌరినాయుడు, ఎం.శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## దానా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



దానా తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తుఫాను స్పెషల్ ఆఫీసర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, విఆర్వోలు, కార్యదర్శులు, సచివాలయం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒడిశా సరిహద్దులో ఉన్న ప్రభావిత మండలం కావడంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరావు, ఎంపీడీఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### -జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించాలి : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించి, గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన చెక్‌పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24/7 నిరంతరం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి గంజాయి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. రైల్వే, బస్‌స్టేషన్‌లలో, ముఖ్య కూడళ్లలో పోలీసు జాగిలాలతో సోదాలు నిర్వహించి గంజాయి మూలాలను కనిపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంకల్పం యాంటీ డ్రగ్ అవర్నెస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న కళాశాల, పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. 2023 ఏడాదికి ముందు పెండింగ్ కేసులు యొక్క కేసు స్టేజ్ ఆరా తీసి దర్యాప్తు వేగవంతంగా పూర్తిస్థాయిలో జరిపి పెండింగ్ కేసులు తగ్గించాలని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రతి ఫిర్యాదిని చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ప్రాధాన్యత గల కేసులు త్వరితగతిన విచారానికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేసు విచారణ సమయంలో సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ వద్ద ముందుగానే ప్రవేశపెట్టి చేయాలన్నారు. రాత్రి వేళలో పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ కొత్త, అనుమానిత వ్యక్తులు తారసపడితే వివరాలను ఆరా తీయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ నేరాలపై దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసులు చేధించాలని పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో డీఎస్పీలు సిహెచ్.వివేకానంద, ప్రసాదరావు, పరిపాలన అధికారి సి.హెచ్.గోపినాథ్, జిల్లాలో సీఐలు ఇమ్మానియేల్ రాజు, అవతారం పైడిపు నాయుడు, ఉమామహేశ్వరరావు, అదాం, చంద్రమౌళి, కృష్ణారావు, సత్యనారాయణ, తిరుపతిరావు, విజయకుమార్, రామరావు,చిన్నంనాయుడు, మంగరాజు, ప్రసాదరావు, నాగరాజు, శ్రీనివాస్, జె.శ్రీనివాసరావు, త్రినేత్రి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సైలు పాల్గొన్నారు.

## సమన్వయంతో విధులు నిర్వహించండి : డ్వామా పీడీ బి.సుధాకరరావు

ఆముదాలవలస, అక్టోబర్ 23 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం సిబ్బంది మండల మరియు క్షేత్రస్థాయిలో సమన్వయంతో విధులు నిర్వహించి ఉద్యోగానికి న్యాయం చేకూర్చాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకరరావు సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పీడీ మాట్లాడుతూ సిబ్బంది పనితీరుపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా సహించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి అక్రమాలు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. పని కోరిన వారందరికీ ఉపాధిని కల్పించాలని అన్నారు. పని ప్రదేశాల్లో వేతనదారుల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్లాంటేషన్ పనులను త్వరితగతిన శతశాతం పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్క క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వ్యక్తిగత తోటల పెంపకం పట్ల రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు. కూలీలకు గరిష్ట వేతనం వచ్చే విధంగా పనులను చేపట్టాలని, పనుల్లో నాణ్యతకు అత్యధిక శాతం ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ అప్పలనరసమ్మ, ఈసీ జి.రాము, టెక్నికల్ అసిస్టెంట్లు సత్యనారాయణ, సుధాకర్, క్షేత్ర సహాయకులు, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## డీజీపురంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ సభ

సంతబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలీస్ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఆంధ్రప్రదేశ ప్రత్యేక సాయుధ దళం (ఏపిఎస్‌పి) 5వ బెటాలియన్ (విజయనగరం) ఈ కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాలపురం పూర్వవిద్యార్థులైన కీర్తిశేషులు పొందల లక్ష్మణరావు, పొందల కృష్ణారావులు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సాయుధ దళంలో విధులు నిర్వహిస్తూ నక్సలైట్లుతో పోరాడుతూ వీరమరణం పొందారు. ప్రభుత్వం ఇటువంటి వీరజవానుల సంస్మరణ సభను వారు చదువుకున్న పాఠశాలలో జరిపి తద్వారా పోలీస్‌శాఖ సేవలు, పనితీరును విద్యార్థులకు తెలియజేయాలని, విద్యార్థులలో స్ఫూర్తిని పెంపొందించాలని వినూత్న కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఏపిఎస్‌పి 5వ బెటాలియన్‌కు చెందిన కమాండెంట్ మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు డీఎస్పీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమరజవానుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జోహార్ జోహార్ అమరవీరులకు జోహార్ అమర్ రహే అమర్ రహే అమరవీరులు అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిఎస్పీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఇరువురి సేవలను కొనియాడారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమానికి మా పాఠశాల వేదిక కావడం మాకు మా విద్యార్థులకు ఎంతో గర్వకారణమని, మా పాఠశాల పూర్వ విద్యార్థి రాజేష్ ఇటీవల కాశ్మీర్‌లో తీవ్రవాదుల తూటాలకు బలయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'గణిత దీప్తి' పుస్తకావిష్కరణ

కొత్తూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త



గణితశాస్త్ర నిపుణులైన ఉపాధ్యాయులతో రూపొందించబడిన గణిత దీప్తి పుస్తకాలను కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు బుధవారం ఆవిష్కరించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పడాల సునీల్, గేదెల వెంకట భాస్కరరావుల నేతృత్వంలో పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు మాట్లాడుతూ నాగరికతకు దర్పణం వంటిది గణితశాస్త్రం అని ఆయన అభివర్ణించారు. పాఠశాలలో నిర్వహించిన గణిత పోటీల్లో విజేతలకు ఈ పుస్తకాలను ఆవిష్కరణ అనంతరం అందజేశారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సునీల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో సత్ఫలితాల సాధనకు ఈ గణితదీప్తి విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు భాస్కరరావు మాట్లాడుతూ గణిత పాఠ్యపుస్తకంలోని అనేక కీలక అంశాలపై ఈ పుస్తకం విరణాత్మకంగా విశదీకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బందారు గాయత్రి, వల్లూరు లక్ష్మునాయుడు, శివకల శ్రీవాణి, బత్తుల వినీల, గేదెల వెంకట భాస్కరరావు, సింగంశెట్టి మురళీకృష్ణలతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా ఖరారు

## జట్టు కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే 15 మంది సభ్యులతో కూడిన టీమిండియా-ఎ జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. గత కొంత కాలంగా దేశవాళీ క్రికెట్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆటగాళ్లందరికీ భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. మహారాష్ట్ర ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీగా బాధ్యతలు అప్పగించారు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఇండియా ఎలో ఇద్దరు లెఫ్ట్ ఆర్మ్, టూ ఆర్మ్ పేసర్లు ఎంపికయ్యారు. గత కొన్ని నెలలుగా భారత్ జట్టుకు ఎంపిక కాని యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌కు భారత్-ఎ జట్టులో చోటు దక్కింది. వికెట్ కీపర్లుగా ఇషాన్ కిషన్, అభిషేక్ పోరెల్ ఎంపికయ్యారు. ఇషాన్ గత కొన్ని నెలల్లో రెడ్ బాల్ క్రికెట్‌లో మూడు సెంచరీలు సాధించాడు. అతను డిసెంబరు 2023లో దక్షిణాఫ్రికా పర్యటన నుండి తిరిగి వచ్చినప్పటి నుండి భారత్ క్రికెట్ బోర్డు అతన్ని కనికరించడం లేదు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్ ద్వారా మళ్లీ సీనియర్ జట్టు వైపు అడుగులు వేశాడు. సుతార్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్ కాగా, కోటియన్ ఆఫ్ స్పిన్నర్ ఎంపికయ్యారు. ఇక నితీష్ కుమార్‌రెడ్డి ఫాస్ట్ ట్రాక్ చేస్తూనే సీమ్ బౌలింగ్ ఆలౌండర్‌గా ఎంపికయ్యాడు. హార్దిక్ పాండ్యా వారసుడిగా అతడిని పరిగణిస్తున్నారు. నితీశ్‌రెడ్డి ఇటీవలే బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసి మెరుపు ఇన్నింగ్స్ అడిన రికార్డుఉంది. అయితే ఈపర్యటనకు శ్రేయాస్ అయ్యర్ ఎంపిక కాలేదు. తాజాగా ముంబై తరపున సెంచరీ సాధించినా సెలక్టర్లు పట్టించుకో లేదు. టీమిండియా జట్టులో రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, నితీస్ కుమార్‌రెడ్డి, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జిత్, ఇషాన్ కిషణ్ (వికెట్ కీపర్), అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్, యష్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కొటియన్. ఇక టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్‌కు సంబంధించి భారత్-ఎ జట్టు రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడనుంది.

ఈ మ్యాచ్‌లు వరుసగా ఈ నెల 31వ తేదీ, నవంబరు 7 నుండి మాకే, మెల ˜బోర్న్‌లలో జరుగుతాయి. ఆ తర్వాత, టీమిండియా ఆటగాళ్ల భారత్‌సీనియర్ల జట్టుతోనూ ఓవార్మప్‌మ్యాచ్ ఆడనున్నా రు. నవంబరు 22వ తేదీన పెర్త్ టెస్టుకు ముందుకు ఈ మ్యాచ్ జరగనుంది.

# దగ్గరపడుతున్న రిటైనర్ల గడువు

### ఆటగాళ్లకు కోట్లు కురిపిస్తున్న వేలం

## రిటైనర్లకే రూ.55 కోట్లు సన్ రైజర్స్ ఖర్చు




**ఢిల్లీ:** రిటైన్ జాబితాలను సమర్పించడానికి ఫ్రాంచైజీలకు గడువు మరో వారం రోజులే ఉంది. ఈ నెల 31వ తేదీ లోపు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలానికి సంబంధించి ఫ్రాంచైజీలు తమ రిటైన్ ప్లేయర్ల జాబితాను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఒక్కో ఫ్రాంచైజీ ఆరుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. అందులో గరిష్టంగా 5గురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్ క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఉంది. ఇందుకు అనుగుణంగా నిర్ణయించిన ధరలతో రిటైన్ చేసుకోచ్చు. లేదా ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా ఫ్రాంచైజీ దక్కించుకోవచ్చు. అయితే రిటైన్ చేసుకునే ప్లేయర్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు చెల్లించాలి. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ.18 కోట్లు, రూ.14 కోట్లను ఇవ్వాలి. అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ను రిటైన్ చేసుకుంటే మాత్రం రూ.4 కోట్లు చెల్లించాలి. రిటెన్షన్ నిర్ణీత ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఫ్రాంచైజీలు ఇవ్వాలనుకుంటే అది ఆయా ఫ్రాంచైజీలకే బిసిసిఐ వదలివేసింది. అయితే గతంలో ఫ్రాంచైజీలకు కలిసొచ్చే ఒక నిబంధనను బిసిసిఐ ఈ సారి తొలగించనుంది. 2022 మెగా వేలానికి బిసిసిఐ ఫ్రాంచైజీలకు లెస్సర్ ఎమౌంట్ రూర్ అమలు చేసింది. అంటే నిర్ణీత ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఫ్రాంచైజీ ఆటగాళ్లకు చెల్లించినా, దాన్ని పర్స్ నుండి మినహాయించింది. ఈ లెక్కన గత ఐపీఎల్ 2022 మెగా వేలానికి సంబంధించి ఓ ప్లేయర్ అత్యధిక ధర రూ.15 కోట్లు నిర్ణయించింది. విరాట్ కోహ్లీకి రూ.17 కోట్లు, రోహిత్ శర్మకు రూ.16 కోట్లు చెల్లించారు. అయితే సదరు ఫ్రాంచైజీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, ముంబై ఇండియన్స్ తమ మొత్తం నుండి రూ.15 కోట్లను మాత్రమే కోత విధించింది. కానీ ఈ సారి అలా కుదరదు. తమ మొత్తంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు రూ.17 కోట్లు, ముంబై ఇండియన్స్ రూ.16 కోట్లను చెల్లించాల్సి వస్తుంది.

సన్ రైజర్స్ హైదరాబాద్ అయితే తమ ఆటగాళ్ల హెన్రిచ్ క్లాసెన్, ప్యాట్ కమిన్స్, అభిషేక్ శర్మలకు వరుసగా రూ.23 కోట్లు, రూ.18 కోట్లు, రూ.14 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకోవాలని చూస్తోంది. అయితే నిబంధనల ప్రకారం ఈ ఆటగాళ్లకు ఎక్కువ ధర వెచ్చించినా హైదరాబాద్ సన్ రైజర్స్ తమ పర్స్ వ్యాల్యూ నుండి రూ.43 కోట్లు (నిర్ణీత ధర రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు మాత్రమే కోల్పోవాల్సి ఉండేది. కానీ ఇప్పుడు సన్ రైజర్స్ తమ పర్స్‌లోని రూ.120 కోట్లలో రిటైన్ చేసుకునే ఈ ముగ్గురుకి రూ.55 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తం నుండి మెగా వేలంలో ఇతర ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ నేపధ్యంలో ఐపీఎల్ వేలం ఆటగాళ్లకు రూ.కోట్లను కురిపిచండం విశేషం.



# భారత్ హ్యాట్రిక్ విజయం

**ఢిల్లీ:** సుల్తాన్ జోహార్ కప్ అండర్-21 పురుషుల హాకీ టోర్నమెంట్‌లో భారత్ జట్టు వరుసగా మూడో విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆతిథ్య మలేషియా జట్టుతో కౌలాలంపూర్‌లో జరిగి రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 4-2 గోల్స్ తేడాతోగెలిచింది. భారత్ తరపున శారదానంద్‌తివారీ 11వ నిముషంలో, అర్షదీప్ సింగ్ 13వ నిములోను, తాలెమ్ ప్రియోబర్తా 39వ నిముషంలోనూ, రోహిత్ 40వ నిము షంలో ఒక్కో గోల్ చేశారు.

మలేషియా జట్టుకు మొహమ్మద్ డానిష్ 8వి నిముషంలో, హారీస్ ఉస్మాన్ 9వ నిముషంలో ఒక్కో గోల్ అందించారు. భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు, మలేసియా జట్టుకు 4 పెనాల్టీ కార్నర్‌లులభించాయి. 6జట్లు పోటీపడు తున్న ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆడిన 3 మ్యాచ్‌ల్లోనూ గెలిచి 9 పాయింట్లతో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. 5పాయింట్లతో న్యూజిలాండ్ రెండోస్థానంలో ఉంది. రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌లు ముగిశాక టాప్-2లో నిలిచిన జట్లు ఫైనల్లో తలపడతాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, అక్టోబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో చలించిన సూచీలు, మధ్యా హ్నం తర్వాత మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ రాణించినప్పటికీ, ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి షేర్లు సూచీలను పడేశాయి. ఉదయం సెన్సెక్స్ 79,921.13 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వెళ్లిన సూచి, ఇంట్రాడేలో 80,646.31 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. తర్వాత నష్టాల బాటపట్టింది. చివరికి 138.74 పాయింట్ల నష్టంతో 80,081.99 పాయింట్ల వద్ద నిలి చింది. నిఫ్టీ కూడా 36.60 పాయింట్ల నష్టంతో 24,435.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరు తో మారకంలో రూపాయి విలువ రూ.84.08గా ఉంది. మహీంద్రా అండ్ మహీం ద్రా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్. టెక్ మహీంద్రా, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడా యిల్ బ్యారెల్ ధర 75.14 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2764 డాలర్ల వద్ద ట్రేడయింది. కొత్తగా యుపిఐ వినియోగదారులను చేర్చుకోవడానికి పేటిఎంకు ఎన్‌పి సిఐ అనుమ తిచ్చిన నేపథ్యంలో ఆ కంపెనీ షేర్లు రాణిం చాయి. ఇంట్రాడేలో 12శాతం వరకు లాభపడ్డాయి. చివరికి ఎన్ఎస్ఇలో ఒక్కో షేరు 7.54శాతంలాభంతో 738.20 వద్ద ముగిసింది. మరో వైపు హ్యుండాయ్ మోటార్ ఇండియా షేర్లు కూడా బుధవారం రాణించాయి. ఇంట్రాడేలో 6శాతం వరకు షేరు లాభపడింది. చివరికి 4.42 శాతం లాభంతో 1900 రూపాయల వద్ద స్థిరపడింది.

# విండ్ ఫాల్ టాక్స్ రద్దుకు సర్కార్ యోచన!

**న్యూఢిల్లీ,** అక్టోబరు 23: దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న విండ్‌ఫాల్ టాక్స్‌ను రద్దు చేయాలని కేంద్రం భావిస్తోంది. రద్దుకు ఇప్పటికే ఆర్థిక మంత్రిత్వ కసరత్తు మొదలుపెట్టిందని ప్రధానమంత్రి సలహాదారు తరుణ్ కపూర్ తెలిపారు. అతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన నేపథ్యంలో ఈ పన్నుకు ప్రాధాన్యం తగ్గిపోయిందని పేర్కొన్నారు. పెట్రోలియం శాఖ ఇప్పటికే ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖకు తెలియచేసి ఉంటుందని తాను భావిస్తున్నట్లు ఓ కార్యక్రమం సందర్భంగా చెప్పారు. దీని రద్దును ఆర్థిక మంత్రిత్వశాఖ పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఇదే జరిగితే రిలయన్స్, ఓఎన్‌జిసి వంటి కంపెనీలకు ఊరట లభించినట్లే అవుతుంది. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఎటిఎఫ్) ఎగుమ తులపై 2022 జులై 1 నుంచి భారత్ విండ్‌ఫాల్ టాక్స్ విధిస్తోంది. అంతకుముందు రెండు వారాల సగటు చమురు ధరల ఆధారంగా ప్రతి 15 రోజులకొకసారి ప్రభుత్వం పన్ను రేట్లను సవరిస్తుంటుంది. తమ ప్రమేయం లేకున్నా, బాహ్య కారకాల వల్ల దేశీయంగా చమురు ఉత్పత్తి చేసే కంపెనీలకు వచ్చే లాభాలపై విధించే పన్నే ఈ విండ్‌ఫాల్ టాక్స్. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలపై ఆంక్షలు విధించడంతో క్రూడాయిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ సమయంలో దేశీయ కంపెనీలకు భారీ లాభాలు వస్తుండడంతో విండ్‌ఫాల్ టాక్స్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. అంతర్జాతీయంగా ధరలుతగ్గుముఖంపట్టిననేపథ్యంలో దీన్ని రద్దు చేయాలని కేంద్రం భావిస్తోంది.




గమనిక : పన్ను తగ్గింపుదారులు

డిడక్ట్ డిపాజిట్ ఇ-ఫైల్ ఇష్యూ

డిడక్టీకి మరియు జాతికి ఇది మీ బాధ్యత

సకాలంలో TDS వర్తింపు నిశ్చయపరచండి

**ఇ-ఫైల్**
30వ సెప్టెంబర్, 2024 నాటి
క్వార్టర్ ముగింపు TDS స్టేట్‌మెంట్
**31వ అక్టోబర్, 2024** నాటికి ఇ-ఫైల్ చేయండి
31 అక్టోబర్ 2024న లేదా గడువు తేదీకి ముందే మీ TDS స్టేట్‌మెంట్ ఫైల్ రోజుకు రూ.200/- లేట్ ఫీజు మరియు 1,00,000/- వరకు పెనాల్టీ విధింపు తగ్గించుకోండి

**ఇష్యూ**
30వ సెప్టెంబర్, 2024న ముగిసే క్వార్టర్ కొరకు
(జీతం కాకుండా ఇతర ఆదాయంపై) ఫారం 16A
చే
**15వ నవంబర్, 2024** TDS సర్టిఫికెట్‌యొక్క ఇష్యూ ఆలస్యం, డిఫాల్ట్ యొక్క ఒక్కొక్క రోజుకు సర్టిఫికెట్ ఒక్కంటికి రూ.500/- పెనాల్టీ భరించవలసి ఉంటుంది

హెచ్చరిక

| మీరు చేసారా.... | అలా అయితే మీరు తప్పక... |
| --- | --- |
| ఆదాయపు పన్ను డిడక్టెడ్ అయినా ఇంకా దాని డిపాజిటెడ్ అవలేదా? | ట్యాక్స్ తక్షణమే డిపాజిట్ చేయండి |
| TRACES పై నమెదు కాలేదా? | https://www.tdscpc.gov.in పై నమోదు చేయండి |
| PAN/చలాన్ తప్పుల గురించి CPC (TDS) నుండి SMS/ ఇమెయిల్ వచ్చిందా? | సంక్షిప్త చెల్లింపు డిఫాల్ట్ తప్పించుకోవడానికి 7 రోజులలో బదులు ఇవ్వండి |
| మీ తీసివేతల యొక్క కరెక్ట్ PAN ఎంటర్ అయ్యిందా? | ఖచ్చితత్వాన్ని ధృవీకరించడానికి TRACES పోర్టల్‌లో PAN-TAN మాస్టర్ సదుపాయాన్ని ఉపయోగించండి |
| తగ్గింపులకు సరియైన పన్ను యొక్క క్రెడిట్ ఏర్పాటు అయ్యిందా? | TDS స్టేట్‌మెంట్‌లో మీ TAN, డిడక్టీ యొక్క PAN మరియు CIN చెల్లింపు చలాన్‌ని సరిగ్గా నమోదు చేయండి, తద్వారా TDS ప్రమాణపత్రం TRACES నుండి రూపొందించబడుతుంది (సరైన వివరాలను కోట్ చేయకపోతే పెనాల్టీ విధించబడవచ్చు) |

TDS సర్టిఫికెట్‌ని డౌన్‌లోడ్ చేయండి:

- ఫారమ్ 16/16A/16B/16C/16D, తప్పనిసరిగా TRACES పోర్టల్ https://www.tdscpc.gov.in నుండి రూపొందించబడాలి (TRACES పోర్టల్ నుండి మాత్రమే డౌన్‌లోడ్ చేయబడిన TDS ప్రమాణపత్రం చెల్లుతుంది.) TDS ప్రమాణపత్రాన్ని TRACES పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేయడం సాధ్యం కాదు పాన్ తప్పుగా లేదా ఇ-ఫైల్డ్ స్టేట్‌మెంట్‌లో పేర్కొనబడనప్పుడు.
- లావాదేవీ ఆధారిత నివేదిక (TBR) TDS సర్టిఫికేట్‌కు బదులుగా నాన్-పాన్ నాన్-రెసిడెంట్‌ల నుండి తీసివేతలకు డౌన్‌లోడ్ చేయబడవచ్చు మరియు ఫారమ్ నంబర్. 27Qలో నివేదించబడుతుంది.

cbc15401/13/0006/2425

మరింత సమాచారానికి QR కోడ్ స్కాన్ చేయండి

ఆదాయపు పన్ను శాఖ

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్

आयकर विभाग

మరింత సమాచారం కోసం, దయచేసి దర్శించండి: https://www.tdscpc.gov.in, www.incometax.gov.in

మరింత సమాచారానికి QR కోడ్ స్కాన్ చేయండి

@IncomeTaxIndia incometaxindia.official @IncomeTaxIndiaOfficial @incometaxindiaofficial @Income Tax India Official


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.